ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం 12.03.2026 | సంపుటి : 12 | సంచిక : 232 | పేజీలు : 12 | వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



## తెలంగాణ గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా

రాజ్‌భవన్‌లో ప్రమాణం
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితరుల హాజరు

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ నూతన గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం చేశారు.. తెలుగులో ప్రమాణం చేయడం ఆసక్తిగా మారింది. లోక్‌భవన్‌లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు హాజరయ్యారు. ముందుగా పూర్తి వందేమాతరం గేయంతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం మంత్రులతో కలసి గవర్నర్ గ్రూప్ ఫోటో దిగారు. ఇక శివ్ ప్రతాప్ శుక్లా విషయానికి వస్తే.. ఆయన 73 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ నేపథ్యం కలిగిన నేత. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆయన, ఏబీవీపీ ద్వారా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. ఎమర్జెన్సీ సమయంలో జైలుకు మిగతా 2లో..



## హరీశ్ రాణాకు చికిత్స నిలిపేయొచ్చు

'కారుణ్య మరణం' కేసులో సుప్రీం సంచలన తీర్పు



న్యూఢిల్లీ(జనంసాక్షి):దాదాపు 13 ఏళ్లుగా కోమాలో ఉండి జీవచ్ఛవంలా మారిన 32 ఏళ్ల హరీశ్ రాణా కారుణ్య మరణం అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. రాణాకు చికిత్స నిలిపివేయొచ్చని పేర్కొన్న న్యాయస్థానం.. అతడి కారుణ్య మరణానికి అనుమతి ఇచ్చింది. తన మిగతా 2లో..



## దానం,కడియం పార్టీ మారినట్టు ఆధారాల్లేవు



ఆ ఇద్దరూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే
అనర్హత పిటిషన్ కొట్టేసిన స్పీకర్
కడియం, దానంలకు క్లీన్‌చిట్

- నేడు సుప్రీంలో కేసు తుది విచారణ
- తీర్పును స్వాగతించిన దానం, కడియం





### నేను పార్టీ మారలేదు.. కాంగ్రెస్‌లో చేరలేదు

- బీఆర్ఎస్ ఏనాడూ నాకు నోటీసులు ఇవ్వలేదు
- కేసీఆర్ అంటే ఇప్పటికీ గౌరవం ఉంది
- నాపై ఫిర్యాదు చేసే అధికారం కౌశిక్ రెడ్డికి ఎక్కడిది?: దానం నాగేందర్

2లో..

### ఫిరాయింపు ఎమ్మెల్యేలకు కేసీఆర్ మంత్రి పదవులు ఎలా ఇచ్చారు ?

- బీఆర్ఎస్ సుప్రీం కోర్టుకు వెళ్లినా ఎదుర్కొంటా..
- ప్రజాక్షేత్రంలోనూ తేల్చుకోవడానికి సిద్ధంగా ఉన్నా: కడియం శ్రీహరి

2లో..

### స్పీకర్ నిర్ణయాన్ని కోర్టులో సవాల్ చేస్తాం

ఇది ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి : కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి): పార్టీ మారాన్ని పదిమంది ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసును స్పీకర్ మొత్తంగా కొట్టివేశారు. తాజాగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై తెలంగాణ మిగతా 2లో..

## ట్రాఫిక్ ఫ్రీ నగరంగా హైదరాబాద్

రాష్ట్ర రూపురేఖలు మార్చేలా రవాణా, వైద్యరంగాలను అభివృద్ధి చేస్తాం

- నగరం నుంచి ఇతర ప్రాంతాలకు రోడ్డు కనెక్టివిటీ పెంచాలి
- 'రోడ్ సెక్టార్ పాలసీ-2047' లక్ష్యంగా కీలక ఆదేశాలు
- అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రవాణా వ్యవస్థ
- రోడ్ల విస్తరణ పనులు త్వరగా చేపట్టాలి
- రాష్ట్రంలోని ప్రధాన జిల్లా కేంద్రాలన్నింటికీ ఒక రింగ్ రోడ్డు
- నిర్మాణంలో ఉన్న ఆస్పత్రులను త్వరగా పూర్తి చేయాలి
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం



హైదరాబాద్,మార్చి11(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర రూపురేఖలను మార్చే విధంగా, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రవాణా, వైద్య రంగాల్లో భారీ మార్పులకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో 'రోడ్ సెక్టార్ పాలసీ-2047' లక్ష్యంగా కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో రవాణా వ్యవస్థను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరం నుంచి రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా నిర్ణీత సమయంలో చేరుకునేలా రోడ్ల నెట్ వర్క్ ను అభివృద్ధి చేయాలని అన్నారు. నగరంలో పెరుగుతున్న వాహనాల సంఖ్యతో విపరీతమైన ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. ట్రాఫిక్ కష్టాల నుంచి విముక్తి చేయడానికి కనెక్టివిటీ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్య ఇవ్వాలని ఆదేశించారు. ఇప్పటికే గుర్తించిన ప్రాంతాలలో పనులను తక్షణమే ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని ప్రధాన జిల్లా కేంద్రాలన్నింటికీ మిగతా 2లో..

## వెలుగుమట్ల పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు

- ఈ ప్రాంతంలో మోడల్ కాలనీ నిర్మిస్తాం
- డిసెంబర్ 9లో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తాం
- మానవత్వంతో బాధిత పేదలకు న్యాయం
- రాష్ట్రంలో ప్రతి పేదవానికి ఇల్లు మా ప్రభుత్వ లక్ష్యం
- నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణానికి రూ.22,500 కోట్లు
- వెలుగుమట్ల బాధితులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఉపముఖ్యమంత్రి భట్టి, మంత్రులు పొంగులేటి, తుమ్మల



ఖమ్మం(జనంసాక్షి):కాంగ్రెస్ సర్కారు పేదల గురించి ఆలోచించే ప్రభుత్వమని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ రాష్ట్రంలో ఏ ఒక్క పేద కూడా గూడు ఉండకూడదని నిర్ణయించి ఇందిరమ్మ ఇల్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూమిలో అర్హులకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను భట్టి బుధవారం పంపిణీ చేశారు. మంత్రులు పొంగులేటి, తుమ్మలత కలసి ఆయన స్థల పట్టాలు అందచేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. పేదలందరికీ ఇల్లు ఉండాలనేది తమ ఆశయం అన్నారు. తొలి ఏడాదే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు గుర్తుచేశారు. ఇళ్లు మంజూరు చేయడంతో పాటు.. నిర్మాణాన్ని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు బిల్లులు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. పేదల నిస్సహాయతను అడ్డుగా పెట్టుకుని కొందరు రాజకీయాలు చేశారు. అమాయకులను మోసం చేసి రూ.లక్షల్లో వసూలు చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ వెలుగుమట్ల పేదలకు నీరు, విద్యుత్ సౌకర్యం ఎందుకు కల్పించలేదని భట్టి ప్రశ్నించారు. ఇక్కడి పేదలను కొందరు మిగతా 2లో..



## లోక్‌సభ స్పీకర్‌పై వీగిన అవిశ్వాసం

- అనంతరం సభ నేటికి వాయిదా
- విపక్ష నేతను మాట్లాడకుండా అడ్డుకున్నారన్న రాహుల్

న్యూఢిల్లీ(జనంసాక్షి):లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్షాలు పెట్టిన అవిశ్వాస తీర్మానం మూజువాణి ఓటుతో వీగిపోయింది. స్పీకర్ సభలో పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ విపక్ష సభ్యులు పెట్టిన అవిశ్వాస తీర్మానంపై మంగళవారం నుంచి నేటి వంకు సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ చర్చలో విపక్షాలు చేసిన విమర్శలకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్‌పై మండిపడ్డారు. మిగతా 2లో..

## హర్మూజ్ వద్ద ఉద్రిక్తత

- జలసంధి మీదుగా భారత్‌కు వస్తోన్న నౌకపై దాడి..
- ముగ్గురు సిబ్బంది గల్లంతు
- 20 మంది నావికుల్ని రక్షించిన ఒమన్ నౌకాదళం
- యూఏఈ నుండి గుజరాత్ వెళ్తుండగా ఘటన



హర్మూజ్ వద్ద ఇరాన్‌కు చెందిన 16 మైన్‌లేయర్స్,పలు నౌకలు ధ్వంసంచేసిన అమెరికా దళాలు




టెహ్రాన్(జనంసాక్షి):భారత్‌దిశగా వస్తోన్న నౌకపై దాడి జరిగింది. దాంతో ముగ్గురు గల్లంతయ్యారు. థాయ్ జెండాతో ఆ కార్గో నౌక యూఏఈలోని పోర్టు నుంచి బయల్దేరి.. హర్మూజ్ జలసంధి మీదుగా ప్రయాణిస్తున్నప్పుడు ఈ దాడి జరిగిందని రాయల్ థాయ్ నేవీ వెల్లడించింది. ఈ నౌక థాయ్‌లాండ్‌లోని షిప్పింగ్ కంపెనీకి చెందిన మయూరీ నారీ అది యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని ఖలీఫా పోర్ట్ నుంచి గుజరాత్‌లోని కాండ్లా పోర్ట్‌కు బయల్దేరింది. హర్మూజ్ మీదుగా ప్రయాణిస్తున్నప్పుడు దాడికి గురైంది. దాంతో నౌక నుంచి దట్టమైన పొగ వెలువడుతోన్న దృశ్యాలను రాయల్ థాయ్ నేవీ విడుదల చేసింది. "ఈ దాడికి గల కారణాలపై దర్యాప్తు జరుపుతున్నాం" అని వెల్లడించింది. ఒమన్ నౌకాదళం ఆ కార్గోషిప్‌లోని మిగతా 2లో..

## అమెరికా టెక్ కంపెనీలపై దాడులు చేస్తాం

- ఆ దేశ ఆర్థిక సంస్థలనూ వదలం
- మాపై సైనిక చర్యల కోసం ఉపయోగిస్తున్నందునే వీటిని లక్ష్యంగా చేసుకున్నాం: ఐఆర్‌జీసీ
- దుబాయ్ ఎయిర్‌పోర్టు సమీపంలో డ్రోన్ల దాడులు..
- యూఏఈ పోర్టులోని కంటైనర్ షిప్‌పై డ్రోన్ దాడి

2లో..

## ఎల్‌పీజీ సిలిండర్లపై ఆందోళన వద్దు

### చమురు సరఫరాకు ఢోకా లేదు: కేంద్రం

న్యూఢిల్లీ(జనంసాక్షి):పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ.. మన దేశంలోనూ ఎల్పీజీ సిలిండర్ల కొరతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఎల్పీజీ సిలిండర్ల గురించి వినియోగదారులు భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదని.. సాధారణంగా రెండున్నర రోజుల వ్యవధి డెలివరీ పద్ధతి కొనసాగుతుందని పేర్కొంది. అంతర్జాతీయ చమురు సరఫరాలో అంతరాయాలు ఉన్నప్పటికీ.. భారత్ సరఫరాకు ఎటువంటి ఢోకా లేకుండా చర్యలు తీసుకున్నామని స్పష్టం చేసింది.చమురు దిగుమతి, దేశంలో ఎల్పీజీ లభ్యతకు సంబంధించి పెట్రోలియం, సహజ మిగతా 2లో..

## స్వయం సహాయక మహిళలకు ఆరోగ్య పరీక్షలు


- ఉమెన్ వెల్‌నెస్ ప్రొఫైలింగ్ ప్రోగ్రామ్ అమలు
- ఇందులో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు:
- అధికారులతో మంత్రి దామోదర సమీక్ష

2లో..

## టీజీఆర్‌పీడీసీఎల్

- తెలంగాణలో మూడో డిస్కమ్ ఏర్పాటుకు జీవో విడుదల
- ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ముషారఫ్ అలీ ఫరూఖీ
- వ్యవసాయ రంగానికి కొత్త డిస్కమ్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు రాష్ట్రంలో మూడో డిస్కమ్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే పనిచేస్తున్న టీజీఎస్పీడీసీఎల్, టీజీఎన్‌పీడీసీఎల్ సంస్థలకు అదనంగా కొత్త డిస్కమ్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ కొత్త సంస్థకు తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ అనే పేరు పెట్టారు. దీనిని సాధారణంగా 'రైతు డిస్కమ్'గా కూడా పిలుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ మిగతా 2లో..





## యుద్ధాన్ని త్వరలోనే ముగిస్తాం

- ఇరాన్‌లో ని లక్ష్యాలన్నింటినీ దాదాపు ఛేదించాం: ట్రంప్
- భారత్‌లోని కొందరు మిత్రుల వల్లే చమురు కొనుగోలుకు అనుమతులు: వైట్ హౌస్

వాషింగ్టన్(జనంసాక్షి):ఇరాన్‌పై యుద్ధానికి సంబంధించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌లో అన్ని లక్ష్యాలను ఛేదించామని, ఇంకేమీ మిగల్లేదని అన్నారు. ఓ వార్తా సంస్థకు టెలిఫోన్ ఇంటర్వ్యూ ఇచ్చిన అధ్యక్షుడు ట్రంప్.. తాను ఎప్పుడు అనుకుంటే అప్పుడు యుద్ధం ముగుస్తుందన్నారు. కాగా ఇరాన్‌తో యుద్ధం వేళ రష్యా నుంచి చమురు కొనుగోలు చేసేందుకు భారత శుద్ధి కర్మాగారాలకు అమెరికా తాత్కాలిక మినహాయింపు ఇచ్చిన విషయం తెలిసిందే. దీనిపై వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో ఉన్న కొందరు మంచి మిత్రుల వల్లే ట్రంప్ ఆ దేశానికి చమురు మిగతా 2లో..

## పశ్చిమాసియా యుద్ధంపైనా రాజకీయాలా?

- కాంగ్రెస్, కమ్యూనిస్టుల తీరుపై మండిపడ్డ ప్రధాని
- గల్ఫ్‌లో చిక్కున్న వారిని యుద్ధ ప్రాతిపదికన
- ఇండియాకు తీసుకుని వస్తున్నాం
- అక్కడి ప్రభుత్వాలు భారత్‌కు అండగా నిలిచాయి
- రాహుల్‌కు అభివృద్ధి గురించి తెలియదు
- విమర్శించడమే రాహుల్‌కు తెలిసిన పని
- కేరళం పర్యటనలో మోడీ గాటు విమర్శలు

తిరువనంతపురం(జనంసాక్షి): ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ తోపాటు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు సంధించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బాధ్యతా రహితంగా మాట్లాడుతున్నారని ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశ యువతపై ఆయనకు అవగాహన లేదంటూ రాహుల్ తీరు ను ఎండగట్టారు. కాంగ్రెస్ యువరాజుకి ఏమీ తెలీ దంటూ ఆయనపై పరోక్ష విమర్శలు చేశారు. దేశ మిగతా 2లో..



## ట్రాఫిక్ ఫ్రీ నగరంగా హైదరాబాద్ అభివృద్ధి

ఒక రింగ్ రోడ్డు నిర్మించి, వాటిని జాతీయ రహదారులతో అనుసంధానించాలని సీఎం తెలిపారు. దీని వల్ల జిల్లాల ఆర్థికాభివృద్ధి వేగవంతం అవుతుందని ఆయన ఆకాంక్షించారు. రోడ్ల అభివృద్ధి పనుల్లో భూ సేకరణ వంటి అడ్డంకులు కలగకుండా జిహెచ్ఎంసి, రెవెన్యూ విభాగాల మధ్య పూర్తి సమన్వయం ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. రోడ్ సెక్టార్ పాలసీ-2047 కు అనుగుణంగా రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సమీక్షా సమావేశంలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నగరం నుంచి రాష్ట్రంలో ఎక్కడికైనా నిర్ణీత సమయంలో చేరుకునేలా రోడ్ల అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దడానికి కనెక్టివిటీ రోడ్ల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను గుర్తించాలన్నారు. ఇప్పటికే గుర్తించిన ఏరియాలలో రోడ్ల అభివృద్ధి పనులు మొదలు పెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సిఎం అన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు తలెత్తకుండా స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని, దీనిపై సాధ్యాసాధ్యాలు నిశితంగా అధ్యయనం చేయాలని సమీక్షా సమావేశంలో అధికారులను ఆదేశించారు. ఇక పేద ప్రజలకు అత్యాధునిక వైద్యం చేరువ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న అన్ని టీచింగ్ హాస్పిటల్స్, పెద్ద ఆసుపత్రుల పనులను సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలను మెరుగు పరిచి, పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాలని స్పష్టం చేశారు. పేదలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చేందుకు వీలుగా హాస్పిటల్స్ భవనాల నిర్మాణం వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ మేరకు సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వెలుగుమట్ల పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు

మోసం చేస్తున్నారని కోర్టు చెప్పింది. మేం మానవీయ కోణంలో వెలుగుమట్ల పేదలకు న్యాయం చేస్తున్నాం. అర్హులకు స్థలంతో పాటు.. ఇంటి నిర్మాణం చేసి ఇస్తున్నాం. 412 మందిని అధికారికంగా గుర్తించి, పట్టాలు ఇచ్చి న్యాయం చేస్తున్నాం అన్నారు. ఇన్నాళ్లు వెలుగుమట్ల పేదలను ఎందరో వచ్చి బెదిరించారు. ఇకపై వీరిని ఎవరూ బెదిరించలేరు.. డబ్బు వసూలు చేయలేరు. ఇకపై వారు నిర్భయంగా బతకవచ్చు. పట్టాలు పొందిన వారు రేపటి నుంచే తమ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని భట్టి విక్రమార్క చెప్పారు. వెలుగుమట్లలో పేదల కోసం మోడల్ కాలనీ నిర్మిస్తాం, దేశంలోని ఇతర రాష్ట్రాల వారు వచ్చి చూసే విధంగా మోడల్ కాలనీ నిర్మాణం జరుగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. వెలుగుమట్లలో పేదలకు పంచగా మిగిలిన 16 ఎకరాల భూమిని తెలంగాణ పబ్లిక్ స్కూల్, ఇతర ప్రభుత్వ విద్యా సంస్థల నిర్మాణానికి ఉపయోగిస్తాం అన్నారు. భూదాన్ భూముల్లో పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే కాదు కరెంటు, నీళ్లు, రోడ్లు, ఆసుపత్రి, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించండి డిసెంబర్ 9 కల్లా మోడల్ కాలనీలో ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలి అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశిస్తున్నాను, ముగ్గురు మంత్రులము కలిసి సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తాం డిసెంబర్ 9 కల్లా నిర్మాణం పూర్తి చేయాలి పాలు పొంగించాలి, సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గృహప్రవేశాలు జరగాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. ఇది పేదల పక్షాన మాకు ఉన్న నిబద్ధత అన్నారు. ఇల్లు కట్టిస్తామని పది సంవత్సరాలపాటు పరిపాలించిన వారు చెప్పిన మాటలు నమ్మి చూసి చూసి పేదల కళ్ళు కాషాయని, వారు ఒక్క ఇల్లు కూడా పంపిణీ చేయలేదని తెలిపారు. అలాంటి వారికి మా ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదన్నారు. ఈ రాష్ట్రంలో జీవించే ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలి అనేది సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని క్యాబినెట్ ఆలోచన అన్నారు. ఆ ఆలోచనలో భాగంగానే రాష్ట్రంలో పేదవారి కోసం నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు 22,500 కోట్లు ఒకేసారి మంజూరు చేసి చేసే చరిత్రలోనే రికార్డు సృష్టించిన ప్రభుత్వం తమది అనే డిప్యూటీ సీఎం తెలిపారు. ఇలాంటి ప్రభుత్వంపై కావాలని పేదలకు మేలు జరగవద్దని కొద్దిమంది బురద జల్లుతున్నారు అని డిప్యూటీ సీఎం ఆరోపించారు. గత కొన్ని సంవత్సరాలుగా మాఫియా వెలుగుమట్లలో పేదల నుంచి డబ్బులు వసూలు చేసింది వారికి కనీస సౌకర్యాలు లేకుండా సమాంతర వ్యవస్థను ఏర్పాటు చేసింది, పేదలు ఆత్మగౌరవంతో బతికేలా చేయాలని వెలుగుమట్లలో అవసరమైన చర్యలను ప్రభుత్వం చేపట్టింది అన్నారు. పేదలు చట్టబద్ధంగా న్యాయబద్ధంగా ఆత్మ గౌరవంగా బతికేందుకు ఎన్ని కోట్లయినా ఖర్చు చేసేందుకు ప్రజా ప్రభుత్వం వెనుకాడదని తెలిపారు. వెలుగుమట్లలో అర్హత కలిగిన 412 మందిని గుర్తించి తన తమ భేదం లేకుండా జిల్లా పట్టాలు పంపిణీ చేసి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. వివిధ జిల్లాల్లో ఉన్న 101 మంది పేదలకు వారి గ్రామాల్లో ఉన్న స్థలాల్లో ఇందిరమ్మ నిర్మాణానికి అనుమతి పత్రాలు మంజూరు చేసినట్టు తెలిపారు. పేదల నిస్సహాయతను అడ్డుపెట్టుకొని బతికే మాఫియా శక్తులను దరిదాపుల్లోకి రానివ్వద్దని పేదలకు, అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. వెలుగుమట్ల పేదలను కొన్ని ముఠాలు మోసం చేశాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. భూదాన్ ట్రస్టు సభ్యులుగా చెప్పుకొని కొందరు మోసం చేసినట్లు ఆరోపించారు..

## టీజీఆర్‌పీడీసీఎల్..

ఉత్తర్వుల ప్రకారం.. ఈ సంస్థను కంపెనీస్ యాక్ట్ 2013 ప్రకారం నమోదు చేయనున్నారు. హైదరాబాద్‌లోని మింట్ కంపౌండ్ ప్రాంతంలో ఈ సంస్థ ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేయనున్నారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థలో పెరుగుతున్న అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ కొత్త సంస్థను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఈ కొత్త డిస్కమ్‌కు ఐఏఎస్ అధికారి ముషారఫ్ అలీ ఫరూఖీను ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించారు. విద్యుత్ రంగంలో ఆయనకు ఉన్న పరిపాలనా అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని కొత్త సంస్థ నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం ఆయనకు అప్పగించింది. 'రైతు డిస్కమ్' ప్రధానంగా వ్యవసాయ రంగానికి సంబంధించిన విద్యుత్ సరఫరాను చూసుకుంటుంది.

## స్వయం సహాయక మహిళలకు ఆరోగ్య పరీక్షలు

హైదరాబాద్,మార్చి11(జనంసాక్షి):రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉమెన్ వెల్‌నెస్ ప్రొఫైలింగ్ ప్రోగ్రామ్ అమలులో అలసత్వం వహించవద్దని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఈ నెల 8వ తేదీన ప్రారంభమైన ఈ బృహత్తర కార్యక్రమ పురోగతి, అమలు తీరుపై బుధవారం ఆయన సెక్రటేరియట్ నుంచి ఆరోగ్యశాఖ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సెక్రటేరియట్ నుంచి ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తూ, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, డాక్టర్ సంగీత సత్యనారాయణ, ఆరోగ్యశ్రీ సీఈఓ ఉదయ్ కుమార్ పాల్గొనగా.. సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ సహా అన్ని జిల్లాల డీఎంహెచ్‌వోలు, ఇతర ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. టెస్టుల కోసం గ్రామాల నుంచి మహిళలను హాస్పిటల్స్‌కు తీసుకురావడానికి, పరీక్షల అనంతరం వారిని తిరిగి సురక్షితంగా ఇళ్ల వద్ద దింపడానికి వాహనాలను సమకూర్చాలని సెర్ప్ అధికారులకు సూచించారు. హాస్పిటల్స్‌లో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఎక్కువసేపు వేచి ఉండే అవసరం లేకుండా అవసరమైన మేర డాక్టర్లు, సిబ్బందిని అందుబాటులోకి ఉంచుకోవాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు సూచించారు. కుర్చీలు, తాగునీరు, ఇతర సదుపాయాలు కల్పించాలన్నారు. ఒకేరోజు ఎక్కువ మందిని హాస్పిటల్‌కు తరలించి, వారికి ఇబ్బంది కలిగించొద్దన్నారు. ఒక పద్ధతి ప్రకారం షెడ్యూల్ మెయింటేయిన్ చేయాలని సూచించారు. స్క్రీనింగ్‌లో ఎవరికైనా అనారోగ్య సమస్యలు ఉన్నట్లు తేలితే, వారికి ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే చికిత్స ప్రారంభించాలన్నారు. స్క్రీనింగ్ జరిగే అన్ని హాస్పిటల్స్, డయాగ్నస్టిక్ సెంటర్లలో అవసరమైన మేర సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలన్నారు.

# దానం,కడియం పార్టీ మారినట్లు ఆధారాల్లేవు

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సంచలన తీర్పు ఇచ్చారు. ఈ ఇద్దరు ఎమ్మెల్యేలపై వేసిన అనర్హత పిటిషన్లను స్పీకర్ డిస్మిస్ చేశారు. వీరు పార్టీ మారినట్లు ఆధారాల్లేవని.. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా వారిద్దరూ బీఆర్ఎస్ పార్టీలో ఉన్నట్లు స్పీకర్ ప్రకటించారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేలుగా గెలిచిన విషయం తెలిసిందే. ఆ తరువాత వారు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆరోపణలు వచ్చాయి. పార్టీ ఫిరాయింపుల చట్టానికి వ్యతిరేకంగా వీరు పని చేస్తున్నారని.. వీరి శాసనసభ సభ్యత్వంపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్, బీజేపీ నుంచి పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం తుది తీర్పును ప్రకటించారు.

### నేను పార్టీ మారలేదు.. కాంగ్రెస్‌లో చేరలేదు: దానం

హైదరాబాద్(జనంసాక్షి):తాను బిఆర్ఎస్ ప ఆర్టీ మారలేదని, అలాగే తాను పార్టీ మారానని ఏనాడు పార్టీ నుంచి నోటీసులు రాలేదని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పష్టం చేశారు. స్పీకర్ అనర్హత విషయంలో సరైన నిర్ణయం తీసుకున్నారని దానం నాగేందర్ హర్షం వ్యక్తం చేశారు. ఎంపీగా పోటీ చేయడం తన వ్యక్తిగత విషయమని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి పనిచేస్తున్నానని తెలిపారు. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఏరోజు పనిచేయలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ తనకు ఎప్పుడూ విప్ ఇవ్వలేదని చెప్పుకొచ్చారు. స్పీకర్ పరిధిలో తాను ఎక్కడా పొరపాటు చేయలేదని ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ సంచలన తీర్పు వెలువరించారు. రెండు పిటిషన్లను స్పీకర్ డిస్మిస్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇద్దరు సభ్యులు బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నారని స్పష్టం చేశారు. దీంతో దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు బిగ్ రిలీఫ్ లభించింది. ఈ అంశంపై మీడియాతో మాట్లాడారు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్.. 'నేను కేసీఆర్‌కు జవాబుదారీగా ఉంటాను.. ఇన్ని రోజులు నాపై ఫిర్యాదు చేసిన వాళ్ల గురించి మాట్లాడలేదు. నాపై ఏ అధికారంతో ఫిర్యాదు చేశారని ఇప్పుడు అడుగుతున్నాను. నాపై కొందరు వ్యక్తిగతంగా ఫిర్యాదు చేశారు. స్పీకర్ పరిధిలో నేను ఏ తప్పు చేయలేదు. తీర్పు ఎలా ఉన్నా నాకు ఒకే. ఉప ఎన్నికలకు వెళ్లాల్సి వస్తే సిద్ధమే. పాదయాత్ర చేసి మళ్లీ గెలుస్తాను. స్పీకర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటాను. ఉపఎన్నిక వస్తే భయపడేది లేదు. పోటీ చెయ్యడానికి జీనా బితిప। స।జీటా. నేను కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకోలేదు.. బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చెయ్యలేదు.

హైదరాబాద్ వాసిగా నాకు ఎప్పటికైనా ఎంపీ అవ్వాలని నా కోరిక.. అందుకే నేను ఎంపీగా పోటీ చేశానని తీర్పు తరవాత మీడియాతో వెల్లడించారు. తనకు క్రమశిక్షణ పరంగా ఏవైనా చర్యలు తీసుకోవాల్సి ఉంటే కెసిఆర్‌కు అధికారం ఉందన్నారు. తనపై కేసు వేయడానికి కౌశిక్ రెడ్డి ఎవరని అన్నారు. తనకు కెసిఆర్ అంటే గౌరవం ఉందన్నారు.

### ఫిరాయింపు ఎమ్మెల్యేలకు కేసీఆర్ మంత్రి పదవులు ఎలా ఇచ్చారు ?: కడియం

హైదరాబాద్(జనంసాక్షి):అనర్హత పిటిషన్‌పై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పును ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వాగతించారు. ప్రస్తుతం తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని, నియోజకవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్నానని స్పష్టం చేశారు. కేసీఆర్‌తో తనకు సిద్ధాంతపరంగా విభేదాలు ఉన్నాయని చెప్పారు. బీఆర్ఎస్ సుప్రీం కోర్టుకు వెళ్లినా ఎదుర్కొంటానని.. ప్రజాక్షేత్రంలో తేల్చుకోవడానికి కూడా సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో జరిగిన ఫిరాయింపులపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నైతిక విలువలు తనకు మాత్రమే వర్తింస్తాయా? కేసీఆర్‌కు వర్తించవా? అని ప్రశ్నించారు. కేసీఆర్ తన హయాంలో జరిగిన ఫిరాయింపులకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని కడియం శ్రీహరి డిమాండ్ చేశారు. 'కేసీఆర్ క్షమాపణ చెప్పితే నేను రాజీనామాకు సిద్ధం' అని స్పష్టం చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలను కేసీఆర్ మంత్రులుగా చేయలేదా? అని ప్రశ్నించారు. టీడీపీ శాసనసభా పక్షం బీఆర్ఎస్‌లో విలీనం కాకముందే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మంత్రిని చేశారని, ఇది నైతికమా? అని సవాల్ విసిరారు. రాజకీయంగా తమను ఎదగకుండా చేయడానికే కేసీఆర్ జిల్లాల విభజన చేశారని కడియం శ్రీహరి ఆరోపించారు. ఎంతో చరిత్ర ఉన్న వరంగల్‌ను ఆరు జిల్లాలుగా చేయడాన్ని తాను తీవ్రంగా వ్యతిరేకించి నట్లు తెలిపారు. కేసీఆర్ నాయకత్వాన్ని సిద్ధాంతపరంగా విభేదించానని ఎమ్మెల్యే అన్నారు. మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డికి ప్రైవేట్ యూనివర్సిటీలు ఇవ్వడానికే తన స్థానంలో సబితను విద్యాశాఖ మంత్రిని చేశారని ఆయన ఆరోపించారు. ప్రైవేట్ యూనివర్సిటీలకు తాను వ్యతిరేకమని.. అన్ని విషయాలు త్వరలోనే బయటపెడతానని హెచ్చరించారు.

### స్పీకర్ నిర్ణయాన్ని కోర్టులో సవాల్ చేస్తాం: కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి): పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరికి శాసనసభాపతి ప్రసాద్ కుమార్ క్లీన్ చిట్ ఇవ్వడం ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజుగా అభివర్ణించారు. ఇది కేవలం ఒక తీర్పు కాదు.. అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థలను ఉపయోగించే ఉదాహరణ అని పేర్కొన్నారు. ఇలాంటి నిర్ణయాలు ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయన్నారు. తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని.. సరైన సమయంలో సమాధానం చెబుతారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ మీద ఎంపీగా పోటీ చేసిన వ్యక్తికే క్లీన్‌చిట్ ఇవ్వడం అంటే ప్రజల తీర్పును అవమానించడమేనని వ్యాఖ్యానించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్ తీసుకున్న నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు అని కేటీఆర్ అభివర్ణించారు.

అంబేద్కర్ రాజ్యాంగం కాదు..

కాంగ్రెస్ రాజ్యాంగం: సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి అనర్హత పిటిషన్లను స్పీకర్ గడ్డం ప్రసాద్ కొట్టివేయడంపై బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్పందించారు. స్పీకర్ తీర్పు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని విమర్శించారు. రాష్ట్రంలో నడుస్తున్నది అంబేద్కర్ రాజ్యాంగం కాదు.. కాంగ్రెస్ రాజ్యాంగమని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ద్వంద్వ నీతికి స్పీకర్ తీర్పు నిదర్శనమని వ్యాఖ్యానించారు. ప్రజల తీర్పును కాలరాసి కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ టికెట్ మీద ఎంపీగా పోటీ చేసిన దానం నాగేందర్, కూతుర్ని కాంగ్రెస్ ఎంపీగా పోటీ చేయించి, కండువా వేసుకుని తిరిగి చేతి గుర్తుకు ఓటేయమని కోరిన కడియం శ్రీహరికి క్లీన్‌చిట్ ఇవ్వడం కాంగ్రెస్ మార్క్ రాజకీయాలకు పరాకాష్ట అని అన్నారు.

## హరీశ్ రాణాకు చికిత్స నిలిపేయొచ్చు

కుమారుడికి కారుణ్య మరణం ప్రసాదించాలంటూ హరీశ్ తల్లిదండ్రులు దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం తీర్పు వెలువరించింది. ఇలా దేశంలో ఓ వ్యక్తికి కారుణ్య మరణం ప్రసాదించడం ఇదే తొలిసారి.

**ఎవరీ హరీశ్ రాణా..?**

దిల్లీకి చెందిన 32 ఏళ్ల హరీశ్ రాణా 2013 ఆగస్టు 20న చండీగఢ్ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ చదువుతున్న సమయంలో ప్రమాదానికి గురయ్యాడు. నాలుగో అంతస్తు బాల్కనీ నుంచి కిందపడిపోవడంతో అతడి తలకు తీవ్ర గాయమైంది. శరీరం కదలలేని స్థితికి చేరుకుంది. ప్రముఖ ఆసుపత్రుల్లో చికిత్స అందించినా, అతని ఆరోగ్యంలో ఎలాంటి పురోగతి కనిపించలేదు. అప్పటినుంచి అతడు కోమాలోనే ఉండిపోయాడు. ఇన్నేళ్లుగా అతడి తల్లిదండ్రులు ఇంట్లోనే ఉంచి హరీశ్‌ను చూసుకుంటున్నారు. కుమారుడి చికిత్స కోసం ఆర్థికంగా, మానసికంగా చితికిపోయిన ఆ తల్లిదండ్రులు అతడి కారుణ్య మరణానికి అనుమతించాలంటూ 2024లో దిల్లీ హైకోర్టును ఆశ్రయించగా.. వారి పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం తిరస్కరించింది. ఆ తర్వాత సుప్రీంకోర్టుకు వెళ్లినా నిరాశే ఎదురైంది. అయితే, హరీశ్ కోలుకునే అవకాశం లేదని వైద్యులు మరోసారి నివేదికలు ఇవ్వడంతో అతడి కుటుంబం మళ్లీ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. మెడికల్ రిపోర్ట్‌లను పరిశీలించిన కోర్టు.. హరీశ్ కేసును విచారించేందుకు అంగీకరించింది. ఈ ఏడాది జనవరి 13న అతడి తల్లిదండ్రులతో మాట్లాడిన సుప్రీంకోర్టు న్యాయమూర్తులు వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. మానవీయకోణంలో మర్యాదపూర్వక చావును ప్రసాదించాలని అప్పుడు వారు కోర్టును వేడుకున్నారు. ఆ సందర్భంగా ఈ కేసులో ప్రాణాధార వైద్య చికిత్సను ఉపసంహరించే అంశాన్ని మాత్రం తాము పరిశీలిస్తామంటూ తీర్పు రిజర్వ్ చేసింది. తాజాగా కారుణ్య మరణానికి అనుమతి ఇచ్చింది."వైద్య నివేదికల ప్రకారం.. గత 13 ఏళ్లుగా అతడిలో ఎలాంటి మెరుగుదల కనిపించలేదు. ఇతరులపై ఆధారపడి ఉన్నాడు. రోగిని కాపాడటమే వైద్యుడి విధి. అయితే రోగి కోలుకునే అవకాశం లేనప్పుడు.. ఆ విధి నిర్వర్తించడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు. ఆ వ్యక్తి గౌరవానికి ఎలాంటి భంగం కలగకుండా ఈ ప్రాణాధార చికిత్సను ఉపసంహ రించుకునేలా ఎయిమ్స్ చూసుకుంటుంది. రాణా కుటుంబం ఎప్పుడూ అతడి వెంటే ఉంది. ఒకరిని ప్రేమించడం అంటే కష్ట సమయంలో కూడా వారిని జాగ్రత్తగా చూసుకోవడమే. జీవితం, ప్రేమ, నష్టం ఇలా వీటన్నింటిని పక్కనపెడితే.. వాస్తవ పరిస్థితుల ఆధారంగా ఈ కఠిన నిర్ణయం తీసుకున్నాం" అని జస్టిస్ జేబీ పార్డీవాలా, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు సమయంలో వ్యాఖ్యలు చేసింది.

### ఎల్‌పీజీ సిలిండర్లపై ఆందోళన వద్దు..

వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ మీడియా సమావేశంలో మాట్లాడారు. భారత్‌కు ముడి చమురు సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేవన్నారు. హర్మూజ్ జలసంధి కాకుండా.. వేరే మార్గాల్లో దిగుమతి చేసుకుంటున్నామని.. హర్మూజ్ జలసంధి నుంచి వచ్చే దానికన్నా ఎక్కువ మొత్తంలో.. ఇతర మార్గాల్లో చమురు దిగుమతి అవుతోందన్నారు. వంటగ్యాస్ బుకింగ్‌పైనా భయపడాల్సిన అవసరం లేదన్నారు

## పశ్చిమాసియా యుద్ధంపైనా రాజకీయాలా?

అభి వృద్ధిని కాంగ్రెస్ యువరాజు చూడలేక పోతున్నారంటూ రాహుల్ తీరుపై మండిపడ్డారు. బుధవారం కేరళంలోని ఎర్నాకులంలో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. యుద్ధం పేరుతో తనను కాంగ్రెస్ పార్టీ దూషిస్తోందని తెలిపారు. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంపై కాంగ్రెస్, వామపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. గల్ఫ్‌లో భారతీయులు చిక్కుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందన్నారు. ఆయా దేశాల్లోని భారతీయులను కాపాడేందుకు కేంద్రం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇక ఈ పర్యటనలో పలు ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు చేశారు. అలాగే వివిధ పథకాలను ఆయన ప్రారంభించారు.

## లోక్‌సభ స్పీకర్‌పై వీగిన అవిశ్వాసం

అనంతరం సభ గురువారానికి వాయిదా పడింది. "స్పీకర్ అంకితభావాన్ని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ప్రతిపక్షాలు నిబంధనలు ఉల్లంఘిస్తేనే స్పీకర్ రంగంలోకి దిగారు. పార్లమెంటు నిబంధనలు నెహ్రూ హయాంలోనే రూపొందించారు. కాంగ్రెస్ రూపొందించిన నిబంధనలపై చర్చకు సిద్ధం. పార్టీలకు అతీతంగా స్పీకర్ వ్యవహరిస్తారు. లోక్‌సభ నిబంధనల ప్రకారం స్పీకర్‌దే తుది నిర్ణయం. భారత ప్రజాస్వామ్యాన్ని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. స్పీకర్ ఉద్దేశాలను ఎవరూ తప్పు పట్టాల్సిన అవసరంలేదు. స్పీకర్ విధేయతను అనుమానించడం దురదృష్టకరం. స్పీకర్ స్థానం దిశగా ప్రతిపక్షసభ్యులు పేపర్లు విసిరారు. అందరూ లోక్‌సభ నిబంధనలు పాటించాలి. సభలో ఎలా మాట్లాడాలో థరూర్ నేర్పించాలి. కాంగ్రెస్ నేతలకు థరూర్ ఎందుకు హిత బోధ చేయరు? కాంగ్రెస్ నిబంధనలు పార్లమెంటును నడపజాలవు. తప్పులు సరిదిద్దుకొనేందుకు ప్రతిపక్షాలకు అవకాశం వచ్చింది" అని అమిత్ షా అన్నారు. విపక్ష నేతను మాట్లాడకుండా అడ్డుకున్నారన్న రాహుల్ పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత మాట్లాడకుండా స్పీకర్ ఓం బిర్లా అనేక సార్లు అడ్డుకున్నారని కాంగ్రెస్ అగ్ర నేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడారు. ఈ చర్చ ప్రజాస్వామ్యం అన్నారు. పదే పదే స్పీకర్ ఓం బిర్లా తనను మాట్లాడకుండా అడ్డుకున్నారని.. లోక్‌సభ అనేది దేశానికి ప్రాతినిధ్యం వహిస్తుందని చెప్పారు. ప్రతిపక్ష నాయకుడిని మాట్లాడటానికి అనుమతించలేదని రాహుల్ గాంధీ అనగానే? బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ కలుగజేసుకుని.. ఎప్పుడూ? ఎప్పుడూ? ఎప్పుడూ అని అడిగారు. ప్రధాని మోదీ, స్పీకర్ కుర్చీని విపక్ష సభ్యులు చాలాసార్లు చుట్టుముట్టారని, కాగితాలు విసిరారని రవిశంకర్ ప్రసాద్ అన్నారు. కానీ స్పీకర్ ఎప్పుడూ నవ్వుతూనే ఉన్నారని పేర్కొన్నారు. స్పీకర్ ఓం బిర్లాను తొలగించాలనే తీర్మానంపై లోక్‌సభలో చర్చ సాగుతోంది. రవిశంకర్ ప్రసాద్ బుధవారం చర్చను ప్రారంభించారు. స్వాతంత్య్రం వచ్చిన ఇన్ని సంవత్సరాల్లో స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం చర్చకు రావడం ఇది రెండోసారి మాత్రమే అని అన్నారు.

# హర్మూజ్ వద్ద ఉద్రిక్తత

20 మంది నావికుల్ని రక్షించిందని పేర్కొంది. ముగ్గురు గల్లంతయ్యారని, వారి ఆచూకీ గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొంది. ఇప్పటివరకు ఏ గ్రూప్ బాధ్యత ప్రకటించుకోలేదు. అయితే ఈ దాడి ఇరాన్ చేసినట్లుగా అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.నిన్న పర్షియన్ గల్ఫ్‌లో మూడు వాణిజ్య నౌకలపై దాడి జరిగిందని యునైటెడ్ కింగ్డమ్ మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ సెంటర్ వెల్లడించింది. అందులో మయూరీ నారీ ఉందోలేదో మాత్రం తెలియరాలేదు. ఫిబ్రవరి 28 నుంచి ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా దళాల మధ్య జరుగుతోన్న ఘర్షణలతో పశ్చిమాసియా దద్దరిల్లుతోంది. దాంతో హర్మూజ్ జలసంధిలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దానిమీదుగా నౌకలు వెళ్తే దాడులు చేస్తామని ఇరాన్ ఇప్పటికే హెచ్చరించింది. దాంతో అంతర్జాతీయ ఇంధన భయాలు నెలకొన్నాయి. చమురు ధరలను అదుపులోనికి తెచ్చేందుకు, ఆంక్షల తొలగింపును పరిశీలిస్తున్నామని.. హర్మూజ్ జలసంధి ద్వారా ప్రయాణించే చమురు ట్యాంకర్లకు రక్షణగా అమెరికా నౌకాదళాన్ని పంపిస్తామని ట్రంప్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

**ఇరాన్‌కు చెందిన 16 మైన్‌లేయర్స్,పలు నౌకలు ధ్వంసం**

చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి సమీపంలో భీకర దాడులు జరిగాయి. ఈ జలసంధి సమీపంలో ఇరాన్ మోహరించిన మైన్‌లేయర్స్, నౌకలు లక్ష్యంగా అమెరికా దళాలు విరుచుకుపడ్డాయి. దీంతో అవి ధ్వంసమయ్యాయి. తాము జరిపిన దాడుల్లో ఇరాన్ కు చెందిన 16 మైన్‌లేయర్స్‌తో పాటు పలు నౌకలు ధ్వంసం అయ్యాయని యూఎస్ సెంట్రల్ కమాండ్ పేర్కొంది. ఈ దాడికి సంబంధించిన వీడియోను ఎక్స్‌లో పోస్టు చేసింది. జలసంధిలో పేలుడు సృష్టించడానికి ఇరాన్ సన్నాహాలు చేస్తున్నట్లు అమెరికా నిఘా వర్గాలకు సమాచారం అందిందని ఆ దేశ మీడియా పేర్కొంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు గట్టి హెచ్చరికలు చేశారు. జలసంధి సమీపంలో ఇరాన్ ఎక్కడైనా మైన్స్‌ను అమర్చినట్లయితే.. వాటిని తక్షణమే తొలగించాలని ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. లేదంటే పర్యవసానాలు చాలా తీవ్రంగా.. మునుపెన్నడూ చూడని స్థాయిలో ఉంటాయని హెచ్చరించారు. ఇరాన్ స్వయంగా వాటిని తీసేస్తే.. అది మంచి పరిణామం అన్నారు. లేదంటే కరేబియన్ సముద్రంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా నౌకలను ధ్వంసం చేసేందుకు ఉపయోగించిన క్షిపణులను వాడి జలసంధిలోని మైన్‌లేయర్స్ పడవలను లక్ష్యంగా చేసుకుంటామన్నారు. ట్రంప్ హెచ్చరికల తర్వాత ఇరాన్ మైన్‌లేయర్స్‌ను ధ్వంసం చేసినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ ప్రకటించింది.పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల వేళ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి సమీపంలో భీకర దాడులు జరిగాయి. ఈ జలసంధి సమీపంలో ఇరాన్ మోహరించిన మైన్‌లేయర్స్, నౌకలు లక్ష్యంగా అమెరికా దళాలు విరుచుకుపడడంతో అవి ధ్వంసమయ్యాయి. తాము చేపట్టిన దాడుల్లో ఇరాన్‌కు చెందిన 16 మైన్‌లేయర్స్‌తో పాటు పలు నౌకలు ధ్వంసం అయ్యాయని యూఎస్ సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. ఈ క్రమంలనే దాడికి సంబంధించిన వీడియోను ఎక్స్‌లో పోస్టు చేసింది.ఇరాన్‌తో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో రష్యా చమురును కొనుగోలు చేసేందుకు భారత్‌కు ఇచ్చిన అనుమతి వల్ల పుతిన్ సర్కార్‌కు పెద్దగా ఆర్థిక ప్రయోజనం ఉండదని శ్వేతసౌధం ప్రకటించింది.

### యుద్ధం త్వరలోనే ముగిస్తాం

కొనుగోలు చేయడానికి అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపివేయమని గతంలో ట్రంప్ చెప్పిన వెంటనే భారత్ (ఎనిటతిజీ) ఆపేసిందని కరోలిన్ అన్నారు. అందువల్లే వారికి అవసరం ఉన్న సమయంలో ఇబ్బందిపెట్టకుండా అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. సముద్రంలో ఇప్పటికే ఉన్న రష్యా ముడి చమురును భారత్ కొనుగోలు చేయడం వల్ల మాస్కోకు పెద్ద ఆర్థిక లబ్ధి కూడా ఉండదని పేర్కొన్నారు. ఇరాన్ వల్ల చమురు సరఫరా విషయంలో ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించడానికి అమెరికా కృషి చేస్తోందన్నారు.

### అమెరికా టెక్ కంపెనీలపై దాడులు చేస్తాం:ఇరాన్

టెహ్రాన్(జనంసాక్షి):అమెరికా మిత్ర దేశాల్లోని కీలక స్థావరాలపై ఇరాన్ విరుచుకుపడుతోంది. ఈ క్రమంలో ఇజ్రాయెల్‌తో సంబంధం ఉన్న అమెరికా టెక్ కంపెనీల మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయాలని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ) నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. సైనిక చర్యల కోసం ఈ సంస్థల టెక్నాలజీని ఉపయోగిస్తున్నందున వీటిని లక్ష్యంగా చేసుకున్నట్లు ఐఆర్‌జీసీ అనుబంధ వార్తా సంస్థ తస్నీం న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది."ఈ ప్రాంతంలో కొనసాగుతున్న యుద్ధం మౌలిక సదుపాయాలకు విస్తరిస్తున్న కొద్దీ.. ఇరాన్ లక్ష్యాల పరిధి కూడా పెరుగుతోంది" అని తాజా కథనం పేర్కొంది. గూగుల్, మైక్రోసాఫ్ట్, ఐబీఎం, ఎన్‌విడియా, ఒరాకిల్, పాలంటీర్ వంటి టెక్ సంస్థలతోపాటు ఇజ్రాయెల్ నగరాలు, గల్ఫ్ దేశాల్లో క్లౌడ్ ఆధారిత సేవలు అందిస్తున్న కొన్ని కార్యాలయాలు ఈ జాబితాలో ఉన్నట్లు తెలిపింది. అమెరికా, ఇజ్రాయెల్‌లకు సంబంధించిన బ్యాంకులు, ఆర్థిక సంస్థలనూ లక్ష్యంగా చేసుకుంటామని.. ఇందుకోసం శత్రువులు తమకు స్వేచ్ఛ కల్పించారని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆయా ప్రదేశాలకు ఒక కిలోమీటరు పరిధిలో ప్రజలు ఉండవద్దని ఇరాన్ హెచ్చరించింది.

అమెరికా ఆర్థిక సంస్థలపై దాడుల చేస్తాం

ఇరాన్- ఇజ్రాయెల్, అమెరికా మధ్య యుద్ధం ప్రారంభమై 12వ రోజుకు చేరుకుంది. ఇదే సమయంలో యుద్ధాన్ని మరింత తీవ్రం చేసేందుకు సిద్ధమని ఇరాన్ ప్రకటించింది. ఇకపై అమెరికా, ఇజ్రాయెల్‌కు చెందిన ఆర్థిక సంస్థలు, బ్యాంకులపై దాడులు చేస్తామని ఇరాన్ హెచ్చరించింది. ఈ మేరకు ఇరాన్ మిలిటరీ సెంట్రల్ ఆపరేషనల్ కమాండ్ ఖాటమ్ అల్ అన్బియా ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు ఈ సంస్థలు, బ్యాంకులకు దూరంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. తాజాగా ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని ఒక కీలక బ్యాంకుపై ఇజ్రాయెల్ అర్ధరాత్రి దాడి చేసింది. ఈ ఘటనలో చాలా మంది సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. దీనిపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇకపై తాము కూడా ఇలాగే అమెరికా, ఇజ్రాయెల్‌లకు చెందిన ఆర్థిక సంస్థలు, బ్యాంకులపై దాడి చేస్తామని, అక్కడి ప్రజలు ఆ ప్రదేశాలకు దూరంగా ఉండాలని ఇరాన్ హెచ్చరించింది. ఇజ్రాయెల్ తమ బ్యాంకులపై దాడి చేయడం ద్వారా తాము కూడా అలాంటి సంస్థలపై దాడులు చేసేందుకు తగిన కారణాన్ని ఇచ్చిందని ఇరాన్ తెలిపింది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ సహా గల్ఫ్ కంట్రీస్‌లోని అమెరికాకు చెందిన సంస్థలపై దాడులు చేసేందుకు ఇరాన్ సిద్ధమవుతోంది. ఈ దాడులకు సంబంధించి అమెరికన్ సంస్థల టా÷-గగ్గ÷ట్ లిస్టును ఇరాన్ ప్రకటించింది.ఇందులో ప్రముఖ అమెరికన్ టెక్ కంపెనీలు, ఇన్‌ఫ్రా కంపెనీలున్నాయి. గూగుల్, మైక్రోసాఫ్ట్, ఐబీఎం, పాలంటిర్, నివిడియా, ఒరాకిల్ వంటి సంస్థలున్నాయి. ఈ సంస్థలు గల్ఫ్ కంట్రీస్‌లో, ఇజ్రాయెల్‌లలో పలు ఆఫీసుల నుంచి తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. ప్రస్తుతానికి ఇరాన్, ఇజ్రాయెల్ ఒకరిపై ఒకరు చమురు సంస్థలు, ఆర్థిక కేంద్రాలే లక్ష్యంగా దాడులు చేసుకుంటున్నాయి. యుద్ధం కారణంగా హోర్మూజ్ జలసంధి నుంచి చమురు రవాణా నిలిచిపోవడంతో ఇండియా, చైనా వంటి పలు ఆసియా దేశాలు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి.

**దుబాయ్ ఎయిర్‌పోర్టు సమీపంలో డ్రోన్ల దాడులు..**

పశ్చిమాసియాలోని పలు దేశాలపై ఇరాన్ దాడులు పెంచుతోంది. తాజాగా దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో డ్రోన్ల దాడులు జరిగినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. ఈ దాడుల్లో నలుగురు గాయపడినట్లు తెలిపారు. క్షతగాత్రుల్లో ఒకరు భారత వ్యక్తి అని పేర్కొన్నారు. ఈ పరిణామాలతో ప్రయాణికులు, ఎయిర్‌పోర్ట్ సిబ్బందికి అధికారులు సేఫ్టీ నోటీసు జారీచేశారు. మరో వైపు విమానాశ్రయంలో ఇప్పటికే షెడ్యూల్ చేసిన పలు విమాన సర్వీసులు కొనసాగుతున్నాయన్నారు. డ్రోన్ల దాడులతో విమానాశ్రయంలో పొగ కమ్మేసిన దృశ్యాలు నెట్టింట్లో వైరల్ అయ్యాయి. నిత్యం రద్దీగా ఉండే అంతర్జాతీయ విమానాశ్రయాల్లో దుబాయ్ ఎయిర్‌పోర్టు ఒకటి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ఇక్కడి నుంచి విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది.

**యూఏఈ పోర్టులోని కంటైనర్ షిప్‌పై డ్రోన్ దాడి**

పశ్చిమాసియాలో భీకర పోరు కొనసాగుతోంది. అమెరికా- ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగా.. ఇరాన్ గల్ఫ్ దేశాలపై విరుచుకుపడుతోంది. తాజాగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ)లో పోర్టులోని ఓ కంటైనర్ నౌక లక్ష్యంగా డ్రోన్ దాడి జరిగింది. యూకే మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ ఈ విషయాన్ని పేర్కొంది. డ్రోన్ దాడి కారణంగా కంటైనర్ నౌక ధ్వంసం అయ్యిందని పేర్కొంది. అయితే ఈ డ్రోన్ దాడికి పాల్పడింది ఎవరనే వివరాలు తెలియరాలేదు. నౌకకు ఎంతమేరకు నష్టం వాటిల్లిందనే విషయాలను మారిటైమ్ వెల్లడించలేదు. అయితే, షిప్‌లోని సిబ్బంది అందరూ సురక్షితంగా ఉన్నట్లు తెలిపింది. ఇది రాస్‌అల్‌ఖైమా ఎమిరేట్‌కు 29 మైళ్ల దూరంలో జరిగినట్లు పేర్కొంది. ఈ ప్రాంతంలో నౌకలు జాగ్రత్తగా రవాణాను కొనసాగించాలని.. ఏమైనా అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని మారిటైమ్ సూచించింది.

ఇరాన్‌లో నల్లటి ఆమ్ల వర్షం

ఇరాన్‌లోని చమురు కేంద్రాలపై ఇజ్రాయెల్, అమెరికా

# ఆర్టీసీ బస్సు, ఇసుక టిప్పర్ ఢీ





● బస్సు డ్రైవర్‌తో ఆరుగురికి తీవ్ర గాయాలు

**బాసర, మార్చ్ 11 (జనంసాక్షి) :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ పై ఓవర్ బ్రిడ్జి దగ్గర బుధవారం ఆర్టీసీ బస్సు ను ఇసుక టిప్పర్ ఢీ కొట్టడంతో బస్సు డ్రైవర్ తో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. నిజామాబాద్ నుంచి బైసాకు ప్రయాణికులతో ఆర్టీసీ బస్సు వెళుతున్న సమయంలో రైల్వే స్టేషన్ సమీపంలోని హైవే బ్రిడ్జి వద్ద ఆర్టీసీ బస్సును టిప్పర్ గట్టిగా ఢీకొనడంతో ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు తెలియజేశారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలియజేశారు. టిప్పర్ డ్రైవర్ మాత్రం పరారీలో ఉన్నట్టు ఆయన తెలియజేశారు. ఇందులో విషయం ఏంటంటే ఈ ఘటన జరగకముందే అదే చోట ఓ ఆర్టీసీ బస్సు డ్రైవర్ రాంగ్రోట్లో హైవే బ్రిడ్జి నుంచి వెళుండగా స్థానికులు అతన్ని మందలించడానికి ప్రయత్నం చేస్తే డ్రైవర్ మాత్రం స్థానికులపై ఆగ్రహం వ్యక్తం చేసి రోడ్డు జామైంది మీరు క్లియర్ చేస్తారా అని స్థానికులకే దురుసుగా మాట్లాడుతూ బెదిరించాడు. ఈ సంఘటన జరిగిన కొద్దిసేపటికి మరో ఆర్టిసి బస్సును టిప్పర్ ఢీకొనడం స్థానికులకు భయాందోళనకు గురిచేస్తుంది. గత కొన్ని రోజుల క్రితమే రైల్వే స్టేషన్ సమీపంలోని హైవే బ్రిడ్జి దగ్గర ఇలాంటి ఘటనలు జరగకముందే చర్యలు తీసుకోవాలని పత్రికలో కూడా రావడం జరిగింది. సరియైన చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో ఇంకెన్ని ఘటనలు ఇక్కడ జరుగుతాయో అన్న సందేహము స్థానికుల్లో నెలకొందని వారు అంటున్నారు.

# ఎస్సీ విద్యార్థుల ఖాతాల్లోకి..
# 374 కోట్ల రూపాయల నిధులు

**హైదరాబాద్, మార్చి11 (జనంసాక్షి) :** పోస్టుమెట్రిక్ స్కాలర్షిప్స్ క్రింద ఎస్సీ విద్యార్థులకు బోధనా రుసుములు మరియు మెయింటెనెన్స్ చార్జీలను 2024-25 సంవత్సరం నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో చెల్లిస్తున్నాయన్న విషయమూ, ఆ సొమ్ము విద్యార్థుల ఖాతాల్లోకి నేరుగా జమ చేయడం జరుగు తోంది. ఇందులో భాగంగా ఈ సంవత్స రంలో ఇప్పటికి రూ. 374.00 కోట్ల నిధులు, రాష్ట్రంలోని వివిధ కళాశాలలకు చెందిన 83239 మంది ఎస్సీ విద్యార్థుల ఖాతాల్లోకి నేరుగా జమ చేయడమైనది. ఇందులో రాష్ట్రప్రభుత్వం తన వాటా కింద రూ.173.00 కోట్లు విడుదల చేయగా కేంద్రప్రభుత్వం రూ. 201.00 కోట్లు విడుదల చేసింది. విద్యార్థులు తమకు చెందిన మెయింటెనెన్స్ అమౌంట్ ను మినహాయించుకుని, బోధానా రుసుమును (ట్యూషన్ ఫీజు) ఇతరేతర రుసుములను కళాశాలకు చెల్లించాల్సి ఉంటుంది. ఉపకార వేతన నిధులు జమ చేయబడిన విద్యార్థుల వివరాలు సంబంధిత కళాశాల ప్రిన్సిపల్స్ ఈ-పాస్ లాగిన్స్ లో పొందుపర చడం కూడా జరిగిందని తెలియజేస్తున్నాం. నిధులను విడుదల చేసిన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉపముఖ్య మంత్రివర్యులు ఆర్థిక శాఖామాత్యులు భట్టి విక్రమార్కకి ఉపకారవేతనాలు పొందిన విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు. నిధుల విడుదలకై విశేషమైన కృషి చేసిన ఎస్సీ అభివృద్ధిశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కి ఎస్సీ విద్యార్థులందరూ మనస్ఫూర్తిగా తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

# స్పీకర్ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధం



● బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఉపేంద్ర

**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఎమ్మెల్యే దానం నాగేందర్, కడియం శ్రీహరికి క్లీన్ చిట్ ఇస్తూ స్పీకర్ తీసుకున్న నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఉపేంద్ర అన్నారు. స్పీకర్ నిర్ణయం వారి పదవికి మచ్చ తెచ్చే విధంగా వారి గౌరవానికి భంగం కలిగించే విధంగా ఉన్నది పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించే చర్య, నడి బజార్లో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని, ఆధారాలు, ఫోటోలు, ఎలక్ట్రానిక్ ప్రింట్, టిఆర్ఎస్ పై గెలిచి, కాంగ్రెస్ పార్టీలో ఎంపీగా పోటీ చేసి, కాంగ్రెస్ కండువాలు కప్పుకొని మీడియా ముందు మాట్లాడి అభివృద్ధి కొరకే పార్టీ మారుతున్నమని చెప్పి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు స్టేజీలపై కాంగ్రెస్ కండవాలు వేసుకొని మైక్ లో ఉపన్యాసాలు ఇచ్చి ఇప్పుడు ఏ ఐ ద్వారా ఫోటోలు మార్ఫింగ్ చేశారని స్పీకర్ ముందు చెప్పడం అత్యంత దౌర్భాగ్యమని తెలిపారు. భారత దేశ రాజకీయ యవనికలో ఇలాంటి దౌర్భాగ్యమైన చర్య తీర్పు రావడం దురదృష్టకరమన్నారు. ప్రజలందరూ నవ్వుకుం టున్నారని అన్నారు. రాబోయే కాలంలో తప్పకుండా స్పీకర్ జడ్జిమెంట్ను హైకోర్టులో సవాల్ చేస్తామని అవసరమనుకుంటే సుప్రీం కోర్టు వర్కు అయిన టిఆర్ఎస్ పార్టీ వెళుతుందని న్యాయం జరిగే వరకు పోరాడుతామని ఇలాంటి నీతిమాలిన అనైతిక చర్యలకు పాల్పడే రాజకీయ నాయకులను వదిలి ప్రసక్తే లేదని ఆయన అభిప్రాయపడ్డారు. పార్టీ ఫిరాయింపుల కేసులో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరికి అసెంబ్లీ స్పీకర్ జి.ప్రసాద్ రావు క్లీన్ చిట్ ఇవ్వడం రాజ్యాంగాన్ని పరిహసించ డమేనన్నారు. ఈ నిర్ణయంతో అయన గౌరవాన్ని దిగజార్చుకున్నారని, రాజ్యాంగాన్ని కాపాడుతానని రాహుల్ గాంధీ సంకలో పెట్టుకొని తిరుగుతూ నేడు తెలంగాణలో అదే రాజ్యాంగాన్ని అపాస్యంచేశారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ నేషనల్ లెవెల్ లో ఒకటి చెబుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ పాలన కొనసాగిస్తూ ప్రజాపాలన పేరుతో ప్రజలని దోపిడీ చేస్తున్నదని ఆయన అన్నారు.

# ఉత్పత్తి లక్ష్య సాధనలో ముందు స్థానంలో
# ఏరియా భూగర్భ గనులు




● ఏరియా సింగరేణి జిఎం శ్రీనివాస్

**శ్రీరాంపూర్(జనంసాక్షి) :** సింగరేణిలోనే శ్రీరాంపూర్ ఏరియా భూగర్భ గనులు ఉత్పత్తి లక్ష్య సాధనలో ముందు స్థానంలో నిలుస్తున్నాయని ఏరియా సింగరేణి జిఎం శ్రీనివాస్ అన్నారు. బుదవారం ఎస్ఆర్పి1 గనిపై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిఎం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం సింగరేణిలోనే శ్రీరాంపూర్ ఏరియా భూగర్భగనులు సత్తా చాటుతున్నాయని, ఫిబ్రవరి 19 నాటికే 40 రోజుల ముందుగానే వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించి ఆర్కే న్యూటెక్ గని సింగరేణి వ్యాప్తంగా అన్ని ఉపరితల, భూగర్భగనుల్లో ముందు వరుసలో నిలిచిందని, అదే బాటలో ఎస్ఆర్పి1 సైతం రికార్డు సృష్టించిందని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో గని జీవితకాలం పెంపుతో పాటు రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి సమిష్టిగా కృషిచేయాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఉత్పత్తి లక్ష్యసాధనలో బెస్ట్ పర్ఫామెన్స్ కనబరిచిన ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం అసిస్టెంట్ బ్రాంచి కార్యదర్శి మోతుకూరి కొమురయ్య, ఎస్ఆర్పి గ్రూప్ ఏజెంట్ రవికుమార్, గని మేనేజర్ ఆత్మారాం సహాని, రక్షణ అధికారి గోవిందచంద్ర ముర్ము, సంక్షేమ అధికారి అరుణ్ తేజ, పిట్ కార్యదర్శి దాడి రాజయ్య, అధికారులు, సూపర్ వైజర్లు, మైనింగ్ స్టాఫ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అమెరికాలో రిలయన్స్ ఆయిల్ రిఫైనరీ

● 300 బిలియన్ డాలర్లతో భారీ ప్రాజెక్ట్
● రిలయన్స్‌తో అమెరికా ప్రభుత్వం ఒప్పందం
● సోషల్ మీడియా ట్రూత్‌లో వెల్లడించిన ట్రంప్




**వాషింగ్టన్, మార్చి11 (జనంసాక్షి) :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 300 బిలియన్ డాలర్ల చమురు శుద్ధి కర్మాగార ప్రాజెక్టును టెక్సాస్‌లో ప్రకటించారు. ఈ ప్రాజెక్టులో భారతదేశ రిలయన్స్ ఇండస్ట్రీ భాగస్వామి క అవడం విశేషం. ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో ఈ ప్రాజెక్టును అమెరికా చరిత్రలో అతిపెద్ద ఒప్పందం గా పేర్కొన్నారు. ఇది అమెరికన్ కార్మికులు, ఇంధన వృద్ధి, దక్షిణ టెక్సాస్ ప్రజలకు భారీ విజయం అని అభివర్ణించారు. ట్రంప్ ప్రకటన ప్రకారం.. ఈ ప్రాజెక్టు దేశీయ ఇంధన ఉత్పత్తిని బలోపేతం చేయడానికి, పారిశ్రామిక పెట్టుబడులను విస్తరించడానికి ఓ ముఖ్యమైన దశగా ఉంటుంది. బ్రౌన్స్‌విల్లే నౌకాశ్రయంలో ఉనికిలో ఉండే అమెరికా ఫస్ట్ రిఫైనింగ్ సంస్థ దీనిని అభివృద్ధి చేస్తుంది. ట్రంప్ ఈ ప్రాజెక్టును ఆర్థిక, వ్యూహాత్మక మైలురాయిగా పేర్కొన్నారు. అయితే, పెట్టుబడి నిర్మాణం, ఖర్చులు లేదా ఆర్థిక వివరాలపై ప్రకటనలో స్పష్టత ఇవ్వలేదు. గత 50 ఏళ్లలో అమెరికా గడ్డపై నిర్మించతలపెట్టిన మొట్టమొదటి రిఫైనరీ ఇదే కావడం విశేషం. ఈ మెగా ప్రాజెక్టులో భారతీయ దిగ్గజ సంస్థ 'రిలయన్స్' కీలక భాగస్వామిగా చేరడం అంతర్జాతీయ వాణిజ్య వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. సుమారు 300 బిలియన్ల డాలర్ల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ద్వారా అమెరికా-భారత్ మధ్య ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి. ప్రపంచంలోనే అత్యంత పరిశుభ్రమైన మరియు అత్యాధునికమైన రిఫైరీగా దీనిని తీర్చిదిద్దనున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఈ డీల్ కుదుర్చుకున్నందుకు రిలయన్స్ యాజమాన్యానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ భాగస్వామ్యం ఇరు దేశాలకు గెలుపు లాంటిదని అభివర్ణించారు. ఈ భారీ ప్రాజెక్టు కేవలం ఇంధన ఉత్పత్తికే పరిమితం కాకుండా, అమెరికా ఇంధన భద్రతను గణనీయంగా పెంచనుంది. దీని ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా, టెక్సాస్ ప్రాంత ఆర్థిక పురోగతికి ఇది కీలకం కానుంది. పర్యావరణ హితంగా ఉండేలా గ్రీన్ టెక్నాలజీని ఉపయోగించి ఇంధనాన్ని శుద్ధి చేయడం దీని ప్రత్యేకత. గతంలో పెట్రోలియం రంగంలో రిలయన్స్‌కు ఉన్న అపారమైన అనుభవం, ముఖ్యంగా జామ్‌నగర్ వంటి అతిపెద్ద రిఫైనరీల నిర్వహణ సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకునే ట్రంప్ యంత్రాంగం ఈ డీల్‌కు మొగ్గు చూపినట్లు కనిపిస్తోంది. ఈ ఒప్పందం వల్ల అమెరికా చమురు దిగుమతుల పై ఆధారపడటం తగ్గి, అంతర్జాతీయ మార్కెట్లో తన పట్టును మరింత బిగించే అవకాశం ఉంది. ఇది అమెరికాలో ఇంధన ఉత్పత్తిని పెంచి, బిలియన్ డాలర్ల ఆర్థిక ప్రభావాన్ని తీసుకువస్తుంది. ప్రపంచంలోనే అత్యంత శుభ్రమైన శుద్ధి కర్మాగారంగా ఇది నిలుస్తుంది' అని ట్రంప్ పోస్టులో పేర్కొన్నారు. ఇప్పటికే 2024లో డల్లాస్ ప్రాంతానికి చెందిన స్టార్టప్ సంస్థ ఎలిమెంట్ ఫ్యూయల్స్ హోల్డింగ్స్ బ్రౌన్స్‌విల్లేలో దాదాపు 50 సంవత్సరాల తర్వాత పూర్తిగా కొత్త అమెరికన్ చమురు శుద్ధి కర్మాగారం నిర్మించేందుకు ప్రణాళికను తిరిగి ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తే అమెరికా ఇంధన రంగంలో పెద్ద మార్పులు తీసుకురావడంతో పాటు భారత్-అమెరికా ఇంధన భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఇంటర్ మూల్యాంకన ఉర్దూ మీడియం తేదీలు మార్చాలి

● తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ ఆధ్యాపక సంఘం అధ్యక్షులు సయ్యద్ జబి

**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఇంటర్ మూల్యాంకన ఉర్దూ మీడియం తేదీలు మార్చాలని తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ ఆధ్యాపక సంఘం అధ్యక్షులు సయ్యద్ జబి, వర్కింగ్ ప్రెసిడెంట్ మీనాజ్ ఉల్ హఖ్, కార్యదర్శి అబ్దుల్లా కోరారు. ఇంటర్ మీడియట్ ఉర్దూ మాధ్యమం పేపర్ వ్యాల్యుయేషన్ రెండవ, మూడవ దశ ఈ నెల 18 మరియు 20 తేదీ నుండి ప్రారంభం అవుతుందని, కాని మార్చ్ 20 లేదా 21 నాడు రంజాన్ పండగ ఉంటుందని, 19 నాడు ఉగాది ఉంటుంది, ఉర్దూ మీడియం పేపర్లన్ని ముస్లిం అధ్యాపకులే దిద్దాల్సి ఉంటుందని, ఈ తేదీలలో ఉన్న క్యాంప్ ను 22 వ తేదీ నుండి మార్చాలని ఇంటర్ విద్య డైరెక్టర్ కృష్ణ ఆదిత్యను కోరారు. ఈ సందర్భంగా ఇంటర్ బోర్డ్ కు మరియు ప్రభుత్వానికి ఆన్ లైన్‌లో విజ్ఞప్తి పంపామని తెలిపారు. పేపర్లు దిద్దే మైనారిటీ అధ్యాపకులు రంజాన్ మాస ఉపవాస దీక్షలు పురస్కరించుకొని ఈ నెల 19 తేదీ వరకు దీక్షలలో ఉంటారని, అదే సమయంలో పేపర్ మూల్యాంకనం కష్ట తరంగా మారుతుందని, ఉర్దూ మీడియం క్యాంప్ కేవలం ఒక్క హైదరాబాద్ లోనే మహబూబియా కాలేజ్‌లో, ఉండడం వలన రాష్ట్రం లోని అన్ని జిల్లాల నుండి ముస్లిం అధ్యాపకులు సూదూర ప్రాంతాల నుండి హైదరాబాద్‌కు రావాల్సి ఉంటుందని, అందులో తమ కుటుంబాన్ని చూసుకునే మహిళా అధ్యాపకులు కూడా చాలా మంది ఉన్నారని, పవిత్ర రంజాన్ మాసం కఠోర ఉపవాస దీక్షలతో పేపర్ మూల్యంకనం ఇబ్బంది కరంగా ఉంటుందని, హైదరాబాద్ నుండి పండగ కోసం తిరుగు ప్రయాణం కూడా చేయలేక పోతారు, ఉర్దూ మీడియం పేపర్లు చాలా తక్కువ ఉంటాయని, కావున పండగ తర్వాత ప్రారంభించిన కూడా తొందరగా ముగించుకోవచ్చని తెలిపారు.

# అంతర్జాతీయ హాకీ పోటీల్లో ఉరుగ్వే-స్కాట్లాండ్ మ్యాచ్‌ను
# ప్రారంభించిన డిజిపి బి.శివధర్ రెడ్డి





**హైదరాబాద్ , మార్చి 11 (జనంసాక్షి) :** మహిళల హాకీ వరల్డ్ ఛాంపియన్‌షిప్-2026లో భాగంగా బుధవారం నాడు జరిగిన ఉరుగ్వే - స్కాట్లాండ్ జట్ల మధ్య మ్యాచ్ ను డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి .శివధర్ రెడ్డి బుధవారం నాడు గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభించారు. మైదానంలో డిజిపి క్రీడాకారులను పరిచయం చేసుకుని బంతిని హిట్ చేసి మ్యాచ్‌ను లాంఛనంగా ప్రారంభించారు. 'ఫుల్ బేస్ కార్డ్ లైన్' పద్ధతిలో జరిగిన ఈ పోటీ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. మ్యాచ్ అనంతరం ప్రతిభ కనబరిచిన స్కాట్లాండ్ క్రీడాకారిణికి డిజిపి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' ట్రోఫీని అందజేసి అభినందించారు. ఈ నెల 8వ తేదీన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రారంభించిన ఈ ప్రతిష్టాత్మక ఛాంపియన్‌షిప్‌లో ఆతిథ్య భారత్‌తో పాటు ఇంగ్లాండ్, ఇటలీ, ఆస్ట్రియా, కొరియా, స్కాట్లాండ్, ఉరుగ్వే, వేల్స్ జట్లు తలపడుతున్నాయి. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ అధికారులు మరియు హాకీ ఇండియా ప్రతినిధులు డిజిపిని సన్మానించారు. అతి తక్కువ సమయంలోనే ఏర్పాట్లు పూర్తి చేసి అంతర్జాతీయ స్థాయి క్రీడా టోర్నమెంట్ ను ఘనంగా, చక్కగా నిర్వహిస్తున్నందుకు నిర్వాహకులను డిజిపి మెచ్చుకున్నారు.

# టీస్టాల్ తొలగింపుతో రోడ్డున పడ్డ కుటుంబం

**జనగామ, మార్చి11 (జనంసాక్షి) :** జనగామ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వివాదాస్పద నిర్ణయంతో ఓ నిరుపేద దళిత కుటుంబం రోడ్డున పడింది. వివరాల్లోకి వెళ్తే..ఇందిరా మహిళా శక్తి పథకం కింద మంజూరైన వనిత టీ స్టాల్, మిల్క్ పార్లర్‌ను జిల్లా కలెక్టరేట్ ఎదురుగా పూర్వ కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రారంభించారు. కాగా, దీనిని తొలగించాలంటూ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాలు జారీ చేయడంతో వనిత టీ స్టాల్‌ను మున్సిపల్ అధికారులు తొలగించారు. సీపీఎం నాయకులు అడ్డుపడినప్పటికి అధికారులు అక్కడ నంచి టీస్టాల్‌ను తొలగించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# కృష్ణానదిలో పడి అన్నదమ్ముల మృతి

### మిన్నంటిన కుటుంబ సభ్యుల రోదనలు

**పల్నాడు, మార్చి11 (జనంసాక్షి) :** బర్రెలను మేపేందుకు వెళ్లిన ఇద్దరు అన్నదమ్ములు కృష్ణానదిలో జారిపడి మృతి చెందిన విషాద సంఘటన చింతలపాలెం మండలంలోని చింత్రియాల గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చింత్రియాల గ్రామానికి చెందిన సైదు హుస్సేన్ ఇద్దరు కుమారులు సమీర్ (15), సద్దాం (13) లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లా చిలకలూరిపేట సమీపంలో ఉర్దూ మీడియం మాదర్సా పాఠశాలలో చదువుతున్నారు. రంజాన్ సెలవులు రావడంతో స్వగ్రామమైన చింత్రియాల గ్రామానికి వచ్చారు. ఈ సెలవు రోజుల్లో అన్నదమ్ములు ప్రతిరోజులాగే మంగళవారం బర్రెలను మేపేందుకు కృష్ణానది ఒడ్డుకు వెళ్లారు. బర్రెలకు నీరు తాగించేందుకు కృష్ణానది దగ్గరికి తీసుకెళ్తున్న సమయంలో ఒక్కసారిగా సద్దాం జారి నదిలో పడిపోయాడు. అతడిని కాపాడేందుకు అన్న సమీర్ కూడా వెంటనే నదిలోకి దిగాడు.




# సీసీఎల్ఏలో ఘనంగా ఇఫ్తార్ విందు

● ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రెవెన్యూ జేఏసీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి

**హైదరాబాద్ (జనంసాక్షి) :** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా సోదరభావం, పరస్పర గౌరవం మరియు సామాజిక ఐక్యతకు ప్రతీకగా తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (టీజీఆర్ఎస్ఏ) సీసీఎల్ఏ యూనిట్ ఆధ్వర్యంలో సీసీఎల్ఏలో నిర్వహించిన ఇఫ్తార్ విందు ఘనంగా జరిగింది. బుధవారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రెవెన్యూ జేఏసీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి హాజరై, రంజాన్ మాసం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైనది అని, ఇఫ్తార్ విందులు సమాజంలో ఐక్యత, పరస్పర అవగాహన మరియు సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అన్ని మతాల వారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఇలాంటి కార్యక్రమాలు సామాజిక సమగ్రతకు దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. రాములు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ తదితరులు హాజరై రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీజీఆర్ఎస్ఏ సీసీఎల్ఏ యూనిట్ నాయకులు రాంబాబు, మల్లేష్, శ్రీకాంత్ రెడ్డి, ఫహీం, గౌస్, నజీం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఎకరాకు సాగునీరు
# అందించడమే లక్ష్యం



● ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**కొత్తగూడెం, మార్చి 11 (జనంసాక్షి) :** ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం బూర్గంపహాడ్ మండల పరిధి నకిరిపేట పరిధిలోని దోమలవాగుకు సీతారామ ప్రాజెక్టు నీటిని ప్రత్యేక పూజలు నిర్వహించి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నకిరిపేట పరిధిలోని దోమలవాగు ఈ ప్రాంత రైతులకు జీవనాధారంగా ఉందని, దోమలవాగుకు రూ.186 కోట్లు వెచ్చించి త్వరలో మినీ రిజర్వాయర్ చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ప్రస్తుతం దోమలవాగు పరిధిలో 600 నుండి 800 ఎకరాలకు సాగునీరు అందుతుండటంతో రైతులు పంటలు

ఎండిపోకుండా కాపాడుకున్నట్లయిందన్నారు. దోమలవాగు మినీ రిజర్వాయర్ అయితే 2 వేల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు రెండు పంటలకు డోకా ఉండదన్నారు. సాగునీరు సకాలంలో అందితే వరిసాగుతో పాటు ఆకుకూరలు, కూరగాయల సాగు కూడా చేపట్టవచ్చని తెలిపారు. అనంతరం నకిరిపేటలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్య, మౌలిక సౌకర్యాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు తదితర విషయాలపై ఆరా తీశారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, వారికి నాణ్యమైన విద్య, భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జమలారెడ్డి, సీతారామ ప్రాజెక్టు ఈఈ తెల్లం వెంకటేశ్వరరావు, ఏఈ గణిశానాయక్, నకిరిపేట సర్పంచ్ సర్పా నాగమణి, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీపురం మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ, దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, భజన సతీష్, ప్రసాద్, ఇంగువ రమేష్, బాదం రమేష్రెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డులతో మసకబారుతున్న - ప్రజల బతుకులు

భారతదేశంలో వేగంగా పెరుగుతున్న పట్టణీకరణతో పాటు చెత్త నిర్వహణ సమస్య కూడా తీవ్రంగా పెరుగుతోంది. పట్టణాల విస్తరణ, వినియోగ సంస్కృతి పెరుగుదల, ప్లాస్టిక్ వినియోగం అధికమవడం వల్ల ప్రతి రోజు లక్షల టన్నుల ఘన వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. అయితే వాటిని శాస్త్రీయంగా నిర్వహించే వ్యవస్థలు అనేక ప్రాంతాలలో ఇంకా సరైన స్థాయిలో అభివృద్ధి చెందలేదు. ఈ పరిస్థితి కారణంగా నగరాల అంచుల్లో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులు అక్కడి ప్రజల జీవన ప్రమాణాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ముఖ్యంగా జనావాసాల మధ్య ఏర్పడిన డంపింగ్ యార్డులు ప్రజల ఆరోగ్యానికి నేరుగా ప్రమాదంగా మారుతున్నాయి.

భారత ప్రభుత్వ గణాంకాల ప్రకారం 2022 సంవత్సరంలో దేశవ్యాప్తంగా ప్రతి రోజు సుమారు 1,60,000 టన్నుల మున్సిపల్ ఘన వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. అందులో దాదాపు 75% చెత్త మాత్రమే సేకరించబడుతోంది. సేకరించిన చెత్తలో కేవలం 25% మాత్రమే శాస్త్రీయ పద్ధతుల్లో ప్రాసెస్ చేయబడుతోంది. మిగిలిన 75% చెత్తను సాధారణంగా డంపింగ్ యార్డులలో వేసి గుంపులుగా పేరబెట్టడం జరుగుతోంది. ఈ చెత్తను తరచుగా తగలబెట్టడం వల్ల విషపూరితమైన పొగ వాతావరణంలోకి వ్యాపిస్తుంది. ఇదే పరిస్థితి దేశంలోని అనేక నగరాల్లో కనిపిస్తుంది.

తెలంగాణ రాష్ట్రంలో కూడా ఇదే సమస్య తీవ్రంగా కనిపిస్తోంది. వరంగల్, హనుమకొండ, ఖమ్మం, నిజామాబాద్, కరీంనగర్ వంటి పట్టణాల్లో ఉన్న డంపింగ్ యార్డులు స్థానిక ప్రజలకు పెద్ద సమస్యగా మారాయి. ముఖ్యంగా హనుమకొండ జిల్లా పరిధిలోని మడికొండ ప్రాంతంలో ఉన్న డంపింగ్ యార్డ్ చుట్టూ ఉన్న గ్రామాల ప్రజలు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నట్టు స్థానికులు తరచుగా ఆరోపిస్తున్నారు. చెత్తను భారీ స్థాయిలో పోయడం తరువాత దానిని తగలబెట్టడం వల్ల ఉత్పత్తి అయ్యే పొగ ఆ ప్రాంతం మొత్తాన్ని కమ్మేస్తుంది. ఇది గాలి కాలుష్యాన్ని తీవ్రంగా పెంచుతుంది.


ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికల ప్రకారం డంపింగ్ యార్డుల దగ్గర నివసించే ప్రజల్లో శ్వాసకోశ సమస్యలు సాధారణ ప్రాంతాల కంటే 30% నుండి 40% వరకు ఎక్కువగా కనిపిస్తున్నాయి. చెత్త తగలబెట్టడం వల్ల విడుదలయ్యే డయాక్సిన్స్, ఫ్యూరాన్స్ వంటి రసాయనాలు మానవ శరీరానికి అత్యంత హానికరమైనవి. ఈ రసాయనాలు గాలిలో కలిసినప్పుడు దీర్ఘకాలంలో తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి.

ఒక అధ్యయనం ప్రకారం డంపింగ్ యార్డుల చుట్టుపక్కల నివసించే ప్రజల్లో కనిపించే ఆరోగ్య సమస్యలు ఈ విధంగా ఉన్నాయి:

శ్వాసకోశ వ్యాధులు – సుమారు 38%
చర్మ సంబంధిత వ్యాధులు – సుమారు 22%
కంటి ఇన్‌ఫెక్షన్లు – సుమారు 15%
జీర్ణకోశ సమస్యలు – సుమారు 12%
అలర్జీ సమస్యలు – సుమారు 10%
ఇతర సమస్యలు – సుమారు 3%

ఈ గణాంకాలు డంపింగ్ యార్డుల ప్రభావం ఎంత తీవ్రమైందో స్పష్టంగా తెలియజేస్తాయి. చెత్తను తగలబెట్టడం వల్ల ఉత్పత్తి అయ్యే పొగలో కార్బన్ మోనోఆక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్స్, మెర్క్యురీ, లీడ్ వంటి ప్రమాదకరమైన రసాయనాలు ఉంటాయి. ఇవి ఊపిరితిత్తుల పనితీరును దెబ్బతీస్తాయి. దీర్ఘకాలంలో ఆస్థమా, బ్రాంకైటిస్ వంటి వ్యాధులకు దారితీస్తాయి.

భారతదేశంలో 2016 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఘన వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన "Solid Waste Management Rules" అమలు చేసింది. ఈ నియమాల ప్రకారం చెత్తను మూలంలోనే వేరు చేయడం, పునర్వినియోగం చేయడం, కంపోస్టింగ్ చేయడం వంటి చర్యలు తప్పనిసరిగా అమలు చేయాలి. అయినప్పటికీ అనేక నగరాల్లో ఈ నియమాలు పూర్తిగా అమలు కావడం లేదు. స్థానిక సంస్థల వద్ద అవసరమైన సాంకేతిక వసతులు లేకపోవడం, ప్రణాళికల లోపం ఉండడం వల్ల డంపింగ్ యార్డులపై ఆధారపడే పరిస్థితి కొనసాగుతోంది.



పర్యావరణ శాస్త్రవేత్తల అంచనాల ప్రకారం డంపింగ్ యార్డుల దగ్గర నివసించే పిల్లల్లో శ్వాసకోశ సమస్యలు సాధారణ పిల్లల కంటే 25% ఎక్కువగా కనిపిస్తున్నాయి. గర్భిణీ స్త్రీలలో ఆరోగ్య సమస్యలు 18% వరకు ఎక్కువగా నమోదవుతున్నాయి. చెత్తలో ఉండే విషపూరిత పదార్థాలు నేలలోకి చేరి భూగర్భ జలాలను కలుషితం చేస్తాయి. దీనివల్ల తాగునీటి నాణ్యత కూడా తగ్గిపోతుంది. దీర్ఘకాలంలో ఇది ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

ఇంకొక ముఖ్యమైన సమస్య దుర్వాసన. చెత్త కుప్పలు కుళ్లిపోవడం వల్ల మీథేన్ వాయువు ఉత్పత్తి అవుతుంది. ఈ వాయువు వాతావరణ మార్పులకు కూడా కారణమవుతుంది. శాస్త్రవేత్తల అంచనాల ప్రకారం డంపింగ్ యార్డుల నుండి ఉత్పత్తి అయ్యే మీథేన్ వాయువు గ్రీన్ హౌస్ ప్రభావాన్ని పెంచడంలో సుమారు 20% వరకు పాత్ర పోషిస్తుంది.

పట్టణాల విస్తరణతో డంపింగ్ యార్డులు ఒకప్పుడు నగరాల బయట ఉన్నా ఇప్పుడు జనావాసాల మధ్యలోకి వచ్చాయి. గతంలో 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న చెత్త కుప్పలు ఇప్పుడు కేవలం 1 కిలోమీటర్ దూరంలోనే కనిపిస్తున్నాయి. ఈ పరిస్థితి ప్రజల ఆరోగ్య భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు తరచుగా డంపింగ్ యార్డులను తరలిస్తామని హామీలు ఇస్తారు. ఎన్నికలు ముగిసిన తరువాత ఆ హామీలు అమలు కాకుండా పోతున్నాయి. అనేక ప్రాంతాలలో ప్రజలు నిరసనలు వ్యక్తం చేసినా సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదు. స్థానిక సంస్థల మధ్య సమన్వయం లోపం ఉండడం, కొత్త ప్రాసెసింగ్ ప్లాంట్ల ఏర్పాటులో ఆలస్యం కావడం ఈ సమస్యను మరింత సంక్లిష్టంగా మారుస్తోంది.

పర్యావరణ నిపుణుల అభిప్రాయం ప్రకారం డంపింగ్ యార్డుల సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం మూడు ప్రధాన చర్యలు అవసరం.

మొత్తంగా చూస్తే డంపింగ్ యార్డులు కేవలం చెత్త నిల్వ ప్రాంతాలు మాత్రమే కావు. అవి ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, సామాజిక జీవనం పై ప్రభావం చూపే కీలక అంశాలు. జనావాసాల మధ్య ఉన్న డంపింగ్ యార్డులు ప్రజల జీవన ప్రమాణాలను దిగజార్చే ప్రమాదకర కేంద్రాలుగా మారుతున్నాయి. ప్రభుత్వం, స్థానిక సంస్థలు, ప్రజలు కలిసి చెత్త నిర్వహణపై సమగ్ర చర్యలు తీసుకుంటేనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుంది. లేకపోతే భవిష్యత్తులో పట్టణాల అభివృద్ధి మధ్య ప్రజల ఆరోగ్యం మసకబారే ప్రమాదం మరింత పెరుగుతుంది.

డంపింగ్ యార్డుల సమస్యను కేవలం చెత్త నిర్వహణ సమస్యగా మాత్రమే చూడడం సరిపోదు. ఇది ప్రజారోగ్యం, పర్యావరణం, పట్టణ ప్రణాళిక, పాలన సామర్థ్యం అన్న నాలుగు ముఖ్య రంగాలకు సంబంధించి ఉన్న సమగ్ర సంక్షోభం. ప్రపంచవ్యాప్తంగా జరిగిన పరిశోధనలు డంపింగ్ యార్డుల సమీపంలో నివసించే ప్రజల ఆరోగ్య పరిస్థితి సాధారణ ప్రాంతాల ప్రజలతో పోలిస్తే గణనీయంగా దిగజారుతుందని స్పష్టంగా చూపిస్తున్నాయి. ముఖ్యంగా చెత్తను తగలబెట్టే ప్రదేశాలలో గాలి కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుకుంటుంది. గాలి కాలుష్యానికి సంబంధించిన అధ్యయనాల ప్రకారం చెత్త దహనం జరిగే ప్రాంతాలలో ౹పీ2.5, ౹పీ10 కణాల పరిమాణం సాధారణ ప్రాంతాల కంటే 2 నుండి 4 రెట్లు ఎక్కువగా నమోదవుతుంది.

2019 సంవత్సరంలో భారతదేశంలో జరిగిన ఒక పర్యావరణ ఆరోగ్య అధ్యయనం ప్రకారం డంపింగ్ యార్డుల 3 కిలోమీటర్ల పరిధిలో నివసించే ప్రజల్లో శ్వాసకోశ వ్యాధులు 37% వరకు ఎక్కువగా కనిపించాయి. అదే సమయంలో 5 కిలోమీటర్ల పరిధిలో ఉన్న ప్రజల్లో కూడా ఈ వ్యాధులు సుమారు 21% వరకు ఎక్కువగా నమోదయ్యాయి. చెత్త దహనం సమయంలో ఉత్పత్తి అయ్యే డయాక్సిన్స్, ఫ్యూరాన్స్, బెంజీన్, పాలీసైక్లిక్ అరోమాటిక్ హైడ్రోకార్బన్లు వంటి రసాయనాలు ఊపిరితిత్తుల పనితీరును దెబ్బతీస్తాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ఈ రసాయనాల దీర్ఘకాలిక ప్రభావం వల్ల ఆస్థమా కేసులు సుమారు 28% వరకు పెరిగే అవకాశం ఉంది.

చర్మ సంబంధిత వ్యాధుల విషయంలో కూడా పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. చెత్త కుప్పల నుండి ఉత్పత్తి అయ్యే రసాయనాలు, దుర్వాసన వాయువులు చర్మంపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. ఒక వైద్య సర్వే ప్రకారం డంపింగ్ యార్డుల సమీప గ్రామాలలో నివసించే ప్రజల్లో చర్మవ్యాధులు సుమారు 24% వరకు కనిపించాయి. అదే సమయంలో కంటి ఇన్‌ఫెక్షన్లు 16% వరకు నమోదయ్యాయి. చెత్త కుప్పలలో పెరిగే దోమలు, ఈగలు, ఇతర కీటకాలు కూడా అనేక అంటు వ్యాధులకు కారణమవుతాయి. పిల్లల ఆరోగ్యం విషయంలో ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుంది. 2021 సంవత్సరంలో నిర్వహించిన ఒక ఆరోగ్య అధ్యయనం ప్రకారం డంపింగ్ యార్డుల దగ్గర నివసించే పిల్లల్లో శ్వాసకోశ సమస్యలు 32% వరకు నమోదయ్యాయి. అదే సమయంలో సాధారణ ప్రాంతాలలో ఈ శాతం కేవలం 14% మాత్రమే ఉంది. అంటే ప్రమాదం దాదాపు 2 రెట్లు ఎక్కువగా ఉంది. పిల్లల్లో అలర్జీ సమస్యలు కూడా 27% వరకు నమోదయ్యాయి. దీర్ఘకాలంలో ఊపిరితిత్తుల సామర్థ్యం తగ్గిపోవడం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశముంది.

భూగర్భ జలాల కాలుష్యం కూడా ఒక పెద్ద సమస్యగా మారుతోంది. చెత్త కుప్పల నుండి లీచేట్ అనే విషపూరిత ద్రవం బయటకు వస్తుంది. ఈ ద్రవంలో భారీ లోహాలు, రసాయనాలు, బ్యాక్టీరియా ఉంటాయి. ఇవి నేలలోకి చొరబడి భూగర్భ జలాలను కలుషితం చేస్తాయి. ఒక పర్యావరణ అధ్యయనం ప్రకారం డంపింగ్ యార్డుల సమీప ప్రాంతాలలో తాగునీటిలో కాలుష్య స్థాయి సాధారణ ప్రాంతాల కంటే 18% నుండి 30% వరకు ఎక్కువగా ఉంది. దీని వల్ల జీర్ణకోశ వ్యాధులు, కడుపు ఇన్‌ఫెక్షన్లు పెరుగుతున్నాయి.

మరో ముఖ్యమైన అంశం మీథేన్ వాయువు ఉత్పత్తి. చెత్త కుళ్లే ప్రక్రియలో మీథేన్ వాయువు పెద్ద మొత్తంలో ఉత్పత్తి అవుతుంది. ఈ వాయువు గ్రీన్ హౌస్ ప్రభావాన్ని పెంచే వాయువులలో ఒకటి. శాస్త్రవేత్తల అంచనాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా డంపింగ్ యార్డుల నుండి విడుదలయ్యే మీథేన్ వాయువు మొత్తం గ్రీన్ హౌస్ వాయువులలో సుమారు 19% వరకు పాత్ర పోషిస్తోంది. ఇది వాతావరణ మార్పులకు కూడా కారణమవుతోంది.

పట్టణ ప్రణాళికలో లోపాలు ఈ సమస్యను మరింత తీవ్రమయ్యేలా చేస్తున్నాయి. గత 20 సంవత్సరాలలో భారతదేశంలో పట్టణ జనాభా వేగంగా పెరిగింది. 2001 సంవత్సరంలో దేశ పట్టణ జనాభా సుమారు 28% ఉండగా 2021 నాటికి అది 35% దాటింది. జనాభా పెరుగుదలతో చెత్త ఉత్పత్తి కూడా గణనీయంగా పెరిగింది. అయితే చెత్త నిర్వహణ వ్యవస్థలు అదే స్థాయిలో అభివృద్ధి చెందలేదు. ఈ కారణంగా అనేక నగరాల్లో చెత్తను డంపింగ్ యార్డులలోనే వేసి నిల్వ చేసే పరిస్థితి కొనసాగుతోంది.

సమస్యకు పరిష్కారం కోసం ప్రభుత్వాలు కొన్ని చర్యలు తీసుకుంటున్నాయి. భారతదేశంలో 2016 సంవత్సరంలో అమలు చేసిన Solid Waste Management Rules ప్రకారం ప్రతి నగరంలో చెత్తను మూలంలోనే వర్గీకరించడం తప్పనిసరి. ఈ నియమాల ప్రకారం కనీసం 50% తడి చెత్తను కంపోస్టింగ్ ద్వారా ప్రాసెస్ చేయాలి. పొడి చెత్తలో కనీసం 20% రీసైక్లింగ్ చేయాలి. అయితే అనేక నగరాల్లో ఈ లక్ష్యాలు ఇంకా పూర్తిగా సాధ్యం కాలేదు. 2023 సంవత్సరానికి దేశవ్యాప్తంగా సుమారు 32% చెత్త మాత్రమే శాస్త్రీయంగా ప్రాసెస్ చేయబడుతోంది.

ప్రభుత్వం, స్థానిక సంస్థలు, పర్యావరణ నిపుణులు, సామాజిక సంస్థలు, ప్రజలు కలిసి పనిచేసినప్పుడు మాత్రమే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుంది. చెత్తను భారంగా కాకుండా వనరుగా మార్చే విధానాలను అమలు చేస్తే పట్టణ జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. లేకపోతే అభివృద్ధి పేరుతో పెరుగుతున్న చెత్త కుప్పలు అనేక గ్రామాల భవిష్యత్తును మసకబార్చే ప్రమాదం కొనసాగుతూనే ఉంటుంది. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ భద్రత, భవిష్యత్తు తరాల సంక్షేమం కోసం డంపింగ్ యార్డుల సమస్యను తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం అత్యంత అత్యవసరంగా మారింది.

3.2050 నాటికి డంపింగ్ యార్డుల సమస్యను అంచనా వేస్తే పరిస్థితి మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని అనేక అంతర్జాతీయ అధ్యయనాలు సూచిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా పట్టణ జనాభా వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో చెత్త ఉత్పత్తి కూడా భారీగా పెరుగుతుందని అంచనాలు వెల్లడిస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి అంచనాల ప్రకారం 2020 సమయంలో ప్రపంచంలో ఉత్పత్తి అయిన మున్సిపల్ ఘన వ్యర్థాలు సుమారు 2.1 బిలియన్ టన్నులు కాగా 2050 నాటికి అవి సుమారు 3.4 బిలియన్ టన్నులకు పెరిగే అవకాశం ఉంది. అంటే సుమారు 60% వరకు చెత్త ఉత్పత్తి పెరుగుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి.

భారతదేశం వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో పరిస్థితి ఇంకా తీవ్రమయ్యే అవకాశం ఉంది. 2022 సంవత్సరంలో భారతదేశంలో ప్రతి రోజు ఉత్పత్తి అయ్యే పట్టణ చెత్త సుమారు 1,60,000 టన్నులు ఉండగా 2050 నాటికి అది సుమారు 3,00,000 టన్నులకు చేరే అవకాశముందని పర్యావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. పట్టణ జనాభా 2021 సమయంలో సుమారు 35% ఉండగా 2050 నాటికి అది 50% దాటే అవకాశం ఉందని అంచనాలు ఉన్నాయి. జనాభా పెరుగుదలతో పాటు వినియోగ సంస్కృతి పెరగడం వల్ల ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, ప్యాకేజింగ్ చెత్త కూడా గణనీయంగా పెరుగుతుంది.

నీటి కాలుష్యం సమస్య కూడా మరింత పెరిగే అవకాశం ఉంది. చెత్త కుప్పల నుండి విడుదలయ్యే లీచేట్ కారణంగా భూగర్భ జలాలలో కాలుష్య స్థాయి 2050 నాటికి సుమారు 40% వరకు పెరిగే ప్రమాదం ఉందని పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇది గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి భద్రతపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది.

ఇంకొక ముఖ్యమైన అంశం వాతావరణ మార్పు. చెత్త కుళ్లే ప్రక్రియలో ఉత్పత్తి అయ్యే మీథేన్ వాయువు గ్రీన్ హౌస్ వాయువులలో ఒకటి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా డంపింగ్ యార్డులు సుమారు 19% మీథేన్ ఉద్గారాలకు కారణమవుతున్నాయి. చెత్త పరిమాణం పెరిగితే 2050 నాటికి ఈ వాటా సుమారు 25% వరకు పెరిగే అవకాశం ఉందని అంచనాలు సూచిస్తున్నాయి.


అయితే సరైన విధానాలు అమలు చేస్తే పరిస్థితిని పూర్తిగా మార్చే అవకాశమూ ఉంది. చెత్త వర్గీకరణ, రీసైక్లింగ్, కంపోస్టింగ్, వ్యర్థాల నుండి విద్యుత్ ఉత్పత్తి వంటి పద్ధతులు బలంగా అమలు చేస్తే డంపింగ్ యార్డులకు వెళ్లే చెత్త పరిమాణాన్ని సుమారు 70% వరకు తగ్గించే అవకాశం ఉందని కొన్ని అంతర్జాతీయ అధ్యయనాలు సూచిస్తున్నాయి. జపాన్, జర్మనీ వంటి దేశాలు ఇప్పటికే ఈ విధానాలను అమలు చేసి డంపింగ్ యార్డులపై ఆధారపడే పరిస్థితిని గణనీయంగా తగ్గించాయి.

అందువల్ల 2050 నాటికి డంపింగ్ యార్డుల సమస్య తీవ్రమవుతుందా లేక నియంత్రణలోకి వస్తుందా అనేది ప్రస్తుతం తీసుకునే నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది. శాస్త్రీయ చెత్త నిర్వహణ వ్యవస్థలను అమలు చేస్తే పట్టణాల భవిష్యత్తు ఆరోగ్యకరంగా మారుతుంది. లేకపోతే చెత్త కుప్పల పొగలో ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, భవిష్యత్తు తరాల జీవితం మరింత మసకబారే ప్రమాదం తప్పదు.



డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

# స్పీకర్ తటస్థత ఓ మిథ్యా? ప్రజాస్వామ్య హత్యకు ఓంబిర్లా పర్యాయపదమా?



భారత పార్లమెంటరీ వ్యవస్థ చరిత్రలో స్పీకర్ పదవి ఎప్పుడూ నిష్పక్షపాతానికి, సభా గౌరవానికి ప్రతీకగా నిలిచింది. అయితే ప్రస్తుత లోక్సభ స్పీకర్ ఓంబిర్లా ఆ పదవి గౌరవాన్ని నిలబెట్టడమా లేక దానినే అవమానంగా మార్చడమా అనే చర్చ ఇప్పుడు దేశవ్యాప్తంగా సాగుతోంది. ఇటీవల ఆయనపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం సందర్భంగా స్పీకర్ అనుసరిస్తున్న ఏకపక్ష, పక్షపాత ధోరణిపై అనేక తీవ్రమైన ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఇది కేవలం రాజకీయ వివాదం మాత్రమే కాదు; ప్రజాస్వామ్యం యొక్క పవిత్ర గర్భగుడిలో జరుగుతున్న నేరానికి సంబంధిం చిన కఠినమైన సత్యం.

ప్రధానంగా స్పీకర్ పదవికి ఉండాల్సిన తటస్థత లేమి ఇక్కడ ప్రశ్నార్థకం. స్పీకర్ ఎన్నికైన తర్వాత ఆయన ఏ పార్టీకీ చెందిన వ్యక్తి కాదు. దీనినే (నాన్ పార్టీజాన్) అంటారు. స్పీకర్ పదవి మొత్తం సభకు ప్రతినిధిగా వ్యవహరించాలి. కానీ దురదృష్టవశాత్తు ఓంబిర్లా వ్యవహారం శైలి మాత్రం పూర్తిగా వ్యతిరేకంగా అప్రజాస్వామికంగా, అనైతికంగా, పార్లమెంటరీ నియమావళికి విరుద్ధంగా ఉంది. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పీకర్ కు పూర్తి మద్దతు ప్రకటించడం, స్పీకర్ ప్రవర్తనను సమర్థించడం ద్వారా ఈ బంధం మరింత స్పష్టమైంది. వాస్తవానికి అధికార పార్టీ ఒత్తిడితోనే స్పీకర్ సరిగా విధులు నిర్వర్తించడం లేదని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ స్పష్టం చేశారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై కూడా మాట్లాడే అవకాశం నిరాకరించడం ఈ పక్షపాత ధోరణికి తార్కాణం .


అంతర్జాతీయ స్థాయిలో దేశ ప్రతిష్టకు సంబంధించిన విషయాల్లో కూడా స్పీకర్ ప్రధాని మోదీకి డిప్రెషన్ కవర్ లాగా వ్యవహరించారు. "అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ ప్రధాని మోదీ రాజకీయ జీవితాన్ని నాశనం చేయడం ఇష్టం లేదంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు". భారత ప్రధానిని, పరోక్షంగా దేశాన్నే అవమానించిన ఈ వ్యాఖ్యలపై పార్లమెంటులో చర్చ జరపడానికి ప్రతిపక్షాలు ప్రయత్నించగా, స్పీకర్ వెంటనే ఆ చర్చ లేకుండానే మార్గాన్ని మూసీ వేశారు. ఇది కేవలం ప్రభుత్వాన్ని రక్షించే ప్రయత్నంగా మాత్రమే కాకుండా, దేశ గౌరవాన్ని కాపాడే అవకాశాన్ని తిరస్కరించిన ఘోరంగా పరిగణించాలి. విదేశాంగ శాఖ ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు ప్రకటించినా, పార్లమెంటులో మాత్రం చర్చ జరగకపోవడం విడ్డూరమే.

జెఫ్రీ ఎప్స్టీన్ ఫైల్స్ విషయంలో స్పీకర్ పక్షపాతం మరింత స్పష్టమైంది. ప్రపంచవ్యాప్తంగా లైంగిక నేరాల నిందితుడైన ఎప్స్టీన్ ఫైల్స్ లో భారత పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ పేరు బయటపడటమే కాకుండా, ఆయనకు స్వీడిష్ మహిళలను ఆఫర్ చేసిన విషయం కూడా వెలుగులోకి వచ్చింది. 2017–2019 మధ్య ఎప్స్టీన్–అనీల్ అంబానీ మధ్య సంభాషణలు, ఈ –మెయిల్,మెసేజ్ లు, వాట్సాప్ మెసేజ్ లు ప్రణాళికలు ఎన్నో సార్లు జరిగినట్లు ఈ ఫైల్స్ లో బయటపడ్డాయి . అంతేకాకుండా, ఓ కేంద్ర క్యాబినెట్ మంత్రి పేరు కూడా ఈ ఫైల్స్ లో ఉన్నట్లు పలు ఆరోపణలు వస్తున్నాయి. ఆయన స్వయంగా 3-4 సార్లు జాఫ్రీ ఎప్ స్టీన్ ను కలిశాను అని ఇంటర్వ్యూలో చెప్పారు. ఈ విషయంలో బ్రిటన్ రాజకుటుంబీకులు, రాయబారులే కాకుండా యూరోపియన్ దేశాల నేతలు సైతం ఈ వ్యవహారంలో చిక్కుకొని పదవులు కోల్పోతున్న తరుణంలో, భారతదేశంలో మాత్రం ఈ విషయంపై పార్లమెంటులో చర్చ జరగకుండా స్పీకర్ అడ్డుకోవడం నిజంగా దురదృష్టకరం. ఇది పార్లమెంటు చరిత్రలోనే అతిపెద్ద మురికిమూత గా విపక్షాలు, అంతర్జాతీయ మీడియా వర్ణించింది.

అలాగే లోక్ సభలోని బలహీన వర్గాల పట్ల స్పీకర్ ప్రవర్తన కూడా తీవ్రంగా ప్రశ్నార్థకం. కాంగ్రెస్ మహిళా ఎంపీలపై బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే నిరాధార ఆరోపణలు చేసినప్పటికీ, ఆయనపై ఎలాంటి క్రమశిక్షణా చర్యలు తీసుకోవడానికి స్పీకర్ నిరాకరించారు. మరోవైపు సభలో నిరసన వ్యక్తం చేసిన ఎనిమిది మంది ప్రతిపక్ష సభ్యులపై మాత్రం సామూహిక సస్పెన్షన్ వేటు వేయడంలో స్పీకర్ ఎలాంటి జంకూ చూపించలేదు . ఈ ద్వంద్వ ప్రవర్తన స్పీకర్ నిష్పాక్షికతపై పూర్తి ప్రశ్నార్థకాన్ని సృష్టించింది. కేవలం అధికార పక్షానికి నచ్చినట్లు వ్యవహరించే స్పీకర్ సభలో ఉండటం వల్ల ప్రతిపక్షాల హక్కులు హరించబడుతున్నాయని, నూతన పార్లమెంట్ భవనం లోనే ప్రజాస్వామ్యంలో శ్మశానంలా మారిందని విపక్ష నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.

ఆర్థిక పతనం మాట కూడా ఇక్కడ ప్రస్తావించాలి. రూపాయి విలువ డాలర్ ముందు 93 పైసలకు పడిపోవడం, నిరుద్యోగం విపరీతంగా పెరగడం, జీఎస్టీ వసూళ్లు పతనమవడం, ఎగుమతులు భారీగా తగ్గి దిగుమతులు పెరగడం వంటి క్లిష్ట సమస్యలపై పార్లమెంటులో చర్చ జరగాలి. కానీ స్పీకర్ సైంధవుడిగా మారి ప్రతిపక్ష సభ్యులను అడ్డుకోవడం, వారిని సభ నుంచి మూకుమ్మడిగా బయటకు పంపించడం, చివరికి ముఖ్యమైన బిల్లులు అనేకం చర్చ లేకుండా పాస్ చేయించడం పార్లమెంటు ఉనికికే అవమానం .

మొత్తంమీద, స్పీకర్ ఓంబిర్లా ప్రస్తుత పనితీరు ప్రజాస్వామ్య విలువలకు, పార్లమెంటరీ సంప్రదాయాలకు తీవ్రమైన అవమానంగా మారింది. ఆయన సభకు స్పీకర్ గా కాకుండా బీజేపీ సభ్యుడిగానే వ్యవహరిస్తున్నారనే విమర్శ నిజమనిపిస్తోంది. నిష్పక్షపాతం, తటస్థత అనే స్పీకర్ పదవి లక్షణాలు ఆయన పదవీకాలంలో పూర్తిగా నశించాయి. ఇది కేవలం ఒక స్పీకర్ వైఫల్యం మాత్రమే కాదు; భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై వేయబడిన బలమైన ప్రశ్న. ఈ స్థితి కొనసాగితే, భారత పార్లమెంటు ప్రజల సమస్యలు చర్చించే వేదికగా మిగలదు, అధికార పార్టీ అనుమతితో మాత్రమే పనిచేసే ఒక అప్రతిష్ట కార్యాలయంగా మారిపోతుంది.



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496.

# సమాజంలో..విలువల నిలువలు తగ్గుతున్నాయా!



ఆధునిక సమాజంలో స్వార్థం,ఆధిపత్యం పెరుగుతున్న ధోరణి..మనిషి ఈ సమాజానికి కేంద్రబిందువు. సమాజం అనే నిర్మాణం మనుషుల సంబంధాలు, నైతిక విలువలు, పరస్పర గౌరవం, బాధ్యతలపై నిలబడి ఉంటుంది. కానీ నేటి పరిస్థితులను గమనిస్తే, మనిషిని స్వార్థం, అధికారం, అవినీతి, ఆధిపత్యం వంటి దుష్ప్రవర్తనలు క్యాన్సర్‌లా పట్టిపీడిస్తున్నాయి. వ్యక్తిగత ప్రయోజనాల కోసం సామూహిక ప్రయోజనాలను త్యజించే ధోరణి పెరుగుతుండటం సమాజ భవిష్యత్తుపై ఆందోళన కలిగిస్తోంది.ప్రపంచ స్థాయిలోనే ఆధిపత్య పోరాటాలు, యుద్ధాలు, రాజకీయ ద్వేషాలు విస్తరిస్తున్నాయి. ఒక దేశం మరొక దేశంపై ఆధిపత్యం సాధించాలనే ఆశతో జరిగే ఘర్షణలు లక్షలాది ప్రాణాలను బలి తీసుకుంటున్నాయి. అధికార సామ్రాజ్య కాంక్ష చివరికి స్మశానవాటికలకే దారి తీస్తుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రపంచంలోనూ, దేశంలోనూ, రాష్ట్రాల్లోనూ అశాంతి వాతావరణంలో జీవనం ఎంతకాలం కొనసాగుతుంది? మానవీయత లేని పాలనను సమాజం నిజంగా కోరుకుంటుందా అనే విషయంపై ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉంది.

మనిషి ఎంతగా దిగజారాడంటే, తాను సృష్టించలేని సహజ సంపదలను కూడా నిర్దాక్షిణ్యంగా ధ్వంసం చేస్తున్నాడు. ప్రకృతి ఇచ్చిన వనరులను సంరక్షించాల్సిన బాధ్యత మనిషిపైనే ఉన్నప్పటికీ, అభివృద్ధి పేరిట అడవులు నరికివేత, నదుల కాలుష్యం, భూమి దోపిడీ వంటి చర్యలు కొనసాగుతున్నాయి. ఇది నిజంగా అభివృద్ధి నమూనా అనుకోవాలా? మనిషి కూర్చున్న కొమ్మనే తానే నరుకుతున్నట్లుగా ఈ ధోరణి కనిపిస్తోంది.

### కుటుంబ బంధాలు-మానవ సంబంధాల సంక్షోభం

మనిషి సంఘ జీవి అన్న భావనను మరచిపోయి, తానే సర్వస్వమనే అహంకారంతో విర్రవీగుతున్న పరిస్థితి కనిపిస్తోంది. దీనివల్ల కుటుంబ బంధాలు, మానవ సంబంధాలు కూడా దెబ్బతింటున్నాయి. డబ్బు కోసం, ఆస్తి కోసం, బీమా డబ్బుల కోసం కూడా ప్రాణాలను తీసే అమానవీయ ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. తన్ను కన్న తల్లిదండ్రులను, తాను కన్న పిల్లలను, భార్యను, భర్తను, అన్నదమ్ములను హత్య చేసే ఘటనలు వెలుగులోకి రావడం సమాజాన్ని కలవరపెడుతోంది. ఒకప్పుడు విలువలతో నిలిచిన భారతీయ కుటుంబ వ్యవస్థలో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోవడం బాధాకరం.మానవ సంబంధాలలో చాలా సమస్యలకు మూలం అపార్థాలే. "వినేది సగం, అర్థం చేసుకునేది పావువంతు, ఆలోచించేది సున్నా – కానీ స్పందన మాత్రం రెండువందల శాతం" అనే పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి సందర్భాల్లో అనుబంధాలు ఎలా నిలుస్తాయి? సహనం, పరస్పర గౌరవం, సంభాషణ అనే విలువలు తగ్గిపోవడం వల్లే ఈ విభేదాలు పెరుగుతున్నాయి.

ఇక సమాజంలో మరో బాధాకర అంశం పరువు హత్యలు. ప్రేమించిన యువజంటలను కులం, మతం పేరుతో అడ్డుకోవడం, వారి ప్రాణాలపై దాడులు జరగడం అమానవీయ చర్య. నిజమైన ప్రేమను అర్థం చేసుకునే పరిణతి సమాజంలో పెరగాలి. కుటుంబాలు కూడా సహనం, అవగాహనతో వ్యవహరించాలి.

### రాజకీయాలు, పాలన, మీడియా బాధ్యత

పాలన సౌలభ్యం కోసం ప్రజలు ఇచ్చే ఓటుతో ఏర్పడిన పార్లమెంట్, రాష్ట్ర చట్టసభలు ప్రజాసమస్యల పరిష్కారానికి వేదిక కావాలి. కానీ అక్కడ కూడా పాలక––ప్రతిపక్ష నాయకులు పరస్పరం అనైతికంగా తిట్టుకుంటూ, రాజకీయ వైరం పెంచుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రజల సమస్యలపై గంభీరమైన చర్చలు జరగాల్సిన చోట రాజకీయ ఆరోపణలు, విమర్శలు మాత్రమే వినిపిస్తుంటాయి.

మరోవైపు కార్పొరేట్ సంస్థల ఆదాయాలు,కొందరు రాజకీయ నాయకుల సంపదలు భారీగా పెరుగుతుంటే, సాధారణ ప్రజల జీవితం మాత్రం కష్టసాధ్యంగా మారుతోంది. దేశం, రాష్ట్రాలు అప్పుల భారంతో కుంగిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో సమాజంలో నైతిక విలువలుతగ్గిపోవడం సహజమే.ప్రజాస్వామ్యంలో మీడియాను నాలుగో స్థంభంగా పరిగణిస్తారు. పాలకులను ప్రశ్నించడం, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడం మీడియా బాధ్యత. కానీ కొన్నిసార్లు మీడియా స్వేచ్ఛ కూడా ఒత్తిళ్లకు లోనై నిజాలను చెప్పడంలో వెనుకబడుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల గొంతును వినిపించాలి, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడతూ, పాలకుల వైఫల్యాలను ఎత్తిచూపడం ప్రజాస్వామ్యానికి మంచిది.ప్రజల్లో కులం, మతం పేరుతో విభేదాలు రెచ్చగొట్టడం కూడా రాజకీయాల్లో సాధారణంగా మారింది. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ప్రజలను విడదీసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రజలను ఏకం చేయాల్సిన రాజకీయాలు విభజన వైపు నడుస్తున్నాయి.

### విద్య, యువశక్తి, సంస్కృతి - సమాజ భవిష్యత్తు

మన దేశ పాలన వ్యవస్థలో చట్టసభ, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయవ్యవస్థ, పత్రికా స్వేచ్ఛ అనే నాలుగు ప్రధాన స్థంభాలు ఉన్నాయి. ఈ వ్యవస్థలు నైతిక విలువలను కాపాడుతూ తమ బాధ్యతలను నిజాయితీగా నిర్వహించినప్పుడే సమాజంలో న్యాయం, సమానత్వం, శాంతి నిలుస్తాయి. కానీ ఈ వ్యవస్థల్లో అవినీతి, స్వార్థం పెరిగితే ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడుతుంది. సమాజంపై ప్రభావం చూపే మరో ముఖ్య రంగం సినిమా పరిశ్రమ, బుల్లితెర. వినోదంతో పాటు సామాజిక బాధ్యతను కూడా ఈ రంగాలు గుర్తించాలి. సమాజంలో మంచి విలువలను పెంపొందించే కంటెంట్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి.భారతదేశం యువ జనాభా అధికంగా ఉన్న దేశం. యువశక్తి సరైన దిశలో నడిస్తే దేశ అభివృద్ధికి అది గొప్ప బలం. కానీ నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ అవకాశాలు, ఉపాధి అవకాశాలు సరిపడా కల్పించలేకపోతే యువత నిరుత్సాహానికి గురవుతుంది. యువశక్తిని సృజనాత్మక దిశగా మలచడం ప్రభుత్వాల ముఖ్య బాధ్యత.

సమాజ నిర్మాణం తరగతి గదిలో ప్రారంభమవుతుందని అంటారు. గురువు–శిష్య సంబంధం ఒకప్పుడు అత్యంత పవిత్రమైనది. కానీ నేడు ఆ బంధంలో కూడా విభేదాలు కనిపిస్తున్నాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు పరస్పరం గౌరవం కోల్పోతున్న సందర్భాలు కనిపిస్తున్నాయి. కొన్నిసార్లు విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టడానికి మందలించిన గురువులను తల్లిదండ్రులే విద్యార్థుల ముందే అవమానించడం కూడా జరుగుతోంది. ఇది విద్యా వ్యవస్థకు మంచిది కాదు. ఈ పరిస్థితులన్నింటినీ చూస్తే సమాజం ఎటువైపు వెళ్తోంది అనే ప్రశ్న కలుగుతుంది. మనిషితనం క్రమంగా కనుమరుగవుతున్నట్లుగా అనిపిస్తోంది. పాలకులు, పాలితులు తమ హక్కులు–బాధ్యతలను రెండు కళ్లుగా భావించి సమాజంలో నైతిక విలువలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉంది. పరస్పర గౌరవం, సహనం, నిజాయితీ, మానవీయ భావాలు మళ్లీ బలపడితేనే సమాజం సుస్థిరంగా ముందుకు సాగుతుంది. అప్పుడు మాత్రమే మనిషి నిజమైన మనిషిగా మారగలడు.



మేకిరి దామోదర్
సామాజిక విశ్లేషకులు
వరంగల్ 9573666650

# మార్చి 16న జరిగే ధర్నాను విజయవంతం చేయండి

**వీపనగండ్ల, మార్చి 11 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రంలోని ఉపాధి హామీ కూలీల సమస్యలను తెలుసుకోవడానికి సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి డి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ మండల నాయకులు గ్రామ నాయకులతో కలిసి ఉపాధి హామీ కూలీల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ కూలీల చట్టాలలో సంస్కరణల పేరుతో ఉపాధి హామీ కూలీలకు నష్టం వాటిల్ల విధంగా చట్టాలను అమలుపరుస్తుందని అన్నారు. నూతన ఉపాధి హామీ చట్టమైన పోరాటం చేస్తామని అన్నారు. ఉపాధి హామీ కూలీల నూతన చట్టం రద్దు చేసినందుకు పోరాటం నిర్వహిస్తామని అందులో భాగంగా ఈ నెల 16వ తేదీన తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు ఉపాధి హామీ కూలీలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. 2004లో కమ్యూనిస్టుల బలం 64 ఎంపీలు ఉండటం వల్ల యూపీఏ 1 ప్రభుత్వానికి కమ్యూనిస్టుల మద్దతు ఇవ్వడం వల్ల వచ్చిందే 2005 జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్ట మనీ



వివరించారు. దానివల్ల ఉపాధి హామీ పనికి కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు,రాష్ట్ర ప్రభుత్వం 10% నిధులు భరించేవి కానీ 2025 డిసెంబర్ 18న కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడం జరిగింది. మహాత్మా గాంధీని చంపిన నా తూ రామ్ గాడ్సే పేరును పేర్కొంటూ విబిజి రాంజీ చట్టం తెచ్చారు. కానీ నిధులు తగ్గించారు అని విమర్శించారు. ఈ చట్టం వల్ల రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు ఖర్చు చేశాక,కేంద్రం 60 శాతం నిధులు కేటాయిస్తామని ఈ చట్టంలో రూపొందించారు. ఏప్రిల్ ఒకటి నుండి 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తేనే ఉపాధి హామీ పని ఉండే పరిస్థితి ఉంది లేదంటే ఉపాధి హామీ రద్దయే ప్రమాదం ఉన్నదని వివరించారు. విబి జిరాంజీ పథకాన్ని రద్దు చేయాలని ఎంజిఎన్ఆర్ఈజీఏ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారెంటీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు రోజురోజుకు పెరుగుతున్నాయని,ప్రజా వనరులను ప్రైవేటీకరణ చేయడం ఆపాలని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని అన్నారు. రైతులకు పండించిన పంటకు కనీస మద్దతు ధరకు చట్టం చేయాలని, దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీలపై దాడులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాలలో సిపిఎం మండల నాయకులు మాజీ ఉప సర్పంచ్ సిహెచ్ వెంకటయ్య,నక్క ఈశ్వర్, వెంకటేశ్వర్ గౌడ్,వెంకన్న గౌడ్,రామకృష్ణ,నవీన్, రాముడు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించాలి



**తాండూరు, మార్చి 11 (జనంసాక్షి) :** జిల్లా కలెక్టర్ దీపక్ తివారిని మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్‌రెడ్డి సన్మానించారు. బుధవారం తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసేందుకు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి వచ్చారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్‌కు మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్‌రెడ్డి స్వాగతం పలికారు. కలెక్టర్‌ను శాలువాతో సత్కరించి మొక్కను అందజేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ దీపక్ తివారితో కలిసి చైర్ పర్సన్ ఆసుపత్రిలో జరిగిన తనిఖీలలో పాల్గొన్నారు. జిల్లా ఆసుపత్రిలో కావాల్సిన సదుపాయాలు, సేవలపై చైర్ పర్సన్ కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, కమిషనర్ మధుసూదన్ రెడ్డిలు ,అసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ముదిరాజుల ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం



**షాబాద్, మార్చి 11 (జనం సాక్షి) :** అధిక జనాభా కలిగిన ముదిరాజులు ఏకమై మన ఆత్మ గౌరవాన్ని కాపాడుకుందాం అని రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బైరమోని మల్లేష్ ముదిరాజ్ అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం యువత ఉపాధ్యక్షులు గా చేవెళ్ల సుభాష్ చంద్రబోస్ ముదిరాజ్ ను, జిల్లా యువత అధ్యక్షులు నారాయణపురం మహేందర్ ముదిరాజ్ తో కలిసి సంఘం అధ్యక్షులు బైరమోని మల్లేష్ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముదిరాజ్ యువత అన్ని రంగాల్లో రాణించాలని, ముఖ్యంగా రాజకీయాల్లో ముందుండే దిశగా నిలిచి ముందుకు సాగాలని అన్నారు. యువత ఉపాధ్యక్షులు చేవెళ్ల సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ... ముదిరాజ్ యువత అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాబాద్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నానాజీపురం లింగం ముదిరాజ్, జనరల్ సెక్రెటరీ పాలమాకుల మాసయ్య ముదిరాజ్, కూర వెంకటయ్య ముదిరాజ్, కొమరబండ శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి ఆలయ చైర్మన్ చేవెళ్ల వెంకటయ్య ముదిరాజ్, బండ్లగూడ జాగిర్ ముదిరాజ్ సంఘం జనరల్ సెక్రెటరీ బుచ్చయ్య ముదిరాజ్, గంధం గౌరీశ్వర్ ముదిరాజ్, ముదెం గూడెం సర్పంచ్ పర్వేద నర్సింలు ముదిరాజ్, గంధం శ్రీశైలం ముదిరాజ్, సిద్ధాంతి కృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటల్లో దొంగతనం కేసులు చేదించిన చేర్యాల పోలీసులు




**చేర్యాల, మార్చి 11 (జనంసాక్షి) :** 24 గంటల్లో దొంగతనం కేసులు చేదించిన చేర్యాల,కొమురవెల్లి పోలీసులను చేర్యాల సీఐ బానోతు రమేష్ నాయక్ అభినందించారు. బుధవారం సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. మంగళవారం రోజు పట్టణంలోని గాంధీ సెంటర్ వద్ద భాస్కర్ మొబైల్ షాప్ లో దొంగతనం జరుగగా చేర్యాల ఎస్ఐ అపూర్వ రెడ్డి కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. బుధవారం 11వ తేదీన ఉదయం 9:30 గంటలకు కొమరవెల్లి ఎస్ఐ టి. మహేష్ పెట్రోలింగ్ చేస్తుండగా కొమరవెల్లి బస్టాండ్ వద్ద ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో అతని విచారించగా అతని పేరు పోతుల శివ కుమార్ అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చెందిన వ్యక్తి చేర్యాలలోని మొబైల్ షాప్ లో దొంగతనం చేసినట్లు ఒప్పుకోవడంతో అతని వద్దనుండి షాప్ లో దొంగిలించబడిన మూడు మొబైల్స్ ను స్వాధీన పరుచుకున్నారు. ఈ కేసులో దొంగను పట్టుకోవడంలో కొమురవెల్లి ఎస్సై మహేష్, చేర్యాల ఎస్సై అపూర్వరెడ్డి, కొమరవెల్లి పోలీసు కానిస్టేబుల్ అశోక్, చింటూ లు ప్రతిభ కనబరిచారని చేర్యాల సీఐ రమేష్ తెలిపారు.

# బీరప్పగడ్డ డివిజన్‌లో సీసీ రోడ్ల అభివృద్ధికి శ్రీకారం

- **28 లక్షల పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన**

**ఉప్పల్, మార్చి 11 (జనం సాక్షి) :** బీరప్ప గడ్డ డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. డివిజన్ పరిధిలోని శ్రీ రాఘవేందర్ నగర్ కాలనీ మరియు రాఘవేందర్ నగర్ ఈస్ట్ కళ్యాణపురి కాలనీలలో ?28 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన బీరప్ప గడ్డ డివిజన్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఇంకా చేయాల్సిన పనులను కూడా దశలవారీగా పూర్తి చేస్తూ డివిజన్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఎక్కడా మట్టి రోడ్లు



లేకుండా అన్ని రోడ్లను సీసీ రోడ్లుగా మారుస్తామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి ఇప్పటివరకు సుమారు 126 కోట్ల నిధులు ఖర్చు చేశామని తెలిపారు. అందులో సుమారు 90 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను కూడా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో త్వరలోనే పూర్తి చేస్తామని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, బన్నాల నారాయణరెడ్డి, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ గౌడ్, మాస శేఖర్, ఎండి షఫీ, ఎండి హనీఫ్, ఎండి గౌస్, శ్యామ్, జిల్లెల్ల ప్రవీణ్, బాలు, మార్కా శీను, రాఘవేందర్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మోహన్ రెడ్డి, కార్యదర్శి ప్రొఫెసర్ రాములు, అజయ్, ముకుందరావు, డాక్టర్ గావాలి, రాజేంద్ర ప్రసాద్, గోపి, జానకి, శారద, సుదేశ్ సింగ్, రంజిత్, అశోక్, శ్రీనివాసరావు, గంగాధర్ గౌడ్, సుధాకర్ రెడ్డి, సందీప్, మురళీకృష్ణ, కిరణ్, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి శూన్యం

- **మాజీ మంత్రి హరీష్ రావు**

**రామచంద్రాపురం, మార్చి 11 (జనం సాక్షి) :** గత రెండేళ్లలో పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి నిధులు కేటాయించలేదని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విమర్శించారు. ఇప్పటిదాకా ఒక లెక్క అయితే, ఇకపై మరో లెక్క ఉంటుందని ఆయన హెచ్చరించారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు కెసిఆర్ డబుల్ బెడ్‌రూమ్ ఫేజ్-2 కాలనీలో పిల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ లలితా సోమిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం మతపెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను సాకారం చేసిన ప్రత్యక్ష దైవం మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు (కెసిఆర్) అని పేర్కొన్నారు. అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో కూడా నిరుపేదలకు ఆధునిక సౌకర్యాలతో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి అందించడం కెసిఆర్ ప్రభుత్వానికి సాధ్యమైందని గుర్తుచేశారు. కెసిఆర్ నాయకత్వంలో



ప్రారంభించిన అభివృద్ధి పనులు తప్ప గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో కొత్తగా చేసిన పనులు ఏవీ లేవని విమర్శించారు. పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.475 కోట్ల నిధులు కేటాయించగా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని రద్దు చేసిందని ఆరోపించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివాసం ఉండడం లేదనే కారణాలతో పట్టాలను రద్దు చేస్తే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. లబ్ధిదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను విక్రయించవద్దని విజ్ఞప్తి చేశారు. ఇళ్ల సముదాయాల్లో మతపరమైన ప్రార్థనా స్థలాల నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ పేదల పక్షాన అండగా నిలుస్తుందని, నివాసితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

## పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి



**అమీన్పూర్, మార్చి 11 (జనం సాక్షి) :** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి నాయిని లలిత డిమాండ్ చేశారు. బుధవారం బీరంగూడ కమిటీ ఆధ్వర్యంలో గ్యాస్ ధరలు తగ్గించాలని ప్లే కార్డ్స్ పట్టుకొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాన్యులపై భారం పడే విధంగా కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచడం దుర్మార్గమన్నారు. నిత్యవసర సరుకుల ధరలు పెరగడంతో రమేష కొనుగోలు చేయలేక పస్తులు ఉంటున్న క్రమంలో గ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆవేదన చెందారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల మీద భారాలు వేయడం తప్ప ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దాడులపై మౌనం వహించడం సరైంది కాదన్నారు. అమెరికాపై ఉన్న కోపంతో ఇరాన్ మన దేశానికి చమురు ఉత్పత్తులు రాకుండా అడ్డుకుంటుందని అన్నారు. అమెరిక యుద్ధం వల్ల మన దేశ ప్రజలు కూడా భారాలు మోయాల్సి వస్తుందని అన్నారు. మోడీ ప్రభుత్వం ప్రజా అవసరాలను, మన దేశ అవసరాలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. యుద్ధం పేరుతో సామాన్య ప్రజలపై భారం వేయడం సరైనది కాదన్నారు. వెంటనే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించి సామాన్య ప్రజలకు ఉపశమనం కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మల్లేశ్వరి, పద్మావతి, మహిళలు శివ, పార్వతి, సుజాత, లక్ష్మి, సరస్వతి, మాధురి, సుకన్య మహిళలు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే మెరుగైన వాతావరణం

**తాండూరు, మార్చి 11 (జనంసాక్షి) :** పరిసరాల పరిశుభ్రతతోనే మేరుగైన వాతావరణం లబిస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమం బుధవారం కొనసాగింది. ఇందులో భాగంగా చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, కమీషనర్ మధుసూదన్ రెడ్డిలు పట్టణంలో పర్యటించారు. పాత



మున్సిపల్ కార్యాలయం, జిల్లా ఆసుపత్రి పరిసర ప్రాంతాలు, రైల్వే స్టేషన్ రోడ్డు, డీఎస్పీ కార్యాలయం తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఆయా ప్రాంతాలలో పారిశుధ్య పనులను పరిశీలించారు. మున్సిపల్ నుంచి ప్రతి రోజూ పారిశుధ్య పనులు చేపట్టేలా చూడాలని కమీషనర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగారం మల్లేశం, మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, టీపీబీఓలు, ఎన్వీరాల్ మెంట్ ఇంజనీర్, మెప్మా అధికారులు, శానిటరీ ఇనుస్పెక్టర్లు, వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# జనాభానే అన్నింటికీ ప్రామాణికం

- **అదనపు కలెక్టర్ ఫణీందర్ రెడ్డి**

**నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 11 (జనం సాక్షి) :** జనాభా అన్నింటికీ ప్రామా ణికం అని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఫణిం దర్ రెడ్డి అన్నారు. బుధవా రం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో 202 7 జనగణన పై ఏర్పాటు చేసి న 3 రోజుల శిక్షణ కార్యక్రమా న్ని అదనపు కలెక్టర్ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఒక దేశానికి జనగణన అతి ముఖ్యమని, ముఖ్యంగా దేశ అభివృద్ధి జనాభా పైనే ఆధా రపడి ఉంటుందని అన్నారు. ప్రజలకు అవసరమైన పథ కాల రూపకల్పనలో, అలాగే ఇతర అంశాలలో జనాభా కీలక పాత్ర వహిస్తుందని అన్నారు. అన్నింటికీ ప్రామా ణికం జనాభానే అని, ఆప్రాం త జనాభాను బట్టి నిధుల కేటాయింపు, అభివృద్ధి ఆధారపడి ఉంటుందని అన్నారు. అందువల్ల జన గణను అందరూ సీరియస్ గా తీసుకోవాలని అదనపు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత మొదటి సారిగా జన గణన చేపట్టడం జరుగుతున్నదని, జనగణన కోసం ప్రభుత్వం జారీ చేసిన నియమ నిబంధనలు, హ్యాం డ్ బుక్స్ అన్నిటిని జాగ్రత్తగా చదువుకోవాలని చెప్పారు. జనగణన రెండు విభాగా లుగా నిర్వహించడం జరుగు తుందని,కుటుంబాలు,మనుషుల లెక్కలు సేకరించడం జరుగుతుందన్నారు. 2027 జన గణనలో



భాగంగా డిజిటల్ పద్ధతిలో జనగణన నిర్వహించడం జరుగుతుందని, సరైన సమా చారంతో జనగణన చేప ట్టాలని ఆయన కోరారు. ఎన్నికల మాదిరిగానే జనగ ణనను నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. జనగణనకు గాను అవస రమైన టెక్నికల్ అసిస్టెంట్లు, సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లను నియమించాలని, చురు కైన వ్యక్తులను నియమించా లని ఆయన ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను మాట్లాడుతూ తహసిల్దార్లు,మున్సిపల్ కమిషనర్లు చార్జ్ ఆఫీసర్లుగా ఉన్నందున సరైన వ్యక్తులను సూపర్ వైజర్లుగా నియమిం చాలని, ఆరుగురు ఎన్యూమ రేటర్లకు ఒక సూపర్ వైజర్ ను నియమించాలని, మార్చి 31 నాటికి వీరిని నియామ కం పూర్తిచేయాలని,అలాగే ఈ నెల 12లోగా టెక్నికల్ అసిస్టెంట్లను నియమించా లని, టెక్నికల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి 600 నుండి 700 జనాభాకు ఒక ఏన్యూమరేటర్‌ను నియమించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. రాష్ట్ర సెన్సెస్ డైరెక్టర్ కార్యాలయ జాయిం ట్ డైరెక్టర్ బి.లాజర్ మాట్లా డుతూ జన గణనలో సూపర్ వైజర్ తో పాటు,ఎన్యూమ రేటర్లు, చార్జ్ ఆఫీసర్ల పాత్ర కీలకమని అన్నారు. జనగణ నను ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వహించేందుకు ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని, 2011లో నిర్వ హించిన జనగణన 16 సంవ త్సరాల తర్వాత తిరిగి ఇప్పు డు నిర్వహించడం జరుగు తున్నదని, ఈ విడత యాప్ లో ఎన్యుమరషన్ చేయడం జరుగుతుందని, సూపర్ వైజర్లు కూడా ఆన్ లైన్ లోనే వీటిని సరి చూసుకోవచ్చు అని, పోర్టల్ లో డీటెయిల్స్ అన్ని నమోదు చేయవలసి ఉంటుందని తెలిపారు. జన గణన డేటా కరెక్ట్ గా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సీపీఓ కాఘవాహన్, డిఆర్డిఓ మొగులప్ప, డిఇఓ గోవింద రాజులు, డిపివో సుధాకర్ రెడ్డి, డిప్యూటీ సీపివో శ్రీదేవి, ఎస్ వో సుల్తాన్, విజయ్ కుమార్, మున్సిపల్ కమిష నర్లు, తహాసిల్దార్లు, ఎంపీడీ వోలు, సీఈవో కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, తదిత రులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారామే ధ్యేయం



**బొంరాస్‌పేట, మార్చి 11 (జనం సాక్షి) :** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి,రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యుడు నర్సింలు గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మెట్లకుంట,బొంరాస్ పేట,తుంకిమెట్ల,నాందార్ పూర్ గ్రామాలలో కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డితో కలిసి పర్యటించారు. బొంరాస్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయా గ్రామాల సర్పంచులు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కాడ అధికారిని కోరగా అందుకు సంబంధించిన నివేదికలను తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సురేందర్ రెడ్డి,ఎంపీడీవో వెంకన్ గౌడ్, ఎంపీవో రవి నాయక్,ఎంఈఓ హరిలాల్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్,మాజీ పిఎసిఎస్ చైర్మన్ జయకృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్ర రెడ్డి,మల్లికార్జున్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్,ఆయా గ్రామాల సర్పంచులు వీరేశలింగం, ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
12 మార్చి 2026

# పార్టీ కోసం పనిచేసే వారందరికీ పదవులు తప్పనిసరి

**వనపర్తి బ్యూరో, మార్చి 11 (జనం సాక్షి) :** పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ పదవి బాధ్యతలో ఉంటారని ఎవరు ఎలాంటి నిరుత్సాహానికి గురి కాకూడదని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా అధ్యక్షులు శివసేనరెడ్డి , ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి లు పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ మండల కమిటీల ఏర్పాటుతో భాగంగా బుధవారం రేవల్లి, ఏదుల గోపాల్పేట్ మండలాలలో నిర్వహించిన కమిటీ ఎన్నిక కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ అధికారుల్లోకి వచ్చాక పునపర్తి నియోజకవర్గానికి రెండు నూతన వ్యవసాయ మార్కెట్ యార్డులను మంజూరు చేసిందని, అదేవిధంగా 7 సింగిల్ విండో సంఘాలను సైతం మంజూరు చేసిందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గతెలిపారు. రానున్న రోజుల్లో గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ గారితో పాటు అధిష్టానం ప్రత్యేక దృష్టి సారించిందని ఈ సందర్భంగా నూతన మండల కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పదవుల్లో గ్రామ అధ్యక్షుడి పదవికి అధిక ప్రాముఖ్యత ఉంటుందని గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు బూత్ అధ్యక్షులను ఫలితం నూతనంగా నియమిస్తున్నట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అండా నా



ఉంటూ జెండా మోసిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ పదవులు తప్పకుండా దక్కుతాయని, కొందరికి పార్టీ పదవులు దక్కితే మరికొందరికి నామినేటెడ్ పదవులు మరికొందరికి సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి ఉపసర్పంచ్ సింగిల్ విండో లాంటి వాటిలలో తప్పకుండా సముచిత స్థానం కల్పించనున్నట్లు వారు చెప్పారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇండ్లు ఉచిత కరెంటు రేషన్ బియ్యం రేషన్ కార్డులు ఆర్టీసీలు ఉచిత ప్రయాణం మహిళల సంఘాల భాగస్వామ్యంతో ఆర్టిసి బస్సులు కొనుగోలు, వడ్డీ లేని రుణాలు లాంటి అనేక పథకాలు చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు మనం వెనకబడి పోతున్నామని అందుకు తావివ్వకుండా ప్రతిపక్షాల విమర్శలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని వారు సూచించారు. ఏదుల గ్రామంలో రిజర్వాయర్ నిర్మించారు తప్ప రిజర్వాయర్ నుంచి వనపర్తి నియోజకవర్గంలోని సాగుభూములకు చుక్క నీరు రాకపోవడం దురదృష్టకరమని వారన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో , ఎంపీ ఎన్నికల్లో, సర్పంచ్ ఎన్నికల్లో, కౌన్సిలర్ల , ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేసిందని రానున్న రోజుల్లో సైతం ప్రతిపక్షాలు చేసే ప్రతి పనిని తిప్పికొడుతూ కాంగ్రెస్ పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని వారు సూచించారు. నూతనంగా ఏర్పాటైన ఏదుల మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడి నియామకం కోసం ఆశావాకుల నుంచి వారు పేర్లను సేకరించారు. త్వరలోనే మండల కమిటీ ని ప్రకటించనున్నట్లు వార్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వైశాల్ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ జర్నల్ సెక్రెటరీ నందిమల్ల యాదయ్య, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు కోట్ల రవి, ఖిల్లా ఘణపురం మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి, రేవల్లి మండల అధ్యక్షుడు పర్వతాలు, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, చీర్ల జనార్ధన్, న్యాయవాది తిరుపతయ్య, మాజీ జెడ్పిటిసి రాజేందర్ రెడ్డి, గోపాల్పేట మండల యూత్ అధ్యక్షులు యాదగిరి. సుఖేందర్ రెడ్డి, గోపాల్పేట మండల ఎన్ ఎస్ యు ఐ నాయకులు జానకి రాములు, ఆయా గ్రామాల్లో సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



**వెల్దండ, మార్చి 11 (జనంసాక్షి) :** విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని, వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను, మరియు ఎస్టీ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రిన్సిపల్ వద్దంటూ రోడ్డెక్కి ఆందోళన చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆ పాఠశాలను పరిశీలించారు. ఉపాధ్యాయులతో, విద్యార్థులతో వేరువేరుగా సమావేశాలు నిర్వహించి వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, వారి ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. అనంతరం బ్రహ్మంగారి దేవాలయం వెనకాల ఉన్న ఎస్టీ బాలికల వసతి గృహాన్ని సందర్శించి వంటశాలలో ఆహార పదార్థాల క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతతో ఉన్నాయో లేవోనని విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం విషయంలో నిబంధనలు పాటించకపోతే శాఖా పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు ఆర్డిఓ జనార్దన్ రెడ్డి, తహసిల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీడీఓ కృష్ణయ్య, ఎంఈఓ చంద్రుడు,సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, పంచాయతీ కార్యదర్శి గిరి గౌడ్, స్వర్ణ రత్నం,వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లెక్చరర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

- రత్నపురి కళాశాల వద్ద ఆందోళన పరిస్థితి ఉద్రిక్తం



**హత్నూర, మార్చి 11 (జనం సాక్షి) :** విచక్షణ రహితంగా విద్యార్థులను చితకబాదిన లెక్చరర్ శివారెడ్డి తీరుపై బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చర్మం చిట్లిపోయి రక్తం చిందేలా అమానవీయంగా విద్యార్థులపై దాడి చేసిన లెక్చరర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రత్నపురి కళాశాల వద్దకు బుధవారం భారీ సంఖ్యలో చేరుకుని ఆందోళనకు దిగారు.సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం తుర్కల ఖానాపూర్ గ్రామ శివారులో గల రత్నపురి విద్యా సంస్థలో డిప్లొమా చదువుతున్న విద్యార్థులు హోమ్ వర్క్ చేయలేదన్న కోపంతో లెక్చరర్ శివారెడ్డి విచక్షణ రహితంగా విద్యార్థులను కొట్టిన విషయం తెలిసిందే.ఈ విషయమై బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు,ఎబివిపి,ఎన్ఎస్ యుఐ విద్యార్థి సంఘాల నాయకులు,సిఐటియు నాయకులు సంఖ్యలో కళాశాల వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకుని ఆందోళనకు దిగారు.పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు ఘటనా స్థలానికి భారీగా చేరుకున్నారు.జిన్నారం సీఐ రమణారెడ్డి,ఎస్ఐ శ్రీధర్ రెడ్డిలు రంగంలోకి దిగి పరిస్థితిని సమీక్షించారు.సంస్థ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి ఆందోళనకారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.విద్యార్థులపై దాడి చేసిన లెక్చరర్ పై కేసు నమోదు చేసి చట్ట రిత్యా చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

### లెక్చరర్ శివారెడ్డిని సస్పెండ్ చేస్తాం

విద్యార్థులపై పాశవికంగా దాడి చేసి గాయపరిచిన లెక్చరర్ శివారెడ్డి ని వెంటనే విధుల్లో నుంచి తొలగిస్తామని రత్నపురి విద్యా సంస్థల డైరెక్టర్ డాట్ల హామీ ఇచ్చారు.ఇక మీదట ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా చూస్తామన్నారు.

## కష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలు



**మెదక్, మార్చి 11 (జనం సాక్షి) :** కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ జె వివేక్ వర్ధన్ అన్నారు. హవేలీ ఘనపూర్ మండల పరిధి లో పి ఎం శ్రీ జెడ్పి ఉన్నత పాఠశాల కూచన్ పల్లి లో పదవ తరగతి విద్యార్థులకు బుధవారం ప్రేరణాత్మక తరగతులు నిర్వహించారు. డాక్టర్. వివేక్ వర్ధన్ మాట్లాడుతూ శనివారం నుండి ప్రారంభం అవుతున్న 10వ తరగతి విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి, లేకుండా. పాసిటివ్ దృక్పథం తో ఆలోచన తో ముందుకు వెళ్లాలని పరీక్ష హాల్లో ప్రశ్న పత్రాన్ని జాగ్రత్తగా చదివి , ప్రెజెంటేషన్. బాగా చేయాలని, రాబోయే నెల రోజులు కష్టపడి ,ఇష్టపడి చదివి.. మంచి ఫలితాలు సాధించాలని ఆయన విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ . మధు మోహన్ మాట్లాడుతూ... విద్యార్థుల కు.10 వ, తరగతి చాలా కీలకమని మీరు వ్రాసే మొట్టమొదటి బోర్డు ఎగ్జామ్ కాబటి క్లిష్టం అయిన విషయాల పై దృష్టి సాధించాలని100% రిజల్ట్ వచ్చే విధముగా కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ ఉపాధ్యాయులు శివరాజ్, మల్లారెడ్డి, పంతంగి శ్రీనివాస్ ఉపాధ్యయబృందం పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక అంశాలపై పట్టు సాధించాలి

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 11 (జనం సాక్షి) :** మహిళలకు ఆర్థిక అంశాల పై పట్టు రావడం అత్యంత అవసరమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఘనంగా మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మెదక్ మున్సిపల్ చైర్మన్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్, ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన ద్వారా కలెక్టర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని, మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం, సమాజం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని, ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు చిన్నతరహా వ్యాపారాలు ప్రారంభించి స్వయం సమృద్ధిని సాధించవచ్చని తెలిపారు. మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, రుణ సౌకర్యాలు, ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారిని ఆర్థికంగా బలపర్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. ప్రతి మహిళ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి ఆర్థిక స్వతంత్రం సాధించాలని పిలుపునిచ్చారు. నర్సాపూర్ ఏం ఎల్ ఏ సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..మహిళకు,పురుషులకు గతంలో చాలా వ్యత్యాసాలు ఉండేవని, ఓటు హక్కు కూడా లేదని, వీటిపై చాలామంది మహిళల పోరాటం వల్ల మహిళలకు హక్కులు కల్పించబడ్డాన్నారు. గతంలో మహిళా కమిషన్ చైర్ పర్సన్ ఉండి పురుషులకు మహిళల హక్కుపై అవగాహన కల్పించినట్లు గుర్తు చేశారు.మహిళలు బలహీనులు కాదు, బలవంతులన్నారు. మహిళలు అవకాశాలను అందింపుచ్చుకోవాలన్నారు. మహిళలకు నమ్మకం, ఆత్మవిశ్వాసం ముఖ్యమన్నారు. మహిళలకు మహిళాచట్టాల పై అవగాహన కల్గి ఉండాలన్నారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ..మహిళల సాధికారత కోసం సమాజం మొత్తం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు వచ్చి సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు.అనంతరం మహిళలకు శాలువ,మెమెంటో తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మాచునూరి లక్ష్మి, డి డబ్ల్యు హేమ భార్గవి,జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి, షెడ్యూల్ కులాల నిర్వహణ అధికారి, విజయలక్ష్మి, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు దొంతి నరేందర్ , కార్యదర్శి రాజ్ కుమార్ , మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రజా ప్రతినిధులు మహిళలు మహిళ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి




**సిద్ధిపేట బ్యూరో, మార్చి 11 (జనంసాక్షి) :** తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరికృష్ణ అన్నారు. సిద్ధిపేట లోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరికృష్ణ మాట్లాడుతూ సిద్ధిపేట నియోజకవర్గానికి 3 కోట్ల 70 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయి అని అన్నారు. గ్రామాలను అభివృద్ధి చేయాలని నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంజూరు అయినా నిధులతో గ్రామాల్లో నాణ్యమైన సీసీ రోడ్లు మురుగు కాల్వల నిర్మాణం చేపడుతాం అని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో 10 సంవత్సరాలలో గ్రామాలను పట్టించుకోలేదని గ్రామాల అభివృద్ధి కోసం ఈనాడు కూడా నిధులు కేటాయించిన పాపాన పోలేదు అని అన్నారు. గ్రామాల్లో ఎక్కడా చూసిన మురుగు నీరు రోడ్డుపై పారేది అని మురుగు కాల్వలు ధ్వంసమైన కూడా పట్టింపు లేకుండా పోయారు అని అన్నారు. గ్రామ ప్రజల అవసరాల కోసం సర్పంచ్ లు ముందుకు వచ్చి సర్పంచ్ లు పనులు చేస్తే వారికి బిల్లులు కూడా మంజూరు చేయలేదు అని అన్నారు. 10 సంవత్సరాలలో కల్వకుంట్ల కుటుంబం మొత్తం రాష్ట్ర ధనం ను దోచుకు పోయిందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేరుస్తున్నారు అని అన్నారు. అన్ని వర్గాలకు న్యాయం అభివృద్ధి జరగాలి అంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరో 10 సంవత్సరాలు ప్రజలు దీవించాలి అని కోరారు. నిధులు వచ్చేందుకు కృషి చేసిన ఇంచార్జ్ మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి,పూజల గోపిక్రిష్ణ,,రాజ బహదూర్ రెడ్డి,డీసీసీ మహిళ అధ్యక్షులు ముద్దం లక్ష్మి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి,ఎర్ర మహేందర్,చెంది శ్రీనివాస్ ముదిరాజ్, జనార్దన్ రెడ్డి,ప్రవీణ్,రజని,సన తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

- మండల విద్యాధికారి దేశిరెడ్డి



**నంగునూరు, మార్చి 11 (జనం సాక్షి) :** విద్యార్థులు చిన్నతనం నుండే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని దానిని సాధించడానికి తీవ్రంగా కృషి చేయాలని గట్ల మల్యాల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా గట్లమల్యాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ప్రాథమిక దశ అనేది చాలా కీలకమైనది. అన్నారు. ప్రాథమికపాఠశాలప్రధానోపాధ్యాయులు వీరారెడ్డి మాట్లాడుతూ ఈరోజు పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందని విద్యార్థులు అందరూ చాలా చక్కగా ఉపాధ్యాయుల పాత్రను పోషించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారని, అలాగే నిజ జీవితంలో కూడా ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు స్వయంపరిపాలన దినోత్సవం సందర్భంగా తమ అనుభవాలను, అనుభూతులను వివరించారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఒత్తిడితో కూడుకున్నదని ప్రతిరోజు తమ ఉపాధ్యాయులు తమకోసం ఎంతగా కృషి చేస్తున్నారనే విషయం తమకు తెలిసి వచ్చిందని, చాలా గొప్పగా చదువుకొని పాఠశాలకు, ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మరియు గ్రామానికి పేరు తెచ్చేలా వ్యవహరిస్తామని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఈవోగా సాత్విక్, డిప్యూటీ ఈవోగా శ్రీజ, ఎంఈఓగా అమూల్య, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలిగా ఆరాధ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా అనిల్ మరియు ఉపాధ్యాయులుగా సారిక, పావని ,అకాంక్ష, సింధు, హిందూ అవంతిక అక్షయ అరణ్య శాన్విప్రియ, శాన్విక, ధరణి, వెన్నెల మీనాక్షి ,శైలజ, సాన్వి, భవ్య శ్రీ, మనస్విని ప్రణీత అఖిల్ రామ్ రామ్ చరణ్, రుక్విత్, నిరంజన్, హర్షవర్ధన్, అజయ్ కుమార్, శశి ప్రణయ్ ,విష్ణువర్ధ,న్ మోనిష్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మెరుగు వెంకటి, గడీల శ్రీకాంత్, అన్నపూర్ణ లావణ్య ,వనజ, వైష్ణవి ,తల్లిదండ్రులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

- అక్రమంగా ఇసుక నిల్వలు డంపులు సీజ్ చేసిన అధికారులు
- మైనింగ్ ఆర్ఐ సైదులు



**చౌటకూర్, మార్చి 11 (జనం సాక్షి) :** అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలతో పాటు వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని మైనింగ్ ఆర్ ఐ సైదులు హెచ్చరించారు. అక్రమంగా ఇసుక డంపులు నిలువ చేశారని తెలుసుకున్న అధికారులు బుధవారం దాడులు చేసి నిల్వ చేసిన ఇసుక డంపులను సీజ్ చేశారు. మండల పరిధిలోని వెండి కోల్ గ్రామం లో 40 ట్రిప్పుల ఇసుకను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. మంజీరా నది తీరం నుంచి అక్రమంగా ఇసుకను తీయడం నేరమని మైనింగ్ ఆర్ ఐ సైదులు, రెవెన్యూ ఆర్ ఐ ప్రమోద్ హెచ్చరించారు. పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు.

# జనగణన విధులను పక్కాగా నిర్వహించాలి

- అడిషనల్ కలెక్టర్ పాండు




**సంగారెడ్డి, మార్చి 11 (జనం సాక్షి) :** జన గణన విధులను పక్కాగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పాండు పేర్కొన్నారు. సెన్సెస్ - 2027 ను పురస్కరించుకుని జనాభా లెక్కల సేకరణ ప్రక్రియలో భాగస్వాములు అయ్యే తహసిల్దార్లకు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలకు సంబంధిత శాఖల అధికారులకు బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ నెల 13 వరకు మూడు రోజుల పాటు ఈ శిక్షణ కొనసాగనుండగా, హైదరాబాద్ నుండి వచ్చిన మాస్టర్ ట్రైనర్ అవగాహన కల్పిస్తున్నారు. జనాభా గణన కోసం ఎలా సన్నద్ధం కావాలి, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... 2011 లో చివరిసారి జనాభా గణన జరిగిందని తెలిపారు. ప్రస్తుతం సాంకేతికతను వినియోగిస్తూ, డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణ జరిపేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తొలి దశలో నివాస గృహాలతో పాటు అన్ని రకాల కట్టడాలు, కుటుంబ వివరాలను సేకరించడం జరుగుతుందని, రెండవ విడతలో వ్యక్తిగత వివరాలు సేకరించాల్సి ఉంటుందన్నారు. దేశంలోనే తొలిసారి పూర్తిగా డిజిటల్ విధానం ద్వారా జన గణన జరపాల్సి ఉంటుందన్నారు. సిఎంఎంఎస్ పోర్టల్‌లో వివరాలు సేకరించాలన్నారు. జన గణనలో ప్రతి ఒక్కరు భాగస్వాములై వాస్తవ వివరాలు వెల్లడించాలని సూచించారు. ఏ ఒక్కరి వివరాలు సైతం ఎక్కడ కూడా బయటికి వెల్లడి కావని, నేరుగా సర్వర్ లో నిక్షిప్తం అయ్యేలా సాంకేతికతను వినియోగిస్తున్నారని అన్నారు. ఈసారి సెల్ఫ్ డిక్లరేషన్ ఎంతో ముఖ్యమని, అధికారులు, ఎన్యుమరేటర్లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. చార్జ్ లెవెల్ ఆఫీసర్లు ప్రతిరోజూ జన గణన ప్రక్రియను సమీక్షించాలని, తాము కూడా రోజువారీగా పర్యవేక్షణ జరుపుతామని అన్నారు. అందుబాటులో ఉన్న సిబ్బందితో నిర్దేశిత గడువు లోపు జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను మెరుగైన రీతిలో పూర్తి చేసేలా సన్నద్ధం చేయాలన్నారు. ప్రణాళికల రూపకల్పన, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల రూపకల్పనకు దోహదపడే జన గణన ప్రక్రియను నిబద్ధత, అంకితభావంతో నిర్వహించాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి,సిపిఓ బాలశౌరి, డిప్యూటీ సీఈవో స్వప్న, ఆర్డీఓలు రాజేందర్, దేవుజ, డిఇఓ వెంకటేశ్వర్లు, డి సి ఓ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## పంట పండింది కానీ
# ఆ రైతుకు బూడిదే మిగిలింది!



**గంగారం మార్చి 11 (జనం సాక్షి) :** గంగారం మండలం పెద్దఎల్లపురం గ్రామంలో బుధవారం నాడు విషాద ఘటన చోటుచేసుకుంది. ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు పెట్టిన నిప్పుకు ఆరు కాలం చెమటోడ్చి ఎండనక, వాననక, చలి అనకా కష్టపడి పంట పండించి అది కోయించి కుప్పగా పోసి అమ్ముకుందామనే సమయానికి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు పెట్టిన నిప్పుకు ఆ రైతుకు బూడిదే మిగిలింది. ఆ రైతు కన్నీరు తుడిచేది ఎవరు? ఆ రైతుకు అండగా నిలబడేది ఎవరు? ఆ రైతు కష్టానికి ఫలితం శూన్యమేన అనే రకరకాల ప్రశ్నలు స్థానికంగా ఉన్న ప్రజలలో తలెత్తుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ సంబంధిత శాఖ అధికారులు విచారణ జరిపించి ఆ రైతుకు జరిగిన నష్టానికి సహాయం అందించాల్సిందిగా స్థానికంగా ఉన్న రైతులు డిమాండ్ చేశారు. ఆ రైతు మాట్లాడుతూ తన భార్య ఆరోగ్యం బాగుండట్లేదని నర్సంపేట హాస్పిటల్ కి వెళ్లి వచ్చేసరికి తన పంట పూర్తిగా అగ్నికి హోహుతి అయిందని తన ఆవేదన వ్యక్తం చేశాడు సుమారుగా 60 వేల పంట నష్టం జరిగిందని తన బాధను వ్యక్తం చేశాడు.

# మహిళల అభ్యున్నతికి కృషి

- కార్మిక శాఖ మంత్రి వివేక్



**జైపూర్ మార్చి 11 (జనంసాక్షి) :** రాష్ట్రంలో మహిళా అభ్యున్నతి కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం గ్రామంలో ఎంజీయన్ఆర్ఇజిఎస్ స్కీం కింద 30 లక్షల నిధులతో మూడు మహిళా సంఘ భవనాలకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి మంత్రి వివేక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. అందులో భాగంగానే ఈరోజు మహిళా భవనాలకు శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా అనంతరం అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాల అభివృద్ధి

- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి




**నిర్మల్ రూరల్, మార్చ్ 11 (జనంసాక్షి) :** నిర్మల్ గ్రామీణ మండలంలోని తల్వేద, లంగ్డాపూర్,వెంగ్వాపేట్ గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమా లకు బుధవారం నిర్మల్ శాసనసభ్యులు మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. తల్వేద గ్రామంలో రూ.10 లక్షలతో ఎస్ హెచ్ జి(వివో)భవన నిర్మాణానికి, అలాగే రూ.10 లక్షలతో వర్కింగ్ షెడ్ నిర్మాణానికి, రూ.12 లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణానికి, రూ.10 లక్షలతో ఎంపీపీ ఎస్ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అలాగే లంగ్డాపూర్ గ్రామంలో రూ.10 లక్షలతో ఎస్ హెచ్ జి(విఓ)భవన నిర్మాణానికి, రూ.10 లక్షలతో వర్కింగ్ షెడ్ నిర్మాణానికి, రూ.24 లక్షలతో రెండు అంగన్వాడీ భవనాల నిర్మాణాలకు, రూ.10 లక్షలతో ఎంపీపీ ఎస్ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన లు చేశారు.అలాగే వెంగ్వాపేట్ గ్రామంలో రూ.20 లక్షలతో రెండు ఎస్ హెచ్ జి(వివో)భవనాల నిర్మాణానికి,రూ.20 లక్షలతో రెండు వర్కింగ్ షెడ్ ల నిర్మాణానికి,రూ.12 లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణానికి, రూ.45 లక్షలతో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల కాంపౌండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం వెంగ్వాపేట్ గ్రామంలో ప్రాథమిక పశువైద్య కేంద్రంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కేంద్ర నిధులతోనే జరుగుతుందన్నారు. ఎన్నో గ్రామాల్లో మహిళా సంఘాలకు చెందిన వారు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి వివో భవనాలు షెడ్ లు కేంద్ర ప్రభుత్వ నిధుల ధ్వార మంజూరు చేసుకోవడం జరిగిందన్నారు.

# ప్రతీ ఫిర్యాదుపై తక్షణ స్పందన

- ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల
- బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం




**భైంసా మార్చి 11 (జనం సాక్షి) :** నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 11 మంది అర్జిదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు. ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించా లని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకున్నారు. ప్రజలు నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడంపై ఎస్పీ చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తా

- ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నేరడిగొండ, మార్చి 11 (జనంసాక్షి) :** అంగన్‌వాడీల సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తుతానని,అంగన్ వాడిలను కాంగ్రెస్ నమ్మించి మోసం చేసిందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు.బుధవారం మండల అంగన్‌వాడీ అసోసియేషన్ సభ్యులు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అంగన్ వాడిల తరపున అసెంబ్లీలో ప్రస్తావించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సానుకూలంగా స్పందించి అంగన్ వాడిలకు న్యాయం జరిగేంత వరకు బీఆర్ఎస్ పార్టీ తరపున అండగా ఉంటామన్నారు.

# జిల్లా పాలనలో వేగం పెంచిన కలెక్టర్ స్నేహ శబరీష్

- 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికపై ప్రత్యేక దృష్టి
- విద్యాసంస్థలు, వసతి గృహాలపై ఆకస్మిక తనిఖీలు





**మహబూబాబాద్ ప్రతినిధి, మార్చి 11 (జనం సాక్షి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మహబూబాబాద్ జిల్లాలో షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. ప్రజలకు పారదర్శకంగా, వేగంగా ప్రభుత్వ సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందని చెప్పారు.

జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి సుడిగాలి పర్యటనలు నిర్వహిస్తూ విద్యాసంస్థలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందికి షోకాజ్ మెమోలు జారీ చేస్తూ జిల్లా పాలనలో వేగం పెంచుతున్నారు. ఈ సందర్భంగా కేసముద్రం, బయ్యారం, మరిపెడ, మహబూబాబాద్, నరసింహులపేట మండలాల్లోని తెలంగాణ మోడల్ స్కూల్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. నరసింహులపేట తెలంగాణ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, విద్యాబోధనపై వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కామన్ డైట్ మెనూను పకడ్బందీగా అమలు చేయాలని, పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే చదువులో ముందుకు వెళ్తారని పేర్కొన్నారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించి వెనుకబడిన వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు వివరాలను పరిశీలించి రానున్న పరీక్షల దృష్ట్యా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా స్థాయి అధికారులు వసతి గృహాలను తనిఖీ చేస్తూ విద్యార్థులతో కలిసి బ్రేక్‌ఫాస్ట్, భోజనం చేసి వారికి అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి దేశీ రామ్ నాయక్ మహబూబాబాద్ గిరిజన ఆశ్రమ పాఠశాల, ఆశ్రమ హైస్కూల్, మహాత్మ జ్యోతిరావు పూలే స్కూల్ దంతాలపల్లి తనిఖీ చేశారు. డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు కురవి ఐకేపీ సెంటర్‌లో క్లీనింగ్, సానిటేషన్ పనులు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు. జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్ మరిపెడలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్‌ను, జిల్లా హార్టికల్చర్ అధికారి జి. మరియాన్న నెల్లికుదురు మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేశారు. ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాసరావు గూడూరు మండలం దామరావంచలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్‌ను, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు మహబూబాబాద్ పట్టణంలోని మైనారిటీ రెసిడెన్షియల్ హై స్కూల్‌ను తనిఖీ చేశారు. ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భీమ్లా నాయక్ చిన్నగూడూరు ఎస్సీ ఎస్టీ హాస్టల్‌ను, జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం మరిపెడ ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసి సానిటేషన్, ఫైల్ క్లియరెన్స్ పనులను పరిశీలించారు. అలాగే సివిల్ సప్లై డిఎం ఇనుగుర్తి ఎస్సీ హాస్టల్‌ను, వెల్ఫేర్ అధికారి సబిత కురవి ఆశ్రమ హైస్కూల్‌ను, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ మహబూబాబాద్ ఆశ్రమ హైస్కూల్‌ను తనిఖీ చేసి నివేదికలు సమర్పించారు.

## ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల అమలులో
# లక్ష్యాలు సకాలంలో పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయ్



**హనుమకొండ ప్రతినిధి మార్చి 11 (జనం సాక్షి) :** హనుమకొండ జిల్లాలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల అమలును వేగవంతం చేసి కేటాయించిన లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో డీఆర్‌డీఏ – సర్ప్ ఆధ్వర్యంలో అమలవుతున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై సంబంధిత విభాగాల ప్రాజెక్టు నిర్వాహకులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సంస్థాగత నిర్మాణం, బ్యాంకు అనుసంధానం, వ్యవసాయేతర మరియు వ్యవసాయ ఆధారిత కార్యకలాపాలకు సంబంధించిన లక్ష్యాలు, వాటి సాధనపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి విభాగానికి కేటాయించిన పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయేతర విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన పెట్రోల్ బంక్ మరియు సౌర విద్యుత్ యూనిట్ స్థాపన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా సంఘాల ఉత్పత్తులను ప్రోత్సహించే మహిళా మార్కెట్ ఏర్పాటు పనులను ప్రభుత్వ సహకారంతో వీలైనంత త్వరగా ప్రారంభించాలని తెలిపారు. బ్యాంకులు మరియు స్త్రీనిధి ద్వారా అందుతున్న రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలని తెలిపారు. తీసుకున్న రుణాలను వంద శాతం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఓ మేన శ్రీను, అదనపు డీఆర్‌డీఓ బొజ్జ వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు నిర్వాహకులు ఎం. దయాకర్, బి. రాజేంద్ర ప్రసాద్, అనిత, సరిత, పద్మప్రియ, స్త్రీనిధి ప్రాంతీయ నిర్వాహకుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## టెన్త్ టాపర్‌కు రూ.10 వేలు ప్రోత్సాహకం

**పాలకుర్తి, మార్చి 11(జనంసాక్షి)** మండలంలోని చెన్నూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2024–2025 లో పదవ తరగతి చదివిన అత్యధిక మార్కులు సాధించిన అరకల స్పందనకు ప్రోత్సాహకంగా బుధవారం ఆమె తల్లి యాదమ్మకు రూ.10 వేలు అందచేసినట్లు వీఆర్ ఫౌండేషన్ అధినేత మొలుగూరి ఉమారాణి, యాకయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించేం దుకు తాను ప్రోత్సాహకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది కూడా అత్యధిక మార్కులు సాధించే విద్యార్థులకు కూడా ప్రోత్సాహకాలు అందచేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రమేష్ రావు, అంజయ్య, పుస్కూరి కలింగరావు, కారుపోతుల వేణు, వినయ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డుపై ఆటో దగ్ధం



**కుబీర్, మార్చి11 (జనంసాక్షి) :** నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని మాలేగాం గ్రామ సమీపంలో బుధవారం ఒక ఆటోలో అకస్మాత్తుగా మంటలు చెలరేగి భారీ ప్రమాదం సంభవించింది. ఆటో రోడ్డుపై వెళుతుండగా ఒక్కసారిగా ఇంజిన్ నుంచి దట్టమైన పొగలు వచ్చి మంటలు వ్యాపించాయి. సమయస్ఫూర్తితో వ్యవహరించిన ఆటో డ్రైవర్, ప్రమాదాన్ని గమనించి వెంటనే వాహనాన్ని నిలిపివేసి దూరంగా పరుగులు తీయడంతో తృటిలో ప్రాణాపాయం తప్పింది. నిమిషాల వ్యవధిలోనే మంటలు ఆటో మొత్తానికి విస్తరించి, వాహనం పూర్తిగా దగ్ధమైంది. ఇంజిన్‌లో తలెత్తిన సాంకేతిక లోపం లేదా షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. ఈ ఘటనతో స్థానికులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు.

# గుడుంబా స్థావరాలపై దాడులు

- 1500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం
- 70 లీటర్ల నాటుసారా స్వాధీనం.
- చెన్నూరు రూరల్ సీఐ కృష్ణ





**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 11 (జనంసాక్షి) :** మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం అల్గాం గ్రామంలో బుధవారం కోటపల్లి పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు సంయుక్తంగా మెరుపు దాడులు నిర్వహించి, గ్రామంలోని గుడుంబా ప్రభావిత ప్రాంతాల్లో ఇంటింటికీ తనిఖీలు నిర్వహించి గుడుంబా తయారీ కేంద్రాలను గుర్తించి ధ్వంసం చేశామని చెన్నూరు రూరల్ సీఐ కృష్ణ తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 1500 లీటర్ల బెల్లం పానకాన్ని స్వాధీనం చేసుకుని అక్కడికక్కడే పారబోశారు.అలాగే నలుగురు మహిళల వద్ద నుంచి 70 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని వారిపై కేసులు నమోదు చేసినట్లు సీఐ కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా చెన్నూరు రూరల్ సీఐ కృష్ణ మాట్లాడుతూ... గుడుంబా అనే మహమ్మారి కారణంగా అనేక మంది యువకులు వ్యసనపరులై ప్రాణాలు కోల్పోతున్నారని,దీని వల్ల అనేక కుటుంబాలు నాశనమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో ఎవరైనా గుడుంబా తయారీ,విక్రయం లేదా దానికి అవసరమైన ముడి సరుకుల సరఫరా చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాటుసారా తయారీలో ఉపయోగించే పాత్రలు,డ్రమ్ముల విక్రయాలపై కూడా ప్రత్యేక నిఘా ఉంచుతామని స్పష్టం చేశారు.గ్రామాలను గుడుంబా రహితంగా తీర్చిదిద్దేందుకు గ్రామ సర్పంచ్‌లు ముందడుగు వేయాలని, గ్రామస్థుల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి గుడుంబా నిషేధ తీర్మానాలు చేయాలని సీఐ కోరారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి గుడుంబా నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ దాడుల్లో జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సీఐ సమ్మయ్య,కోటపల్లి ఎస్సై రాజశేఖర్, ఎక్సైజ్ ఎస్సై వెంకటరమణతో పాటు పోలీస్, ఎక్సైజ్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయిపై ఉక్కుపాదం

- 420 గంజాయి మొక్కలు స్వాధీనం
- నలుగురు నిందితుల అరెస్టు
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి) :** జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మరోసారి గంజాయి మహమ్మారిపై ఉక్కు పాదం మోపారు. జిల్లా వ్యాప్తంగా గంజాయి నిర్మూలనే లక్ష్యంగా, గంజాయి రహిత జిల్లాగా నిర్మించేందుకు చేస్తున్న జిల్లా పోలీసుల కృషికి ప్రజలు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలందించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. యువత ప్రజలు గంజాయి బారిన పడకూడదని గంజాయికి దూరంగా ఉండాలని మాదకద్రవ్యాల వల్ల జీవితాలు నాశనం అవుతాయని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించి పలు విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సోమవారం ఇచ్చోడ మండలం హీరాపూర్ గ్రామం ప్రధాన నిందితుడు ఏ వన్ పవర్ మాధవ్ సోంపల్లి సిరికొండ గ్రామానికి చెందిన వ్యక్తి ఇచ్చోడ మండలం హీరాపూర్ గ్రామం తొమ్మిది ఎకరాల వ్యవసాయ భూమిలో చనగ పంట మధ్యలో గంజాయి పండిస్తున్నాడని విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలోని బృందం దాడి చేయగా నలుగురి వద్ద గంజాయి లభ్యమైనట్లు తెలిపారు. ప్రధాన నిందితుడు ఏ వన్ వద్ద 390 గంజాయి మొక్కలు మరియు, మిగిలిన వారి వద్ద తలా పది గంజాయి మొక్కలు లభ్యమైనట్లు తెలిపారు. ఈ నలుగురికి గంజాయి సేవించి అలవాటు ఉన్నందున వారు గంజాయిని పండిస్తూ అదేవిధంగా గంజాయి ద్వారా అధిక లాభాలు పొందాలనే దురుద్దేశంతో ప్రధాన నిందితుడు ఏ వన్ పవర్ మాధవ్ మిగిలిన వారికి గంజాయి తాగడానికి ఇస్తూ మరియు జాతీయ రహదారి వద్ద ప్రయాణిస్తున్న లారీలకు అమ్ముతూ ఉండమని చెప్పేవాడు అలా అమ్మిన డబ్బుల నుండి 500 రూపాయలను మిగిలిన నిందితులకు ఇవ్వడం మరియు వారి జల్సా లకు గంజాయిని ఇస్తూ, ప్రధాన నిందితుడు గంజాయి వ్యాపారం కొనసాగుతూ ఉండగా జిల్లా పోలీసులు దానిని అడ్డుకొని నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుందని తెలిపారు. వీరందరూ పథకం ప్రకారం గంజాయిని పండిస్తూ, అమ్ముతూ, సేవిస్తూ జల్సా లకు పాల్పడే వారని తెలిపారు. పట్టుపడ్డ గంజాయి మొక్కలు దాదాపు 420 ఉండగా వాటి విలువ బహిరంగ మార్కెట్లో 42 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. జిల్లాను గంజాయి రహిత జిల్లాగా నిర్మించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని వాటికి ప్రజలు ప్రతి ఒక్కరు పూర్తి సహాయ సహకారాలు అందించాలని గంజాయి కి సంబంధించిన ఎలాంటి సమాచారం అయినా 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఇప్పటివరకు తమ పొలాలలో గంజాయి పండించిన 40 వ్యక్తులకు రైతుబంధు, ప్రభుత్వ పథకాలు వర్తించకుండా సిఫారసు చేయడం జరిగిందని తెలిపారు.అనుమానం ఉన్న వ్యక్తులపై గంజాయి టెస్టింగ్ కిడ్స్ ద్వారా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు 30 మంది పై గంజాయి టెస్టింగ్ కిట్స్ ద్వారా కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి రుత్విక్ సాయి కొట్టే, ఇచ్చోడా సీఐ బండారి రాజు, ఎస్ఐ రమేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
12 మార్చి 2026

# 2027 జనాభా లెక్కలు దేశాభివృద్ధికి కీలకం

**సూర్యాపేట ప్రతినిధి, మార్చి 11 (జనంసాక్షి) :** 2027 జనాభా లెక్కలు ప్రభుత్వ పథకాల అమలుకు కీలకం కావడంతో, అధికారులు పూర్తి అవగాహనతో, క్షేత్రస్థాయిలో బాధ్యతగా పని చేసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు.జిల్లాలో జనాభా గణన 2027 సమర్థంగా నిర్వహించేందుకు జిల్లా, మండల, మున్సిపల్ స్థాయి అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు.జిల్లా స్థాయిలో జనాభా గణనను సమర్థమంతంగా నిర్వహించేందుకు అవసరమైన విధానాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు.ఈ జనాభా గణన రెండు దశల్లో జరుగుతుందని, మొదటి దశలో హౌస్ లిస్టింగ్ గృహాల గణన మే 11 నుంచి జూన్ 9 వరకు, రెండో దశలో జనాభా గణన 2027 ఫిబ్రవరిలో జరుగుతుందని వివరించారు. మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల ప్రణాళికలు రూపొందించడానికి జనాభా గణన ద్వారా లభించే గణాంకాలు ఎంతో ఉపయోగపడతాయన్నారుఈసారి జరగనున్న జనాభా



గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నారని, మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌లను ఉపయోగించి గణన ప్రక్రియను నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక పోర్టల్‌ను గణన ప్రారంభానికి సుమారు 15 రోజుల ముందు అందుబాటులో ఉంచనున్నట్లు స్పష్టం చేశారు.మొదటి దశలో నిర్వహించే ఇళ్ల జాబితా, గృహాల గణనలో ఇంటి నిర్మాణానికి ఉపయోగించిన పదార్థాలు, ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, తాగునీటి సౌకర్యం, మురుగు నీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంట గది సౌకర్యం వంటి వివరాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్, సైకిల్, కారు లాంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 34 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరిస్తారని వివరించారు.అనంతరం శిక్షణ నిర్వాహకులు, సీపీఓ కిషన్ నాయక్ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని తెలిపారు.అనంతరం జనాభా గణాంక అధికారులు యువేందర్ బాబు, రవీంద్ర నాయక్ మాట్లాడుతూ ప్రతి మండలంలోని రెవెన్యూ గ్రామాలను, పట్టణాల్లోని వార్డులను గణన బ్లాకులుగా ఎలా విభజించాలి, గణన ప్రక్రియను ఎలా నిర్వహించాలనే అంశాలపై అధికారులకు శిక్షణ ఇచ్చారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, సూర్యాపేట, కోదాడ, హుజూర్ నగర్ ఆర్డీవోలు వేణుమాధవరావు, సూర్యనారాయణ, శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్ రమేష్, ఎంపిడిఓలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇళ్ల స్థలాలను లాక్కోవద్దు

**మాడుగులపల్లి, మార్చి 11 (జనం సాక్షి) :** తమకు ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాలను కాపాడాలని కోరుతూ నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం బొమ్మకల్లు గ్రామస్తులు బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వం నిరుపేదలైన తమకు నివాసం కోసం పట్టాలు ఇచ్చిందని, ఇప్పుడు ఆ స్థలాలను వి.ఓ కార్యాలయం పేరుతో లాక్కునే



ప్రయత్నం చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టాల కేటాయింపు బొమ్మకల్లు గ్రామానికి చెందిన రేణుక, వెంకన్న సహా మరో 20 మందికి గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల పట్టాలు మంజూరయ్యాయి. ఆక్రమణ యత్నం నూతనంగా ఎన్నికైన సర్పంచి, ప్రభుత్వం కేటాయించిన ఈ నివాస స్థలాల్లో వి.ఓ ఆఫీస్ భవనాన్ని నిర్మించాలని చూస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. బాధితుల ఆవేదన మేమంతా రెక్కాడితే గానీ డొక్కాడని పేదలము. మాకు ఉన్న ఏకైక ఆధారం ఈ ఇళ్ల పట్టాలే. ఇప్పుడు మా స్థలాలను లాక్కుంటే మేము ఎక్కడికి వెళ్లాలి అని బాధితులు ప్రశ్నించారు. న్యాయం చేయాలని తమకు కేటాయించిన భూమిని కాపాడి, అక్కడ వి.ఓ ఆఫీస్ నిర్మాణం చేపట్టకుండా ఆపాలని తాసిల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో రేణుక, సైదమ్మ, గంగ, మమత, రామ్ రెడ్డి, లచ్చమ్మ, సైదమ్మ, రమ్య, నరసమ్మ, నాగేశ్వరి, సరిత గ్రామస్తులు పాల్గొన్నారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## మిషన్ భగీరథ వాటర్ ఆరోగ్యానికి మేలు



**చంద్రుగొండ, మార్చి 11 (జనం సాక్షి) :** మిషన్ భగీరథ వాటర్ ఆరోగ్యానికి మేలు చేస్తాయని కలెక్టర్ అంకిత్ తెలియజేశారు. వందరోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ మండలంలో అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి మండల పరిధిలోని బెండలపాడు గ్రామంలో మిషన్ భగీరథ ద్వారా వస్తున్న మంచి నీటిని పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడుతూ మిషన్ భగీరథ నీరు, బోరు నీరు, మినరల్ వాటర్ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తెలియజేశారు. ఇటీవల కాలంలో మినరల్ వాటర్ తాగటం ద్వారా ప్రజలకు మోకాళ్ళకు సంబంధించిన ఇబ్బందులు అడుగుతున్నాయని మిషన్ భగీరథ నీటి ద్వారా ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవని డెమో ద్వారా తెలియజేశారు. అదే గ్రామంలో వివో బిల్డింగును ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం చంద్రుగొండ లో అంగన్వాడీ బిల్డింగ్ నిర్మాణాన్ని పరిశీలించి మండల కేంద్రంలోని బస్టాండులో జరుగుతున్న పనులను పరిశీలించి త్వరగత్తిన బస్టాండ్ ను వినియోగంలోకి తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంధ్యారాణి ఎంపీడీవో బయ్యారపు అశోక్ బెండలపాడు,చంద్రుగొండ సర్పంచులు బొర్రా లలిత ఇస్లావత్ రుక్మిణి, గృహ నిర్మాణ శాఖ మిషన్ భగీరథ శాఖ అధికారులు, నాయకులు భోజ్య నాయక్, బొర్రా సురేష్, ఫజల్ భక్ష్, బుంగ శ్రీను, నున్న శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ట్రంచ్ పనులను ఆపేది లేదు...

- రిజర్వ్ ఫారెస్ట్ ను నరకడం నేరమే
- ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని
- పోడు రైతుల పక్షాన ఎమ్మెల్యే తో మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు

**పినపాక, మార్చి 11 (జనం సాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం బోటుగూడెం గ్రామపంచాయతీ బందగిరి నగరంలో పోడు భూముల వివాదం మరోసారి ఉద్రిక్తతకు దారితీసింది. ఈ భూమిని నమ్ముకొని సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నామని గిరిజన రైతులు చెబుతుండగా, అటవీ భూమిని నరికి పోడు వ్యవసాయం చేయడం



చట్టవిరుద్ధమని అటవీశాఖ అధికారులు స్పష్టం చేశారు. అటవీశాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సుమారు 15 హెక్టార్ల పరిధిలో ట్రంచ్ పనులు చేపట్టినట్లు చెప్పారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అశ్వాపురం, మణుగూరు అటవీశాఖ సిబ్బందితో కలిసి ఈ పనులను కొనసాగిస్తున్నామని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తెలిపారు. ఈ విషయం తెలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు సాంబశివరావు, గంగిరెడ్డి వెంకటరెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నిట్ట వెంకటేశ్వర్లు, బోడ రమేష్, ఉప సర్పంచులు సందీప్, రాజేష్,అచ్చా నవీన్, రామ్ మోహన్, తో పాటు పలువురు సంఘటనా స్థలానికి చేరుకుని పోడు రైతులతో కలిసి అటవీశాఖ అధికారులతో మాట్లాడారు. పోడు భూములపై సాగు చేస్తున్న గిరిజన రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు సమాచారం అందించారు. స్పందించిన ఎమ్మెల్యే పూర్తి వివరాలు తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా తోగ్గూడెంలో శుభ్రత కార్యక్రమాలు

**పినపాక, మార్చి 11 (జనం సాక్షి) :** పినపాక మండలం తోగ్గూడెం గ్రామపంచాయతీలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామంలోని చేతిపంపుల చుట్టుపక్కల ప్రాంతాలను శుభ్రం చేసి, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్ ట్యాంకులను సర్పంచ్ పూనెం వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ అచ్చా నవీన్ ఆధ్వర్యంలో శుభ్రం చేసి క్లోరినేషన్ చేశారు. స్వయంగా ఉప సర్పంచ్ ట్యాంక్ క్లీన్ చేశారు. తాగునీటి భద్రతను దృష్టిలో ఉంచుకుని వాటర్ ట్యాంకులను వారానికి రెండు సార్లు శుభ్రపరుస్తున్నామని వారు తెలిపారు. గ్రామ



ప్రజలకు శుభ్రమైన నీరు అందించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామంలో పరిశుభ్రతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు గ్రామస్థులకు సూచించారు. తాగునీటి వనరులను శుభ్రంగా ఉంచడం ద్వారా అనేక రకాల వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ప్రజలు కూడా గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని పంచాయతీకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ చిర్ర ఉప్పలయ్య, పినపాక మండల కాంగ్రెస్ నాయకుడు చిట్టీమల్ల సతీష్ పాల్గొన్నారు. అలాగే గ్రామస్థులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములై శుభ్రత కార్యక్రమానికి సహకరించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.

## అయిదు గంటల్లో అయిదు సాధారణ కాన్పులు

- అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రిలో అపురూప ఘట్టం

**అశ్వారావుపేట, మార్చి 11 (జనంసాక్షి) :** అశ్వారావుపేట స్థానిక ఏరియా ఆసుపత్రి సిబ్బంది అయిదు గంటల్లో అయిదు సుఖ ప్రసవాలు చేసి రికార్డ్ నెలకొల్పారు. వీరిలో ముగ్గురు మగ పిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు . తల్లి బిడ్డ అందరూ క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. నిన్న అర్ధరాత్రి 12 నుంచి నేడు తెల్లవారు జామున 5 గంటలలోపు ఈ సాధారణ కాన్పులు జరిగాయి అని వైద్యులు తెలిపారు. మెడికల్ సూపరడెంట్ ణతీ రాధా



రుక్మిణి మాట్లాడుతూ సాధారణ కాన్పుల కు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నామని, ఇక్కడ రోగులకు ప్రభుత్వ సేవల మీద నమ్మకం కలిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గతంలో సురక్షిత సుఖప్రసవాలు కోసం 80ఎఎ దూరంలో ఉన్న కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి కి వ్యయ ప్రయాసలోర్చి గర్భిణి స్త్రీలు వారి కుటుంబ సభ్యులు వెళ్లేవారని, కానీ ఇప్పుడు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యు జారే ఆదినారాయణ, ణజనూ రవి బాబు సహాకారాలతో 24 గంటల ప్రసూతి వైద్యుల పర్యవేక్షణ, ఆపరేషన్ థియేటర్, మెటర్నిటీ వార్డులలో ఏసీ సౌకర్యం, ఇతర మౌలిక వసతులు,సౌకర్యాలు ఏర్పాటు అయ్యాయి అని తెలిపారు. అలాగే రోగులకు టిఫ స్కాన్ మరియు అన్ని రకాల రక్త పరోక్షలు సేవలు అందుబాటులో ఉన్నాయి అని అన్నారు. తద్వారా గర్భిణి మహిళలు స్థానిక ఆసుపత్రి లోన్ ప్రసవాలకు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసూతి వైద్యురాలు డాక్టర్ మౌనిక హెడ్ నర్సింగ్ ఆఫీసర్ ఆశ వర్ధిని, నర్సింగ్ ఆఫీసర్ వీర కుమారి,ాాఅఎ సుజాత, జూాఎ అనూష తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధిపై నోడల్ ఆఫీసర్ సమీక్ష

**జడ్చర్ల, మార్చి 11 (జనంసాక్షి) :** మున్సిపాలిటీలో కొనసాగుతున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను బుధవారం నోడల్ ఆఫీసర్, సీడీఎంఏ జాయింట్ డైరెక్టర్ వి. మమత సమీక్షించారు. ఆరో రోజు కార్యక్రమంలో భాగంగా



పట్టణంలోని 7వ వార్డులో మొక్కలు నాటి అమృత్ మిత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అమృత్ పథకం కింద సిగ్నల్ గడ్డ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న మంచినీటి ట్యాంకు పనులను, పోచమ్మ గుడి సమీపంలోని నీటి కుంటను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పట్టణ పారిశుధ్యం, మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని పర్యవేక్షించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలత, కమిషనర్ జి. లక్ష్మారెడ్డి, ఏఈ గాయత్రి, వార్డు కౌన్సిలర్లు ఉమాదేవి, ఉమా శంకర్ గౌడ్, కుమ్మరి రాజు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ డెలివరీలను సకాలంలో పూర్తి చేయాలి

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి, మార్చి 11 (జనంసాక్షి) :** 2025-26 సీజన్లకు సంబంధించిన సీఎంఆర్ డెలివరీలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.2025 -26 రబీ సీజన్‌కు సంబందించిన రైస్ మిల్లర్ల సమావేశం బుధవారం కలెక్టరేట్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని బాయిల్డ్, రా రైస్ మిల్లర్లు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ రబీ సీజన్ లో సుమారు 410000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.అందుకు అనుగుణంగా మిల్లర్లు తమ రైస్ మిల్లులలో లేదా అవసరమైతే బయట ప్రదేశాలలో కూడా వరి ధాన్యం నిల్వ చేయడానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.ఈ సీజన్ కు అవసరమైన ప్యాడి బస్తాలను మిల్లర్లు రిపేర్ చేసుకొని సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు.రబీ 2024-25, ఖరీఫ్ 2025- 26 సీజన్లకు సంబంధించిన సీఎంఆర్ డెలివరీలను సకాలంలో పూర్తి చేసి సూర్యాపేట జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపాలని మిల్లర్లను కోరారు. జిల్లాలోని అన్ని బాయిల్డ్, రా రైస్ మిల్లర్లు సీఎంఆర్ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాలని తెలిపారు.జిల్లాలో సుమారు 335 వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే దించుకొని సంబందిత ట్రక్ షీట్లు వెంటనే సమర్పించాలని మిల్లర్లకు సూచించారు. జిల్లాలో గత సీజన్ కు సంబందించిన సీఎంఆర్ డెలివరీలు కొంతమేర పెండింగ్ లో ఉన్నందున వాటిని వెంటనే పూర్తి చేయాలని సూచించారు. రాబోయే సీజన్ కు ముందు బ్యాంక్ గ్యారంటీ, అగ్రిమెంట్, అవసరమైన ధాన్యం పరిమాణాన్ని లేఖ రూపంలో సమర్పించిన మిల్లర్లకే ధాన్యం కేటాయించబడుతుందని



తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె.సీతారామరావు, జిల్లా సివిల్ సప్లై అధికారి మోహన్ బాబు , జిల్లా మేనేజర్ రాము, సివిల్ సప్లై శాఖ సిబ్బంది, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# లక్ష్యం ఉంటేనే విజయం తథ్యం

- చిన్నారుల అభివృద్ధిలో అంగన్వాడీ కేంద్రాలది కీలక పాత్ర
- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి, మార్చి 11 (జనంసాక్షి) :** లక్ష్యం ఉంటేనే విజయం తథ్యమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ విద్యార్థులకు ప్రేరణ కలిగించారు.సూర్యాపేట మండలం రామన్నగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గల ప్రైమరీ పాఠశాలను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా సందర్శించి, పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణను పరిశీలించారు. తరగతి గదుల్లో జరుగుతున్న బోధన విధానాన్ని గమనించి, అభిరామ్, నాగశ్రీ, లాస్య, శివకుమార్, శృతి విద్యార్థులను పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి వారి విద్యా సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థుల ప్రతిభ పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూనే, ఉపాధ్యాయులు మరింత సృజనాత్మకంగా బోధించాలని సూచించారు.పాఠశాలలో మధ్యాహ్న భోజనం, తాగునీరు, పరిశుభ్రత వంటి సదుపాయాలను కూడా పరిశీలించి విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు.అనంతరం రామన్నగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ కేంద్రంలోని చిన్నారుల హాజరు, పౌష్టికాహార పంపిణీ, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందిస్తున్న సేవల గురించి కలెక్టర్ ఆరా తీశారు. వంట గదిని పరిశీలించి, పిల్లలకు అందిస్తున్న ఆహారం నాణ్యతను పరిశీలించి, కేంద్రంలో శుభ్రతను కాపాడాలని, భోజనాన్ని మంచిగా ఉడకపెట్టి అందించాలని సిబ్బందికి సూచించారు. చిన్నారుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అందే పోషకాహారం సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ పరిధిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.పరిసర ప్రాంతంలో పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయం వంటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గ్రామంలోని వీధులు, కాలువలు, చెత్త నిర్వహణ విధానం వంటి అంశాలను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామంలో చెత్త పేరుకుపోకుండా సమయానికి తొలగించాలని, ప్రజలు కూడా పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు



సహకరించాలని సూచించారు. పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య పనులను క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించి, అందరూ కలిసి సమన్వయంతో ఎల్లప్పుడూ కూడా స్వచ్ఛమైన గ్రామ వాతావరణం కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఓ యాదగిరి, తహసిల్దార్ కృష్ణయ్య,అధికారులు, సిబ్బంది,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల ద్వారా శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలి

**భూదాన్ పోచంపల్లి, మార్చి 11 (జనం సాక్షి) :** పోచంపల్లి మండలంలోని దేశ్‌ముఖి గ్రామంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా సైనిక శిక్షణ డిగ్రీ కళాశాలలో కన్ఫ్లుయన్స్ 2026 క్రీడోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామ సర్పంచ్ దుర్గం జంగయ్య ముఖ్య



అతిథిగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. విద్యార్థినులు కవాతులతో అతిథులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం 30 డిగ్రీ కళాశాలల విద్యార్థినులు నిర్వహించిన కాంటిజెంట్ మార్చింగ్ ఆకట్టుకుంది. సర్పంచ్ దుర్గం జంగయ్య, గురుకుల విద్యాలయాల అడిషనల్ సెక్రటరీ గీతా నాయక్ క్రీడా జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా గీతా నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల ద్వారా శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని సూచించారు. ఉన్నత విద్య శాఖ జాయింట్ సెక్రటరీ పి.ఎస్.ఆర్ శర్మ మాట్లాడుతూ దేశంలో పూర్తిస్థాయి విద్యా విధానంతో ఏర్పడిన తొలి మహిళా సైనిక శిక్షణ డిగ్రీ కళాశాలగా భువనగిరి సాంఘిక సంక్షేమ డిగ్రీ కళాశాల నిలిచిందన్నారు. జాయింట్ సెక్రటరీ సక్రు నాయక్ విద్యార్థినుల క్రీడా స్ఫూర్తిని అభినందించారు. ఈ క్రీడోత్సవాలు మూడు రోజుల పాటు కొనసాగనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. శ్రీలత తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమాదేవి, అధికారులు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.




# మహిళల రక్షణకు 'కవచ్'.. నంబర్ చెప్పకుండానే రీఛార్జ్!

**న్యూఢిల్లీ:**మహిళల కోసం బీఎస్ఎన్ఎల్ సరికొత్త ఫీచర్ అందుబాటులోకి తీసుకొచ్చింది. గోప్యతను కాపాడటమే లక్ష్యంగా 'కవచ్' పేరుతో ప్రవేశపెట్టిన ఈ ఫీచర్ ద్వారా ఇకపై మహిళలు ఆఫ్లైన్ స్టోర్స్‌లో తమ ఫోన్ నంబర్‌ను చెప్పకుండానే రీఛార్జ్ చేసుకోవచ్చు. దేశంలోని బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు మాత్రమే అందుబాటులోకి తెచ్చిన ఈ ఫీచర్ ద్వారా మహిళల ఫోన్ నంబర్లను ప్రైవేటుగా ఉంచేందుకు దోహదపడటంతో పాటు అనవసరమైన ఫోన్ కాల్స్ లేదా నంబర్ దుర్వినియోగం నుంచి రక్షణ కల్పిస్తుంది.
ఈ ఫీచర్ విశేషాలివే..
'కవచ్' ద్వారా వినియోగదారులైన మహిళలు తమ అసలు ఫోన్ నంబర్‌కు లింక్ చేసే తాత్కాలిక 10 అంకెల నంబర్‌ను రూపొందించుకోవచ్చు. ఫీచర్ యాక్టివేట్ అయ్యాక ఈ తాత్కాలిక నంబర్ ఎస్సెమ్మెస్ రూపంలో వస్తుంది. దీన్ని ఏదైనా బీఎస్ఎన్ఎల్ అధీకృత రిటైల్ స్టోర్‌లో షేర్ చేయొచ్చు. అయితే, ఈ 10-అంకెల నంబర్ శాశ్వతం కాదు.. ఓటీపీ మాదిరిగా ఎప్పటికప్పుడు మారుతుంది. అందువల్ల వినియోగదారులు తమ ఫోన్ నంబర్ రీఛార్జి చేయాలనుకున్న ప్రతిసారీ తాత్కాలిక నంబర్‌ని జనరేట్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ఫీచర్ వల్ల ఆఫ్లైన్ రీఛార్జిల సమయంలో అదనపు రక్షణ లభించడం ద్వారా మహిళా వినియోగదారుల వ్యక్తిగత మొబైల్ ఫోన్ నంబర్‌లను ప్రైవేట్‌గా ఉంచుకోవచ్చు. టెలికాం కంపెనీలు తమ అధికారిక వెబ్‌సైట్‌లు, యాప్‌ల ద్వారా ఆన్‌లైన్ రీఛార్జ్ సౌకర్యాలను అందిస్తున్నప్పటికీ, ఇంటర్నెట్ కనెక్టివిటీ పరిమితంగా ఉన్న లేదా డిజిటల్ చెల్లింపులు అంతగా లేని గ్రామీణ ప్రాంతాల్లో, టైర్-3, టైర్-4 నగరాల్లో నివసించే మహిళలకు ఈ కవచ్ ఫీచర్ ఉపయోగకరంగా ఉంటుంది.
'కవచ్' యాక్టివేషన్ ఎలాగంటే?
మీ ఫోన్ నుంచి 1800 180 1503 లేదా 1500 నంబర్‌కు కాల్ చేయండి. కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్‌తో కనెక్ట్ అయ్యేందుకు 9 బటన్ నొక్కండి. కవచ్ ఫీచర్ యాక్టివేట్ చేయాలని అడగండి. సదరు ఎగ్జిక్యూటివ్ ఇచ్చిన సూచనలను పాటిస్తే మీకు 10 అంకెల తాత్కాలిక నంబర్ వస్తుంది. మీఫోన్ రీఛార్జ్ కోసం ఈ తాత్కాలిక నంబర్‌ను రిటైల్ స్టోర్‌లో ఇవ్వండి. బీఎస్ఎన్ఎల్ సెల్ఫ్ కేర్ యాప్ ద్వారా కూడా కవచ్ ఫీచర్‌ని యాక్టివేట్ చేసుకోవచ్చు.




# వార్.. బేర్

- మార్కెట్లు మళ్లీ బేజార్
- సెన్సెక్స్ 1300 పాయింట్లు డౌన్



**న్యూఢిల్లీ:**దేశీయ మార్కెట్లు బుధవారం భారీ నష్టాల్లో ముగిశాయి అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలు, ఇరాన్ యుద్ధం ద్రవ్యోల్బణం, వృద్ధిపైన ప్రభావం చూపుతుందన్న ఆందోళనలు మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దాంతో సెన్సెక్స్ 1300 పాయింట్ల మేర పతనమైంది. నిఫ్టీ 23,900 దిగువన ముగిసింది. ఉదయం సెన్సెక్స్ స్తబ్దుగా 78,238 వద్ద ప్రారంభమైంది (క్రితం ముగింపు 78,205). ఒక దశలో 78,324 గరిష్ఠానికి చేరింది. తర్వాత సూచీలు భారీగా పతనమయ్యాయి. సెన్సెక్స్ 1342 పాయింట్ల మేర కుంగి..76,863 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 394 పాయింట్లు క్షీణించి, 23,866 వద్ద ముగిసింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 19 పైసలు పడిపోయి 92.04గా ఉంది. నిఫ్టీ సూచీలో జియో ఫైనాన్షియల్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, సన్ ఫార్మా, కోల్ ఇండియా, ఎన్‌టీపీసీ షేర్లు రాణించాయి. బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్ , బజాజ్ ఫిన్‌సర్వ్, ఎం అండ్ ఎం, ఐషర్ మోటార్స్ స్టాక్స్ నష్టపోయాయి. పశ్చిమాసియాలో యుద్ధం ముగింపుపై స్పష్టత లేకపోవడం, చమురు ధరల్లో అస్థిరతలు, విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు కొనసాగడం నష్టాలకు దారితీశాయి.

**1000 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్**
పశ్చిమాసియాలో నెలకొన్న ఘర్షణలకు ముగింపు ఎప్పుడో తెలియని అనిశ్చితి బుధవారం మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దాంతో నేటి ట్రేడింగ్‌లో దేశీయ మార్కెట్ సూచీలు భారీ నష్టాలను చవిచూస్తున్నాయి సెన్సెక్స్ ఒకదశలో 1000 పాయింట్లు కోల్పోయింది. నిఫ్టీ 24వేల వద్ద కదలాడుతోంది. ఉదయం 11.50 గంటల సమయంలో సెన్సెక్స్ 943 పాయింట్లు క్షీణించి, 77,262 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 259 పాయింట్లు నష్టపోయి 24,002 వద్ద కదలాడుతోంది. నిఫ్టీ సూచీలో జియో ఫైనాన్షియల్, కోల్ ఇండియా, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, సన్ ఫార్మా, అదానీ ఫార్మా షేర్లు లాభాల్లో ఉన్నాయి. ఎంఅండ్ఎం, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్టాక్స్ నష్టాల్లో ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలతో మన మదుపర్లు ఒత్తిడికి గురవుతున్నారు. దాంతో నిన్నటి లాభాలకు బ్రేక్ పడింది. మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపారు. ఇక ఈ యుద్ధం త్వరలో ముగియొచ్చని ట్రంప్ చెప్పినప్పటికీ.. పశ్చిమాసియాలో దాడులు మాత్రం కొనసాగుతున్నాయి. ఈ పరిణామాలు ప్రభావం చూపించాయి. మరోవైపు విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. ముడిచమురు ధరలు మంగళవారం ఒక బ్యారెల్‌కు 10 శాతానికి పైగా తగ్గినా.. అస్థిరతలు మాత్రం ఇంకా కొనసాగుతున్నాయి.

# గూగుల్ క్రోమ్‌లో జెమినై..

## తెలుగు సహా ఎనిమిది భాషల్లో

**న్యూఢిల్లీ:**గూగుల్ తన క్రోమ్ బ్రౌజర్‌లో జెమినై సేవలను మరింత విస్తరిస్తోంది. గూగుల్ క్రోమ్‌లో ఎంపిక చేసిన మార్కెట్లలో జెమినై ఏఐ అసిస్టెంట్‌ను పరిచయం చేసిన గూగుల్.. తాజాగా భారత్ సహా మరికొన్ని దేశాలకు తీసుకొచ్చింది. క్రోమ్ సైడ్ ప్యానెల్‌లో కుడివైపు పై భాగంలో ఈ ఎక్స్‌టెన్షన్ కనిపిస్తుంది. దీని సాయంతో ఆ వెబ్‌పేజీలోని అంశాల గురించి జెమినై ద్వారా సమాధానాలు తెలుసుకోవచ్చు. దీంతో పాటు ఈ ఏఐ ఫీచర్‌ను తెలుగు, తమిళం సహా 8 ప్రాంతీయ భాషల్లో వినియోగించే సదుపాయాన్నీ గూగుల్ తీసుకొచ్చింది. ఇదే ఫీచర్‌ను 2025 సెప్టెంబర్‌లో అమెరికా సహా కొన్ని మార్కెట్లలో గూగుల్ అందుబాటులోకి తెచ్చింది. ఇప్పుడు భారత్, న్యూజిలాండ్ వంటి దేశాల్లో జెమినై అసిస్టెంట్ సేవలను ప్రారంభించింది. అయితే, అమెరికా వెర్షన్‌లో ఆటో బ్రౌజ్ ఫీచర్ ఉండగా.. ఇండియా వెర్షన్‌లో మాన్యువల్‌గా టాస్కులు నిర్వహించాల్సి ఉంటుంది. ప్రస్తుతానికి డెస్క్‌టాప్, ఐఓఎస్ యూజర్లకు తొలుత ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది. అత్యాధునిక జెమినై 3.1 ఏఐ మోడల్ క్రోమ్‌లో అందుబాటులో ఉంటుంది.



# అమెరికాలో రిలయన్స్ భారీ పెట్టుబడి

## : ప్రకటించిన ట్రంప్






**న్యూఢిల్లీ:**ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ అమెరికాలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైంది. టెక్సాస్‌లోని బ్రౌన్స్‌విల్లే ప్రాంతంలో రిలయన్స్ భాగస్వామ్యంతో భారీ చమురు శుద్ధి కేంద్రం ఏర్పాటుకానున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్ మొత్తం విలువ 300 బిలియన్ డాలర్లు అని వెల్లడించారు. ఈ మేరకు ఆయన ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. దాదాపు 50 ఏళ్ల తర్వాత అమెరికాలో కొత్త చమురు శుద్ధి కేంద్రాన్ని నిర్మిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. 300 బిలియన్ డాలర్ల ఈ ఒప్పందాన్ని చరిత్రాత్మకంగా అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు వల్ల వేలాది మందికి ఉద్యోగాలు రావడంతో పాటు టెక్సాస్ ఆర్థికపరంగా వృద్ధి చెందుతుందన్నారు. పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన భారత్‌లోని భాగస్వాములు, రిలయన్స్ ఇండస్ట్రీస్‌కి ట్రంప్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌తో అమెరికా ఇంధన ఉత్పత్తి పెరిగే అవకాశం ఉందని, ఎగుమతులు పెంచేందుకు సాయపడుతుందని వెల్లడించారు. ఇది ప్రపంచంలోనే అత్యంత పరిశుభ్రమైన శుద్ధి కర్మాగారం అవుతుందన్నారు.

# దేశీయంగా అధునాతన టార్పెడోల ఉత్పత్తి

## టీకేఎంఎస్‌తో వెమ్ టెక్నాలజీస్ జట్టు

**హైదరాబాద్:** మనదేశంలో అధునాతన హెవీ వెయిట్ టార్పెడో (నీటిలో ప్రయాణించే మిస్సైల్)లను ఉత్పత్తి చేయడానికి హైదరాబాద్‌కు చెందిన వెమ్ టెక్నాలజీస్.. అంతర్జాతీయ ఆయుధ దిగ్గజ సంస్థ టీకేఎంఎస్‌తో సహకార ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ 2 సంస్థల భాగస్వామ్య సంస్థ, మనదేశంలో అధునాతన హెవీ వెయిట్ టార్పెడోలను ఉత్పత్తి చేస్తుంది. వాటిని భారత నౌకాదళంలోని జలాంతర్గాములకు సరఫరా చేయడంతో పాటు, విదేశాలకూ ఎగుమతి చేస్తారు. ఈ టార్పెడోల ఉత్పత్తికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని, సాఫ్ట్‌వేర్ లైసెన్సులను టీకేఎంఎస్ అనుబంధ సంస్థ అట్లాస్ ఎలక్ట్రానిక్ అందిస్తుంది.



## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.15 | ₹ 5.17 |

## బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹ 1,48,200 | ₹ 1,61,680 |
|---|---|
| (22 క్యారెట్లు) | (24 క్యారెట్లు) |

## వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 2,90,000

# ఈ రణం.. వాతావరణానికి శాపం!




**న్యూఢిల్లీ:**ప్రపంచంలో జరుగుతున్న ఘర్షణల జాబితాలో అమెరికా, ఇజ్రాయెల్- ఇరాన్ యుద్ధం చేరింది. దీనివల్ల పర్యావరణపరమైన నష్టాలు కూడా తీవ్రస్థాయిలో పొంచి ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ యుద్ధం సుదీర్ఘకాలం సాగబోదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరంభంలో చెప్పారు. కానీ కొద్దిరోజులకే పరిస్థితి మారిపోయింది. పోరు ఎప్పటికి ముగుస్తుందో అర్థంకాని అయోమయ స్థితి నెలకొంది. పశ్చిమాసియాలో యుద్ధం మొదలైనప్పటి నుంచి మరణాల సంఖ్య, చమురు ధరలు, నౌకాయానంలో ఇబ్బందులు వంటి అంశాల గురించే ప్రపంచ దేశాలు చర్చించుకుంటున్నాయి. వాతావరణ కాలుష్యంపై పెద్దగా దృష్టి సారించడంలేదు. గల్ఫ్ ప్రాంతంలో ఉన్న ప్రత్యేక పరిస్థితుల వల్ల ఈ యుద్ధం పర్యావరణానికి పెను శాపంగా మారుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే ఆందోళనకర స్థాయిలో ఉన్న భూతాపాన్ని ఇది తీవ్రం చేయవచ్చని చెబుతున్నారు. ఫలితంగా మానవాళి భవిత ప్రమాదంలో పడుతుందంటున్నారు. 2023 అక్టోబరులో మొదలైన ఇజ్రాయెల్-గాజా ఘర్షణల్లో మొదటి 120 రోజుల్లోనే వెలువడిన గ్రీన్‌హౌస్ వాయువులు.. 26 దేశాల వార్షిక ఉద్గారాల కన్నా ఎక్కువని ఒక అధ్యయన నివేదిక పేర్కొంది. యుద్ధంలో దెబ్బతిన్న మౌలిక వసతుల పునర్నిర్మాణం వల్ల ఉత్పన్నమయ్యే ఉద్గారాలనూ లెక్కించుకుంటే అది 135 దేశాల వార్షిక ఉద్గారాలను మించి పోవచ్చని తెలిపింది. 'ఇనీషియేటివ్ ఆన్ జీహెచ్‌జీ ఎకౌంటింగ్ ఆఫ్ వార్' అంచనాల ప్రకారం ఇజ్రాయెల్-గాజా మూడేళ్ల ఘర్షణల వల్ల 230 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్బన్ డైఆక్సైడ్‌కు సమానమైన హానికారక ఉద్గారాలు వెలువడ్డాయి. ఇవి ఆస్ట్రియా, హంగరీ, చెక్ రిపబ్లిక్, స్లొవేకియాల ఉమ్మడి వార్షిక ఉద్గారాలతో సమానం. ఇందులో యుద్ధ ట్యాంకులు, ఫైటర్ జెట్‌లు, శతఘ్నుల వంటి ఆయుధాల వాటా 36 శాతంగా ఉంది. పోరాటాల వల్ల చెలరేగే కార్చిచ్చుతో జరిగే నష్టం దీనికి అదనం. 2024లో ఉక్రెయిన్‌లో 9,65,000 హెక్టార్ల అటవీ ప్రాంతంయుద్ధంతో జరిగే నష్టాలేవీ అధికారిక వాతావరణ నివేదికల్లో కనిపించడంలేదని నిపుణులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. భూతాపం కట్టడికి ఉద్దేశించిన పారిస్ ఒప్పందం ప్రకారం.. సైనిక ఉద్గారాల వెల్లడి పూర్తిగా స్వచ్ఛందమే. ఈ వెసులుబాటు వల్ల ప్రపంచవ్యాప్తంగా అనేకచోట్ల యుద్ధాలతో ముడిపడ్డ ఉద్గారాలతో కలిగే నష్టాలు లెక్కలు సరిగా నమోదు కావడంలేదు.
గల్ఫ్‌లో యుద్ధం ఎందుకంత ఆందోళనకరం?
గల్ఫ్ ప్రాంతంలో చమురు క్షేత్రాలు, ఆయిల్ రిఫైనరీలు, గ్యాస్ ప్రాసెసింగ్ కేంద్రాలు, ఇంధన నిల్వ కేంద్రాలు ఉన్నాయి. వాటిపై దాడి చేసినప్పుడు కార్బన్ డైఆక్సైడ్‌తోపాటు సల్ఫర్ డైఆక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్లు, క్యాన్సర్ కారక రేణువులు, విషతుల్య సేంద్రియ పదార్థాలు భారీగా విడుదలవుతాయి. పర్షియన్ గల్ఫ్ ప్రాంతం పాక్షికంగా సముద్ర సంధానతను కలిగి ఉంది. అందువల్ల అక్కడి నుంచి కాలుష్యకారకాలు త్వరగా తొలగిపోవు.ప్రస్తుత యుద్ధం కారణంగా నౌకలు సుదీర్ఘ ప్రయాణ మార్గాలను ఎంచుకోవాల్సి వస్తోంది. ఫలితంగా ఎక్కువ ఇంధనాన్ని మండించాల్సి వస్తోంది. ఇది మరిన్ని ఉద్గారాలకు దారితీస్తోంది. భారీ బంకర్ బస్టర్ బాంబులతో పెను దాడులు చేయడం వల్ల భారీగా కాంక్రీటు, శిలలు, లోహాలు విస్ఫోటం చెందుతున్నాయి. ఫలితంగా భారలోహాలు, విషతుల్య ఆమ్ల పదార్థాలతో కలిసిన ధూళి మేఘాలు వాతావరణంలోకి విడుదలవుతున్నాయి. దీనివల్ల భూగర్భ జలాలు విషతుల్యంగా మారుతున్నాయి. పర్యావరణ వ్యవస్థలు, నేల దెబ్బతింటున్నాయి. ప్రజారోగ్యానికి, జీవ వైవిధ్యానికి హాని కలిగిస్తున్నాయి. ఇరాన్ ఇప్పటికే తీవ్రస్థాయిలో వాతావరణ ఇబ్బందులను ఎదుర్కొంటోంది. తీవ్ర కరవు, నీటి వసతి కలిగిన తడి నేలలు పొడిబారడం, వాయు కాలుష్యం వంటి సమస్యలతో సతమతమవుతోంది.

**వనరుల మళ్లింపు..**

తాజా దాడుల నేపథ్యంలో దేశాలు కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు ఉద్దేశించిన వనరులను మళ్లిస్తాయన్న ఆందోళనలు కూడా ఉన్నాయి. అంతిమంగా ఇది.. పారిస్ ఒప్పంద లక్ష్యాలకు తూట్లు పొడుస్తుందన్న నిపుణులు హెచ్చరిస్తున్నారు. యుద్ధానంతరం పునర్నిర్మాణ ప్రక్రియలో వెలువడే ఉద్గారాలు దీర్ఘకాల వాతావరణ సమస్యల భారాన్ని పెంచుతుందంటున్నారు.

# 19 ఏళ్ల పైలట్ సాహసం.. రద్దీ రోడ్డుపై విమానం అత్యవసర ల్యాండింగ్

అమెరికాలో 19 ఏళ్ల ఓ పైలట్ సాహసం చేశాడు. ఇంజిన్‌లో సమస్య తలెత్తడంతో విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సివచ్చింది. ఈ క్రమంలో ఎలాంటి తడబాటుకు గురికాకుండా.. అత్యంత రద్దీగా ఉన్న రోడ్డుపై దాన్ని సురక్షితంగా ల్యాండ్ చేశాడు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. అసలేం జరిగిందంటే..ఫ్లోరిడాలోని ఇండియన్‌టౌన్ రోడ్‌లో ఈనెల 6న ఈ సంఘటన జరిగింది. సెస్నా 150ఉ విమానంలో 19 ఏళ్ల నికో బ్రే తన స్నేహితుడితో కలిసి పామ్ బీచ్ కౌంటీలో విమానంలో విహారానికి వెళ్లాడు. ఈ క్రమంలో ఇంజిన్‌లో సమస్య తలెత్తడంతో అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సిన పరిస్థితి వచ్చింది. దీంతో పైలట్ సాహసం చేసి రద్దీగా ఉన్న రోడ్డుపై విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేశాడు. ఈ క్రమంలో అందులో ఉన్నవారికి గానీ.. రోడ్డుపై వెళ్తున్న వారికి గాని ఎలాంటి గాయాలు కాలేదు. దీంతో పెద్ద ప్రమాదం తప్పినట్లయ్యింది. 2025లో పైలట్ లైసెన్స్ పొందిన బ్రే.. ఇప్పుడు ఫ్లైట్ ఇన్‌స్ట్రక్టర్‌గా పనిచేస్తున్నాడు. తొలుత ఏ1ఏ రోడ్డులో విమానాన్ని ల్యాండ్ చేయాలని భావించానని నికో బ్రే పేర్కొన్నాడు. కానీ ఆ మార్గం ఇరుకుగా ఉండటంతో ల్యాండింగ్‌కు ఇండియన్‌టౌన్ రోడ్‌ను ఎంచుకున్నట్లు తెలిపారు. ఆ సమయంలో ఓ ట్రక్ డ్రైవర్ ట్రాఫిక్‌ను క్లియర్ చేసి సాయం చేసినట్లు వెల్లడించాడు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతుండగా.. పైలట్ సాహసాన్ని ప్రశంసిస్తూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.



# ఆరోగ్యంగానే ఇరాన్ సుప్రీం లీడర్



టెహ్రాన్:ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా నియమితులైన మొజ్తాబా ఖమేనీ గాయపడినట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. వీటిని తాజాగా ఇరాన్ ఖండించింది. ఆయన ఆరోగ్యంగా, సురక్షితంగానే ఉన్నారని స్పష్టం చేసింది. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కుమారుడు యూసఫ్ ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. మొజ్తాబా గాయపడినట్లు వస్తున్న వార్తలు తన దృష్టికి వచ్చాయన్నారు. ఆయనతో టచ్‌లో ఉన్న తన స్నేహితులతో దీనిపై ఆరా తీసినట్లు వెల్లడించారు. అయితే, ఆయన క్షేమంగా, ఆరోగ్యంగానే ఉన్నారని వారు చెప్పినట్లు పేర్కొన్నారు. కాగా.. అమెరికా- ఇజ్రాయెల్ ఆపరేషన్ చేపట్టిన తొలి రోజులోనే మొజ్తాబా తన భార్య, తండ్రి ఖమేనీతో సహా పలువురు కుటుంబసభ్యులను కోల్పోయారు. ఈ దాడుల్లో ఆయన కూడా గాయపడినట్లు ఆ దేశ మీడియా పేర్కొంది. అయితే, ఆయన ఆరోగ్యానికి సంబంధించిన పూర్తి వివరాలను మాత్రం వెల్లడించలేదు. ఇదే క్రమంలో పశ్చిమాసియాలో భీకర పోరు కొనసాగుతోన్న క్రమంలో ఆయన బహిరంగంగా ఎక్కడా కన్పించలేదు. ప్రజలను ఉద్దేశిస్తూ వీడియో సందేశాన్ని కూడా విడుదల చేయలేదు. ఇటీవల సుప్రీం నేతగా ఎన్నిక అయినప్పటికీ.. మొజ్తాబా నుంచి గాని, ఆయన కార్యాలయం నుంచి గాని ఎలాంటి ప్రకటన రాలేదు. దీంతో ఆయన ఆరోగ్యంపై ఊహాగానాలు ఊపందుకున్నాయి. తాజాగా ఇరాన్ అధ్యక్షుడి కుమారుడి ప్రకటనతో వాటన్నింటికీ చెక్ పెట్టినట్లయ్యింది.

# రైల్వే కేటరింగ్‌కూ ఎల్‌పీజీ సెగ

## వెండర్లకు ఐఆర్‌సీటీసీ సూచనలు

దిల్లీ: దేశవ్యాప్తంగా వంటగ్యాస్ కొరత వెంటాడుతోంది. ముఖ్యంగా కమర్షియల్ సిలిండర్ల సరఫరా తగ్గడంతో హోటళ్లు, రెస్టారంట్లు మూతపడుతున్నాయి. తాజాగా ఈ ప్రభావం రైల్వే కేటరింగ్‌నూ తాకింది. దీంతో ఇండియన్ రైల్వే కేటరింగ్, టూరిజం కార్పొరేషన్ వెండర్లకు కీలక సూచనలు చేసింది. ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని కోరింది. రైల్వేస్టేషన్లలో ఉండే ఫుడ్ ప్లాజాలు, రిఫ్రెష్‌మెంట్ రూమ్‌లు, జనాహార్ కేంద్రాలకు ఐఆర్‌సీటీసీ మార్చి 10న ఓ అడ్వైజరీ జారీ చేసింది. ఎల్‌పీజీకి తీవ్రమైన కొరత ఏర్పడిన వేళ ప్రత్యామ్నాయ వంట పద్ధతులను అనుసరించాలని అందులో పేర్కొంది. ఎల్‌పీజీకి బదులు మైక్రోవేవ్‌లు, ఇండక్షన్ స్టవ్‌లు వినియోగించాలని తెలిపింది. పాసింజర్ డిమాండ్‌కు అనుగుణంగా రెడీ టూ ఈట్ ఫుడ్ ఐటెమ్స్‌ను తగినంత అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో వంటగ్యాస్ సరఫరా తగ్గింది. కృత్రిమ కొరతను నివారించడానికి కేంద్రం సిలిండర్ బుకింగ్ వ్యవధిని పెంచింది. ముఖ్యంగా గృహ వినియోగానికి ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్రం చమురు కంపెనీలకు సూచించింది. దీంతో కమర్షియల్ సిలిండర్లకు కొరత ఏర్పడింది. ఫలితంగా పలు నగరాల్లో హోటళ్లు, రెస్టారంట్లపై ప్రభావం పడింది. పలు హాస్టళ్లు, మెస్‌లు తమ మెనూల నుంచి కొన్ని ఆహార పదార్థాలను తొలగిస్తున్నాయి. కొన్నిచోట్ల గ్యాస్ సిలిండర్లకు బదులు కట్టెల పొయ్యిలు, బొగ్గు కుంపట్లను వినియోగిస్తున్నారు.



# ఇరాన్ క్లస్టర్ ఆయుధాలు వాడుతోంది

**న్యూఢిల్లీ:**ఇరాన్‌తో యుద్ధాన్ని త్వరలో ముగిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒకవైపు ప్రకటనలు చేస్తున్నా.. పశ్చిమాసియాలో ఆ ఛాయలు ఏమీ కనిపించడం లేదు. అమెరికా-ఇజ్రాయెల్ దాడులు.. ఇరాన్ ప్రతిదాడులు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు తమపై ఇరాన్ ప్రయోగించిన 300 బాలిస్టిక్ క్షిపణుల్లో సగం క్లస్టర్ బాంబుల్ని మోసుకొచ్చాయని నెతన్యాహు ప్రభుత్వం ఆరోపించింది. ఈ మేరకు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ వెల్లడించింది. యుద్ధం ప్రారంభమైన దగ్గరి నుంచి ఇజ్రాయెల్ వైపు ఇరాన్ (ఎతీజీని) క్షిపణులు దూసుకొస్తున్నాయి. మంగళవారం కూడా వాటిని అడ్డుకున్నామని, అయితే భారీ వార్‌హెడ్‌ను మోసుకొచ్చిన ఒక క్షిపణి మాత్రం జెరూసలెం సమీపంలో పేలిపోయిందని ఐడీఎఫ్ పేర్కొంది. దానికి సంబంధించిన దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ఆ వార్‌హెడ్ గాల్లో పేలిపోయి.. దాదాపు 10 కి.మీటర్ల వ్యాసార్థంలో చెల్లాచెదురుగా పడిపోయిందని తెలుస్తోంది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందారు. ఈ క్లస్టర్ బాంబులు ఇజ్రాయెల్ ఎయిర్ డిఫెన్స్‌లకు పెను సవాలుగా మారాయి. గతేడాది జూన్‌లో ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య జరిగిన 12 రోజుల యుద్ధంలోనూ ఈ క్లస్టర్ బాంబు ఆరోపణలు వచ్చాయి. ఇరాన్ కనీసం మూడుసార్లు ఇజ్రాయెల్ పైకి ఈ బాంబులను ప్రయోగించిందని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ వెల్లడించింది. ఫొటోలు, వీడియోల ఆధారంగా ఈ విషయాన్ని వెల్లడించింది. క్లస్టర్ ఆయుధాలనేవి గాల్లో విచ్చుకొని... ముక్కలు ముక్కలుగా విడిపోయి ఒకే సమయంలో భిన్న లక్ష్యాలను ఛేదిస్తాయి. అద్దం పగిలితే గాజుముక్కలు భిన్న కోణాల్లో పడి గుచ్చుకున్నట్లుగా అవి దూసుకెళ్తాయి. 24-32 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలపై వీటిని ప్రయోగించవచ్చు. మామూలు బాంబుల కంటే వీటి విధ్వంస ప్రభావం విస్తృతంగా ఉంటుంది. చిన్నచిన్న బాంబులుగా విచ్చుకుపోయి లక్ష్యాన్ని చేరే క్రమంలో పౌరనష్టం ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. అంతేగాకుండా.. వీటిలోని మరో ప్రధాన సమస్య విచ్చుకుపోయిన బాంబుముక్కల్లో కొన్ని అప్పటికప్పుడు పేలవు. కొద్దికాలం తర్వాత పేలే అవకాశం ఉంది. ఇలాంటి సందర్భాలే వీటిలో ఎక్కువ. యుద్ధం ముగిసిన తర్వాత కూడా వీటి ముప్పు ఉంటుంది.కాగా.. 2008లో 112 దేశాలతో సహా 12 ఇతర సంస్థలు క్లస్టర్ బాంబుల ఉత్పత్తి, నిల్వ, బదిలీ, వాడకంపై అంతర్జాతీయంగా నిషేధించినట్లు తెలిపే పేపర్లపై సంతకం చేశాయి. అయితే, ఇరాన్, ఇజ్రాయెల్, ఇండియా, అమెరికా, చైనా, రష్యా సహా పలు దేశాలు మాత్రం ఈ పత్రాలపై సంతకాలు చేసేందుకు నిరాకరించాయి.



# జనగణన పకడ్బందీగా పూర్తి చేయాలి

- ప్రతి ప్రభుత్వ పథకానికి ఈ గణన కీలకం
- రెండు దశల్లో జనగణన : కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, మార్చి 11 (జనం సాక్షి) :** జనగణన – 2027 ను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జనగణన 2027 పై సెన్సెస్ ఫర్ వెల్ఫేర్ పేరిట ఈ నెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జిల్లా సమీకృత కార్యాలయం సముదాయంలో చార్జ్ ఆఫీసర్లు, అదనపు చార్జీ ఆఫీసర్లుకు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. కలెక్టర్ హాజరై మాట్లాడారు. సెన్సెస్ చట్టం 1948 రాజ్యాంగ ప్రకారం ప్రభుత్వం జన గణన చేపడుతు ందని తెలిపారు. చార్జ్ ఆఫీసర్లుగా మున్సిపాలిటీలో కమిషనర్లు, మండలాల్లో తహసీల్దార్లు, అదనపు చార్జ్ ఆఫీసర్లుగా ఎంపీడీవోలు, మున్సిపాలిటీల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు ఉంటారని వెల్లడించారు. ఎన్యూమరేషన్ బ్లాక్‌లో దాదాపు 700 నుంచి 800 మంది ప్రజలు ఉంటారని తెలిపారు.
ఎన్యూమరేటర్, సూపర్ వైజర్లుగా ఉపాధ్యాయులను నియమించాలని సూచించారు. ఐదుగురు ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్ ఉంటారని తెలిపారు. ప్రతి మండలానికి ఒక టెక్నికల్ సహాయకులు ఉంటారని కలెక్టర్ పేర్కొన్నారు.రాష్ట్రంలో డిజిటల్ విధానంలో జరిగే మొదటి జనగణనని వెల్లడించారు. మొట్ట మొదటి స్వీయ జనగణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) అని వివరించారు. ఈ విధానంలో ప్రజలే తమ వివరాలు పోర్టల్ ద్వారా నమోదు చేసుకునే సదుపాయం ఉందని తెలిపారు.జిల్లా ప్రధాన గణన అధికారిగా కలెక్టర్, జిల్లా అదనపు గణన అధికారిగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా గణన అధికారిగా శ్రీనివాసాచారి ఉంటారని తెలిపారు. మొదటి దశలో మే 11 వ తేదీ నుంచి జూన్ 09 వ తేదీ వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారని, రెండో దశ ఫిబ్రవరి 2027 లో వ్యక్తుల వారిగా సమాచారం సేకరిస్తారని తెలిపారు. రాజ్యాంగం ప్రకారం జనగణన అనేది చాలా కీలకమైన అంశమని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలను రూపకల్పనకు, వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు జనగణన చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఆరోగ్య, అక్షరాస్యత, జనాభా, లింగ నిష్పత్తి, వలసలు, ఉపాధి నివాస స్థితి తదితర అంశాల వివరాలు జనగణనతో ప్రభుత్వం వద్ద ఉంటాయని వెల్లడించారు. దీంతో ప్రతి ప్రభుత్వ పనికి సంబంధించి ఈ వివరాలు కీలకమని స్పష్టం చేశారు. జనగణనలో పాల్గొని అధికారులు బాధ్యతాయుతంగా తమ కేటాయించిన విధులను నిర్వర్తించాలని, వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయించాలని ఆదేశించారు. రోజువారి ప్లాన్ సిద్ధం చేసి అమలు చేయాలని ఆదేశించారు.డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్ నుంచి స్టాటిస్టికల్ ఇన్వెస్టిగేటర్స్ శ్రేయ, సుమిత్ర హాజరై శిక్షణ ఇచ్చారు. ఇట్టి శిక్షణలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి వేగంగా, పారదర్శకంగా అమలు చేయాలి

- ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరాలి
- పాఠశాలల్లో మెనూ ప్రకారం భోజనం, ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు
- వైద్యులు సమయపాలన పాటించాలి: జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**తాండూరు, మార్చి 11 (జనం సాక్షి):** గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా, పారదర్శకతతో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాలల్లో మెనూ ప్రకారం భోజనం అందించాలని, ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు సమయపాలన పాటించాలని సూచించారు.
ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా తాండూర్ నియోజకవర్గం గౌతపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. గ్రామ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు అందుతున్న సేవలపై సమగ్ర చర్చ జరిగింది. గ్రామ పరిశుభ్రత, తాగునీరు, వీధి దీపాలు, మౌలిక వసతుల పరిస్థితిపై ఆరా తీశారు.
ప్రజల నుంచి వచ్చిన వినతులు స్వీకరించి, సమస్యల పరిష్కార చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా, పారదర్శకంగా అమలు చేయాలని, ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా చూడాలని, గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజలతో సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సేవల మెరుగుదల కోసం సమిష్టిగా కృషి చేయాలని అధికారులకు సూచించారు.
గౌతపూర్ పక్కనే ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు గణితం బోధించారు. కిచెన్‌ను పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందించాలని అధికారులకు ఆదేశించారు. చెంగోల్ గ్రామ పంచాయతీ పరిధిలోని మురికి కాలువలను పరిశీలించి, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, గ్రామంలో చెత్త సేకరణ జరగాలని సంబంధిత అధికారులకు సూచించారు.
తదనంతరం తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యాధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఐసీయూ, డయాగ్నోస్టిక్ సెంటర్, బ్లడ్ బ్యాంకు, ఎమర్జెన్సీ వార్డు, జనరల్ వార్డు, ఐసీటీసీ ల్యాబ్, గర్భిణీల చికిత్స కేంద్రం, మహిళా వార్డు తదితర విభాగాలను పరిశీలించారు. ఎంతమంది సిబ్బంది హాజరయ్యారు, ఎన్ని అంబులెన్సులు ఉన్నాయి అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అత్యవసర విభాగం సిబ్బంది అందుబాటులో ఉండాలని, శానిటేషన్ సిబ్బంది ఆసుపత్రిని శుభ్రంగా ఉంచాలని, ఓపీలో అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. మిషన్ భగీరథ వాటర్ సప్లై ఉందా, ఆసుపత్రిలోని సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రేణుకాదేవి, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆనంద్, తహసీల్దార్ తారా సింగ్, ఎంపీడీఓ విశ్వప్రసాద్, సర్పంచ్‌లు సృజన, నర్సమ్మ, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోపాటు నైపుణ్యం తప్పనిసరి

- టెక్నాలజీని అందుపుచ్చుకోవాలి
- అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్ కోర్సుల్లో చేరాలి
- విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా




**కరీంనగర్ బ్యూరో, మార్చి 11 ( జనంసాక్షి) :**
ప్రస్తుత రోజుల్లో విద్యతో పాటు వివిధ రకాల నైపుణ్యాలు ఎంతో ముఖ్యమని, అప్పుడే ఉపాధి మార్గాలు లభిస్తాయని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితారాణా అన్నారు. శాతవాహన యూనివర్సిటీలో జరిగిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు "అకాడమిక్ ఎంపవర్మెంట్ ప్రోగ్రాం" కార్యక్రమానికి ఉన్నత విద్యాశాఖ కమిషనర్ దేవసేనా, కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా యోగితా రాణా మాట్లాడుతూ... ప్రస్తుత ప్రపంచంలో మార్కులతో పనిలేదని, మంచి స్కిల్స్ కనబరిచిన వారే రాణించగలరని అన్నారు. రాష్ట్రంలోని ఎంపిక చేసిన ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో "అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్" (ఏ.ఈ.డి.పీ) కోర్సుల ద్వారా విద్యార్థులకు చదువుతోపాటు వృత్తివిద్య, నైపుణ్య రంగాల్లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గత ఏడాది 1200 మంది ఈ శిక్షణ పూర్తి చేసుకొని, పలు రంగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. ఈ ఏడాది 8 వేల మంది విద్యార్థులకు ఈ శిక్షణకు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో ఏఈడీబీ కోర్సులను ప్రవేశపెట్టాలని సూచించారు. ఏఈడిపి పై అధ్యాపకులకు త్వరలో శిక్షణ ఏర్పాటు చేస్తామని అన్నారు. కళాశాల ప్రిన్సిపాళ్లు విద్యార్థులను ప్రోత్సహించి ఏఈడిపి కార్యక్రమంలో 100 శాతం సీట్లను నింపాలని కోరారు. ఉన్నత విద్యాశాఖ కమిషనర్ దేవసేనా మాట్లాడుతూ... ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదని, విద్యార్థులు పలు రంగాల్లో శక్తి సామర్థ్యాలు చాటేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. కళాశాలల నుండి విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాలను నేర్చుకుని వెళ్లాలని తెలిపారు. ఏఈడిపి ద్వారా శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని కళాశాల విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యం నేర్చుకొని భవిష్యత్తులో స్థిరపడడానికి ఏఈ డిపి ఒక మంచి వేదిక అని అన్నారు. శ శాతవాహన వైస్ ఛాన్సిలర్ యు.ఉమేష్ కుమార్ మాట్లాడుతూ... ఏఈడిపి కార్యక్రమాల పై యూనివర్సిటీ పరిధిలోని కళాశాల ప్రిన్సిపాళ్లతో సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. తద్వారా అనేక మంది విద్యార్థులకు ఏఈడిపి కార్యక్రమం ద్వారా శిక్షణలు ఇప్పించి తీర్చిదిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, శాతవాహన రిజిస్ట్రార్ సతీష్ కుమార్ పాల్గొన్నారు.

### కృష్ణవేణి విద్యా సంస్థల్లో..

# పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు

- ఆటపాటలతో అదరగొట్టిన విద్యార్థులు



**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక కృష్ణవేణి విద్యాసంస్థలలో బుధవారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు నిర్వహించారు. బోన్ వేయాజ్–డే పురస్కరించుకొని గోదావరిఖనిలోని బృందావన్ గార్డెన్‌లో బోన్ వెయాజ్ డే( ఫేర్వెల్–డే) కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మంజుల శ్రీనివాస్ రెడ్డిని కృష్ణవేణి విద్యాసంస్థల ప్రధాన ఉపాధ్యాయుల అయిన రాజిరెడ్డి, (ఎం.కె.టి.ఎస్) సత్యనారాయణ (అడ్డగుంటపల్లి), సిరాజ్ బేగ్ (ఎన్టి.పి.సి) శైలజ (అయాన్),అకాడమిక్ ప్రిన్సిపాల్ రామకృష్ణ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాన్ని ముందుగా దీప ప్రార్థనతో ప్రారంభించారు. ఫేర్వెల్ డే ప్రాముఖ్యత గురించి పాఠశాల డైరెక్టర్ శ్రీ .శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పదోతరగతి వీడ్కోలు సమావేశం విద్యార్థులకు ఎంతో ముఖ్యమైనదేని, ఈ కార్యక్రమంలో విద్యార్థులు తన చిన్ననాటి స్మృతిలను గుర్తు చేసుకుంటారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థులు తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించి దీవెనలు తీసుకోవడం జరిగింది. తదంతరం విద్యార్థులు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.



# నూతన గవర్నర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, (జనంసాక్షి) :** లోక్‌భవన్‌లో తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్ హిజ్ ఎక్స్ లెన్సీ శివప్రసాద్ శుక్లా ప్రమాణ స్వీకార కార్యక్రమంలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి, సహచర మంత్రులతో కలిసి ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. నూతన గవర్నర్ కు మంత్రి శ్రీధర్ బాబు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

### ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా

# అవగాహన కార్యక్రమం

- కిడ్నీ ఆరోగ్యం పై జాగ్రత్తలు అవసరం
- కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డా.రామ్ చందర్



**కరీంనగర్ బ్యూరో, మార్చి 11 (జనంసాక్షి ) :** ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లోని మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో కిడ్నీ ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జీవనశైలి మార్పులు, మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధుల కారణంగా కిడ్నీ సమస్యలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డా.రామ్ చందర్ మాట్లాడుతూ, కిడ్నీలు మన శరీరంలో అత్యంత కీలక అవయవాలని, మధుమేహం, బీపీ ఉన్న వారు ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తరచూ పరీక్షలు చేయించుకోవడం, తగినంత నీరు తాగడం, ఉప్పు, ప్రాసెస్డ్ ఆహారాన్ని తగ్గించడం ద్వారా కిడ్నీ వ్యాధులను చాలా వరకు నివారించవచ్చు అని కాళ్ల వాపు, అలసట, మూత్రంలో మార్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. మెడికవర్ హాస్పిటల్స్ కరీంనగర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ... ప్రజల్లో కిడ్నీ వ్యాధుల పై అవగాహన పెంచడం అత్యంత అవసరమని, ముందస్తు పరీక్షలు, సరైన చికిత్స ద్వారా కిడ్నీ సమస్యలను నియంత్రించవచ్చుఅని మెడికవర్ హాస్పిటల్స్‌లో ఆధునిక సాంకేతికతతో నిపుణుల బృందం కిడ్నీ సంబంధిత చికిత్సలను అందిస్తోందని తెలిపారు.

# ఎస్బిఐ నూతన శాఖ ప్రారంభం



**మల్లాపూర్, మార్చి11(జనంసాక్షి):** మల్లాపూర్ మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకును డిప్యూటీ జనరల్ మేనేజర్ బిజయ్ కుమార్ సాహూ బుధవారం రోజున నూతన శాఖను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ శాఖను మండల ప్రజలు రైతులందరూ వ్యాపారస్తులు బ్యాంకింగ్ సేవను వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ గోదావరిఖని రవీందర్ కుమార్ సింగ్, బ్యాంకు మల్లాపూర్ బ్యాంకు మేనేజర్ కోడే టిసత్యనారాయణ, సెక్రటరీ శ్రీనివాస్, నాయకులు సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ ఉపసర్పంచ్ సోమరెడ్డి పాల్గొన్నారు.

# ఎండుతున్న పల్లె ప్రకృతి వనాలు

## పట్టించుకోని అధికారులు



**గంభీరావుపేట మార్చి 11(జనం సాక్షి) :** ప్రజలు అల్లదకరమైన వాతావరణం పచ్చదనాన్ని కల్పించేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం పల్లెల్లో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసింది వాటి నిర్మాణానికి లక్షలు ఖర్చు చేసి మొక్కలు నాటి సంరక్షణ చర్యలు చేపట్టింది కానీ నేటి ప్రభుత్వంలో క్షేత్రస్థాయిలో పల్లెల్లో ప్రకృతి వనాలు అధ్వానంగా మారాయి సరైన నిర్వహణ అధికారుల పర్యవేక్షణ లేక ప్రకృతి వనాలు ఎడారిగా మారాయి మొక్కలు దెబ్బతినకుండా కంచెలు ఏర్పాటు చేశారు మొక్కలకు నీరు పోయడం మర్చిపోయారు. కనీసం ఎండిపోయిన మొక్కల స్థానంలో వేరే మొక్కలు నాటకపోవడంపై ఆరోపణలు వస్తున్నాయి, రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో ప్రతి గ్రామంలో పల్లె పకృతి వనాలు ఏర్పాటు చేశారు.లక్షలు ఖర్చుచేసి పల్లెప్రకృతి వనాలు ఏర్పాటు చేసినప్పటికీ అధికారులు నిర్వహణను గాలికి వదిలేశారు.కొన్ని పల్లెప్రకృతి వనాల్లో పశువులు,మేకలు సంచరిస్తున్నాయి. మరికొన్ని పల్లె ప్రకృతి వనాల్లో మొక్కలకు నీరు అందక ఎండిపోయాయి. పల్లె ప్రకృతి వనాలను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పంచాయతీలకు అందించిన ట్రాక్టర్లు, నీటి ట్యాంకర్లు నిరుపయోగంగా మారాయి. ఇప్పటికైనా మండల అధికారులు చొరవ తీసుకొని పల్లెప్రకృతి వనాలపై దృష్టి సారించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో ఆర్మ్డ్ రిజర్వ్ పాత్ర కీలకం:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

- మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వృత్తి నైపుణ్యాలు మెరుగుపర్చుకోవాలి




**రాజన్న సిరిసిల్ల బ్యూరో, మార్చి 11 (జనం సాక్షి);** సాయుధ దళాల వార్షిక పునర్ ఉచ్చరణ (మోబిలైజేషన్) ముగింపు కార్యక్రమంలో భాగంగా బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పరేడ్ మైదానంలో నిర్వహించిన సాయుధ దళాల సమీకరణ కవాతు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పోలీస్ అధికారులు, సిబ్బంది తమ వృత్తి నైపుణ్యాలను మరింత మెరుగుపర్చుకోవాలని సూచించారు.శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్ పోలీసులతో పాటు ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం కూడా ఎంతో సమర్థవంతంగా పని చేస్తోందని, అదే ఉత్సాహంతో భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని సిబ్బందికి పిలుపునిచ్చారు. వార్షిక మోబిలైజేషన్ శిక్షణలో భాగంగా పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఆర్మ్స్ డ్రిల్, లాఠీ డ్రిల్, ఫుట్ డ్రిల్, సెర్మోనియల్ డ్రిల్, గార్డ్ మౌంటింగ్, మాబ్ ఆపరేషన్, ఫైరింగ్, నాకబంది, పికెట్స్, వీఐపీ బందోబస్త్ విధులు, ప్రిసనర్ మరియు క్యాష్ ఎస్కార్ట్ వంటి అంశాలపై శిక్షణ అందించినట్లు తెలిపారు.పోలీస్ ఉద్యోగం ఎంతో బాధ్యతాయుతమైనదని, మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో పోలీసులు తమ వృత్తి నైపుణ్యాలను మర్చిపోకుండా ఎప్పటికప్పుడు గుర్తు చేసుకుంటూ శారీరక దారుఢ్యం కాపాడుకోవాలని ఎస్పీ సూచించారు. ఇందుకు మోబిలైజేషన్ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.నిరంతరం విధుల్లో నిమగ్నమై ఉండే పోలీస్ అధికారులు, సిబ్బందికి వ్యక్తిగత,కుటుంబపరమైన మరియు శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని ఎస్పీ తెలిపారు. అంతకుముందు వార్షిక శిక్షణలో భాగంగా జిల్లాలో పని చేస్తున్న,అధికారులకు సిబ్బందికి సార్థపూర్ బెటాలియన్ లో గల ఫైరింగ్ రేంజ్ నందు ఇచ్చే ఫైరింగ్ శిక్షణను జిల్లా ఎస్పీ పర్యవేక్షించారు.అనంతరం ఎస్పీ కూడా ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం జరిగింది. ఎస్పీ వెంట అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్ఐలు, ఎస్ఐలు ఉన్నారు.

# పారదర్శక సేవలు సిటిజన్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 11 (జనం సాక్షి) :** పోలీస్ స్టేషన్లలో పారదర్శక సేవలు సిటిజన్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ యం. రాజేష్ చంద్ర,బాధితులకు సకాలంలో న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యతని, నూతన కానిస్టేబుళ్లను అనుభవజ్ఞుల మార్గదర్శకత్వంలో ఉత్తమ పోలీసులుగా తీర్చిదిద్దాలని, విధుల్లో చురుకుతనం, నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన పాటించాలని, సెక్షన్ ఇన్చార్జిల శిక్షణ కార్యక్రమంలో ఎస్పీ దిశానిర్దేశం చేశారు.జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలోని కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం నిర్వహించిన సెక్షన్ ఇన్చార్జిల ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ల పనితీరును మెరుగుపరచడం మరియు పర్యవేక్షణను బలోపేతం చేయడంలో భాగంగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల నుండి వచ్చిన సెక్షన్ ఇన్చార్జిలతో ఎస్పీ ముఖాముఖిగా మాట్లాడి, స్టేషన్లలో పిటిషన్ మేనేజ్‌మెంట్ సకాలంలో జరుగుతుందా లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది అందరినీ సమన్వయం చేసుకుంటూ, ఎటువంటి పక్షపాతం లేకుండా పని విభజన జరగాలని సూచించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సెక్షన్ ఇన్చార్జిలకు ఆదేశాలు జారీ చేశారు.
సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి పౌరుడికి సిటిజన్ ఫ్రెండ్లీ పోలీసింగ్ పద్ధతిలో ఏకరూప నాణ్యమైన సేవలు అందించాలని, సూచించారు. విచారణ ప్రక్రియలో పారదర్శకత పాటించినప్పుడే పోలీస్ శాఖపై ప్రజల గౌరవం మరింత పెరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా సీనియర్ సిబ్బంది తమ అనుభవాన్ని ఉపయోగించి కొత్తగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు సరైన మార్గదర్శకత్వం అందించి వారిని ఉత్తమ పోలీసులుగా తీర్చిదిద్దాలని కోరారు. ప్రతిరోజు విధులకు హాజరయ్యే ముందు ఆ రోజు చేయాల్సిన పనులను సరైన ప్రణాళికతో సిద్ధం చేసుకుంటే పని ఒత్తిడి తగ్గి, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించవచ్చని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి, పీసీఆర్ సీఐ నరేష్, జిల్లాలోని వివిధ సెక్షన్ ఇన్చార్జిలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# డబ్బులు ఇస్తేనే ఉపాధి కూలీలకు పని?

- రాజకీయ, అధికారుల అండదండలతో ఫీల్డ్ అసిస్టెంట్ దందా ఆరోపణలు
- నిరుపేదలకు అందని ఉపాధి హామీ పని దినాలు

**ముత్తారం మార్చి 11(జనంసాక్షి) :** ముత్తారం మండలంలోని ఓ గ్రామంలో ఉపాధి హామీ పథకం అమలులో తీవ్ర అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలు బలంగానే వినిపిస్తున్నాయి. పని చేయడానికి డిమాండ్ నమోదు చేయాలంటే ఫీల్డ్ అసిస్టెంట్‌కు డబ్బులు ఇవ్వాల్సి వస్తోందని ఉపాధి కూలీలు ఆరోపిస్తున్నారు. డబ్బులు ఇచ్చిన వారికే పని దినాలు నమోదు చేసి,ఇవ్వలేని పేద కూలీలను పక్కన పెడుతున్నారని గ్రామస్థులు చెబుతున్నారు. ప్రభుత్వం పేదలకు ఉపాధి కల్పించేందుకు అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకం కొందరి చేతుల్లో దందాగా మారిందని స్థానికులు విమర్శిస్తున్నారు. కొంతమంది రాజకీయ అధికారుల అండదండలతో ఫీల్డ్ అసిస్టెంట్ ఈ వ్యవహారాన్ని కొనసాగిస్తున్నా డని ఆరోపణలు వస్తున్నాయి. దీంతో నిజంగా పని చేయాలనుకునే పేద కూలీలు రోజులు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుస్తోంది.కొంతమంది కూలీలు డబ్బులు ఇవ్వలేక పని దొరకక రోజులు ఖాళీగా గడుపుతున్నామని వాపోతున్నారు. ప్రభుత్వ పథకం ఉన్నప్పటికీ గ్రామంలో నిరుపేదలకు పూర్తి స్థాయిలో పని దొరకడం లేదని గ్రామస్థులు అంటున్నారు.అంతేకాకుండా ఇట్టి విషయాన్ని ఎవరికైనా చెప్తే ఏం జరుగుతుందో అని కూలీలు భయభ్రాంతులకు గురవుతున్నారు.ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో జరుగుతున్న అవకతవకలపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు

# డంప్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం



- మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ
- ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా యార్డ్ సందర్శన
- బయోమైనింగ్ వేగవంతం.. ప్రజల ఇబ్బందులు తొలగిస్తాం

**కరీంనగర్ బ్యూరో, మార్చి 11 (జనం సాక్షి):** కరీంనగర్ పట్టణంలో డంప్ యార్డు ప్రజలకు పెద్ద సమస్యగా మారిందని, త్వరలోనే దీనికి శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, కార్పొరేటర్లతో కలిసి మంత్రి కరీంనగర్ నగరపాలక సంస్థ డంపింగ్ యార్డును సందర్శించారు.డంప్ యార్డులో బయోమైనింగ్ ప్రక్రియ, యంత్రాల పనితీరును తనిఖీ చేసి పరిశీలించారు. పేరుకుపోయిన చెత్త టన్నుల వివరాలు, ప్రక్షాళన చర్యలపై కమిషనర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. డంప్ యార్డు ప్రక్షాళనను వేగవంతం చేసి స్థానిక ప్రజల ఇబ్బందులు తొలగించేలా చర్యలు తీసుకోవా లని అధికారులను ఆదేశించారు.
ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. పెద్ద నగరాల్లో చెత్త సేకరణ, తరలింపు సమస్యగా మారిందని, రాష్ట్ర ప్రభుత్వం వీటి ప్రక్షాళనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు డంప్ యార్డు సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లామని, దానికి శాశ్వత పరిష్కారం చూపాలని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. వరంగల్, కరీంనగర్ డంప్ యార్డు సమస్యకు ప్రత్యేక విధానం తీసుకొని రెండు నగరాల మధ్య ఏర్పాటు చేస్తామని తెలిపారు. బుధవారం డంప్ యార్డును స్వయంగా పరిశీలించిన సమయంలో స్మార్ట్ సిటీలో ఏర్పాటు చేసిన బయోమైనింగ్ ప్రక్రియ ఆలస్యం అవుతుందని, ప్రత్యేక శ్రద్ధతో వేస్ట్ మేనేజ్‌మెంట్ విషయంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పేరుకుపోయిన చెత్తతో పాటు కొత్తగా వచ్చే చెత్తను ప్రక్షాళన చేసే ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. డంప్ యార్డు సమస్యపై రాష్ట్ర ముఖ్యమంత్రికి నివేదిస్తామని, త్వరలోనే ప్రజల ఇబ్బందులు తొలగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, స్థానిక కార్పొరేటర్లు టేల భూమయ్య, పలువురు నగరపాలక సంస్థ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
12 మార్చి 2026



### శేరిలింగంపల్లి జోన్ కార్యాలయంపై

# మళ్ళీ ఏసీబీ దాడులు

## ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్న టౌన్ ప్లానింగ్ అవినీతి చిట్టాలు

### శేరిలింగంపల్లి జోన్ ఏసిపి నేతృత్వంలో అక్రమ ఓసిలు!?

**శేరిలింగంపల్లి, మార్చి 11 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయం అక్రమాల ఊబిలో చిక్కి నేడు అవినీతి నిరోధక శాఖా దృష్టిలో ముందు వరుసలో ఉండడం విశేషం. ఈ నెల 7న అకస్మాత్తుగా ఎసిబి రంగారెడ్డి జిల్లా డిఎస్పి స్థాయి ఉన్నతాధికారి పర్యవేక్షణలో ఇంజనీరింగ్, శానిటేషన్, ప్రత్యేకించి టౌన్ ప్లానింగ్ విభాగం పై ముమ్మర దాడులు కొనసాగించి ఎంతో విలువైన సమాచారాన్ని వారు సేకరించినట్లు విశ్వాసనీయ సమాచారం. ఇందులో భాగంగా అనేక ఫైలు అనుమానాస్పదంగా కనిపించడంతోపాటు పలు కేసులలో ప్రైవేటు వ్యక్తుల ద్వారా పొంతనలేని ఆర్థిక లావాదేవీలు కొనసాగినట్లు ఏసిబి అధికారులు గుర్తించడం జరిగింది. ప్రధానంగా డిసెంబర్ 2025 నుండి మూడు నెలల కాలవ్యవధిలో 285 భవన నిర్మాణ అనుమతులకు సంబంధించిన దరఖాస్తులు అందగా అందులో 134 అనుమతులకు ఉత్తర్వులు జారీ కాగా 21 దరఖాస్తులు తిరస్కరించబడ్డాయి. మరో 63 అర్జీలు వివిధ స్థాయిలలో పరిశీలనలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అయితే ఇవి కేవలం నిబంధనల ప్రకారం బహిర్గతమైన ఫైళ్ల సమాచారమని, కానీ దొడ్డిదారిన జరిగిన అనుమతులు, పరోక్ష మద్దతులకు సంబంధించిన ఫైళ్లకు సంబంధించి అతీగతి లేకపోవడంపట్ల ఏసిబి అధికారులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగా పెండింగ్‌లోవున్న 63 దరఖాస్తులలో 21 సెక్షన్ ఆఫీసర్ వద్ద, 25 శేర్లింగంపల్లి ఏసిపి వద్ద, 22 సర్కిల్ డిప్యూటీ కమిషన్ వద్ద పరిశీలనలో ఉన్నట్లు తేలింది. ఇందులో ఏసిబి అధికారులకు ఎదురైన సవాళ్లలో ప్రధానంగా కొన్ని దరఖాస్తులకు నోటీసులు జారీ చేసి రెండవ నోటీసులు జారీ చేయకపోవడం, కొన్నింటికి రెండవసారి నోటీసులను జారీ చేసినా వాటిపై పెద్దగా చర్యలు తీసుకోకపోవడం, మరికొన్ని ఫైళ్ళలో ప్రైవేటు వ్యక్తుల ప్రాతినిధ్యం, దొడ్డిదారి ఆర్థిక లావాదేవీలు స్పష్టంగా కనిపించడం తీవ్ర కలకలం రేపింది. ఓ దశలో శేరిలింగంపల్లి డివిజన్ జెవి కాలనీ పరిధిలోని ఎనిమిది వందల గజాల ఓ భారీ అక్రమ నిర్మాణానికి సంబంధించిన సమాచారం కనిపించకుండా పోవడం ఏసిబి అధికారులను విస్తుపోయేలా చేసిందని వినికిడి. దీంతో ఓ రోజంతా సోదాలను నిర్వహించిన ఏసిబి అధికారులు సంతృప్తి చెందకపోవడంతో శనివారం తెల్లవారుజాము వరకు నిరాటంకంగా వివిధ ఫైళ్ళ తనిఖీలను నిర్వహించినట్లు సమాచారం. ఏసిబి అధికారుల ప్రాథమిక అంచనా ప్రకారం... శేరిలింగంపల్లి టౌన్ ప్లానింగ్ విభాగంలో భారీ స్థాయిలో అక్రమాలు చోటుచేసుకున్నాయని, ఎవరికి తోచిన స్థాయిలో వారు భవన నిర్మాణ అనుమతుల విషయంలో తమతమ అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు తేలడంతో రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టమైన నివేదికను అందించడం ద్వారా అవినీతి జలగలపై కొరడా జులిపించడానికి సిద్ధమైనట్లు తెలిసింది.

శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయం నుండి అనేక ఫైళ్లను తీసుకెళ్లిన ఏసిబి అధికారులు వాటి ముమ్మర తనిఖీలను కొనసాగిస్తూ ఎన్నో అనుమానాలకు తగిన సమాధానాలను రాబట్టడానికి బుధవారం మరోసారి శేరిలింగంపల్లి జోన్ కార్యాలయంపై దాడులను కొనసాగించారు. ప్రధానంగా శేరిలింగంపల్లి జోన్ ఏసిపి శ్యాం కుమార్ నేతృత్వంలో అనేక ఆక్యుపేషన్ సర్టిఫికెట్లు బయటకు వచ్చినట్లు తేలడంతో ఇతర కీలక అంశాలపై నిఘాపెట్టిన అధికారులు ఆ దిశగా అనుమానం వచ్చిన ప్రతి ఫైలును తమ స్వాధీనంలోకి తీసుకొని వాటి పై పరిశోధన కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో దశాబ్దాలుగా నిండిపోయిన అవినీతి, విచ్చలవిడితనం తప్పకుండా కూకటివేళ్లతో సహా బట్టబయలవుతుందని శేరిలింగంపల్లి వాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఏసిబి అధికారుల దాడులతోనైనా శేరిలింగంపల్లికి పట్టిన అవినీతి దరిద్రం పూర్తిగా వదిలిపోతే బాగుంటుందని ప్రతి ఒక్కరూ కోరుతుండడం శేరిలింగంపల్లి అవినీతి స్థాయిని స్పష్టం చేస్తుంది.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను సన్మానించిన జిల్లా కలెక్టర్

### మహిళలు ప్రతిరంగంలో ముందుండాలి జిల్లా కలెక్టర్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 11 (జనం సాక్షి) :** జిల్లా వయోవృద్ధుల, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారిత కేంద్రం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం బుధవారం కామారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు స్వతంత్రంగా అభివృద్ధి చెందుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి సమాజంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. పురుషులతో సమానంగా మహిళలు విద్య, ఉద్యోగం, ఉపాధి, క్రీడలు తదితర అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, దేశ స్థాయిలో విద్య, ఉద్యోగం, ఉపాధి, క్రీడా రంగాల్లో, స్వచ్ఛంద సంస్థల కు చెందిన ప్రతిభ కనబరిచిన మహిళలను సన్మానించారు. ఐడీఓసీలోని వివిధ విభాగాలకు చెందిన మహిళల కోసం ఆటలు, పాటలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. మొత్తం 150 మంది మహిళలను జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శాలువాలు, ప్రశంసా పత్రాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని, సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు. సోనియా శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద మహిళలకు స్వయం ఉపాధి పొందేందుకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో టైలరింగ్, మగ్గం వర్క్ లో శిక్షణ ఇవ్వడమే కాకుండా, ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగస్వామ్యమై పేద మహిళలకు టైలరింగ్ లో శిక్షణ ఇచ్చిన సోనియా శంకరును అభినందించారు. ఆమెను శాలువాతో సన్మానించి జ్ఞాపకను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద మున్సిపల్ చైర్‌పర్సన్ సీమా సెట్‌కార్, వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి, ఐసీడీఎస్ సీడీపీఓలు, సూపర్వైజర్లు, అడిషనల్ డీఆర్‌డీఓ విజయలక్ష్మి, డీపీఆర్ఓ తిరుమల, సీడబ్ల్యూసీ సభ్యురాలు స్వర్ణలత, జిల్లా మహిళా సాధికారత కేంద్ర సిబ్బంది శారద, తులసి, సౌందర్య, అరుణ్ కుమార్, బాల రక్షాభవన్ అధికారి స్రవంతి, చిల్డ్రన్ హోమ్ సూపరింటెండెంట్ సిబ్బంది, సఖి కేంద్రం సిబ్బంది కవిత తదితరులు పాల్గొన్నారు.



## రైల్వే పట్టాలపై వ్యక్తి మృతి.. కేసు నమోదు

**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాపూజీ నగర్ ప్రాంతానికి చెందిన షేక్ మహెబూబ్ (45) రైల్వే పట్టాలపై మృతిచెందిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం షేక్ మహెబూబ్ కూలి పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఆయనకు 22 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. కుటుంబ సమస్యల కారణంగా గత 15 సంవత్సరాలుగా తన కుమార్తెతో కలిసి నివసిస్తున్నాడు. ఈ ఈనెల 10న రాత్రి సుమారు 7:30 గంటల సమయంలో నిద్రలో లేచి మూత్ర విసర్జన కోసం ఇంటికి సమీపంలోని రైల్వే ట్రాక్ వద్దకు వెళ్లినట్లు సమాచారం. బుధవారం ఉదయం సుమారు 08:00 గంటల సమయంలో మృతుని తల్లి మహ్మద్ ఫాతిమా బంధువు మహ్మద్ సల్మాన్ సమాచారాన్ని చూసి, షేక్ మహెబూబ్ రైల్వే పట్టాలపై మృతిచెందినట్లు తెలియజేశారు. దీనితో ఫిర్యాదుదారుడు మహ్మద్ ఫాతిమా కుటుంబ సభ్యులతో కలిసి ప్రభుత్వాసుపత్రికి వెళ్లి చూడగా, తన కుమారుడు షేక్ మహెబూబ్ మృతిచెందినట్లు గుర్తించారు. తన కుమారుడు నిద్ర మబ్బులో మూత్ర విసర్జన కోసం రైల్వే పట్టాల వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు రైలు పట్టాలపై పడి మృతి చెందడని, ఈ మరణంపై ఎలాంటి అనుమానం లేదని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై మనోహర్ తెలిపారు.

**రామగుండం నియోజకవర్గంలోని గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో రోగులు, వారి బంధువులకు తక్కువ ధరలో నాణ్యమైన ఆహారం అందించేందుకు ఏర్పాటు చేసిన ఇంద్ర మహిళా శక్తి క్యాంటిన్‌ను బుధవారం ఎమ్మెల్యే ఎం. రాజ్ ఠాకూర్ ఘనంగా ప్రారంభించారు.**

## 166 సీనియర్ సిటిజన్ కేసుల పరిష్కారం

- వయో వృద్ధులు తమ ఫిర్యాదులను ముందుగా ఆర్డీఓ వద్ద నమోదు చేయాలి
- సీనియర్ సిటిజన్ కేసుల పరిష్కారం పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,మార్చి 11(జనంసాక్షి) :** జిల్లాలో సీనియర్ సిటిజన్‌ల నుండి వచ్చిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరిస్తున్నామని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి బుధవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.జిల్లాలోని వయో వృద్ధుల నుండి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత రెవెన్యూ ట్రిబ్యునల్‌ల ద్వారా పరిశీలించి పరిష్కరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి ఆర్‌డీఓ కార్యాలయంలో 130 కేసులు నమోదు కాగా వాటిలో 121 కేసులు పరిష్కరించగా 9 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, మంథని ఆర్‌డీఓ కార్యాలయంలో 28 కేసులు నమోదు కాగా వాటిలో 26 కేసులు పరిష్కరించగా 2 కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు, అలాగే అప్పిలేట్ కేసులు 19 నమోదు కాగా అన్ని 19 కేసులు పూర్తిగా పరిష్కరించబడినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విధంగా జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 166 కేసులకు పరిష్కారం చూపినట్లు పేర్కొన్నారు.సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టం ప్రకారం వృద్ధుల ఫిర్యాదులను ట్రిబ్యునల్‌లో క్షుణ్ణంగా విచారించి, తల్లిదండ్రుల పోషణ బాధ్యత పూర్తిగా వారి పిల్లలదేనని స్పష్టం చేస్తూ అవసరమైన ఆదేశాలు జారీ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలను పాటించని పక్షంలో చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ రోజు కొట్టె రాజయ్య, రాయమల్లు (96) ఇచ్చిన ఫిర్యాదు మేరకు తనకు ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నప్పటికీ ప్రస్తుతం ఎవరూ తనను పట్టించుకోవడం లేదని తెలియజేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ గారు కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. రాజయ్య గారి పేరుపై ఉన్న భూమిని వారికే అమ్ముకునే హక్కు ఉందని, ఆ భూమి ద్వారా వచ్చే డబ్బును రాజయ్య గారి పేరుపై బ్యాంకులో జమ చేసి భద్రపరచాలని ఆదేశించారు. అలాగే తల్లిదండ్రుల పోషణ మరియు సంరక్షణ పూర్తి బాధ్యత కుమారులదేనని, ఈ నిబంధనలను ఉల్లంఘించినట్లయితే చట్టరీత్యా శిక్షలు తప్పవని కుటుంబ సభ్యులకు హెచ్చరించారు.వయో వృద్ధులు తమ పిల్లలు సరైన విధంగా చూసుకోవడం లేదనే ఫిర్యాదులను ముందుగా సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ) వద్ద నమోదు చేయాలని, అక్కడ సమస్య పరిష్కారం కాని పక్షంలో జిల్లా కలెక్టర్ వద్ద ఫిర్యాదు చేయాలని కలెక్టర్ సూచించారు. నేరుగా జిల్లా కలెక్టర్ వద్ద ఫిర్యాదు నమోదు చేయకుండా ఈ విషయాన్ని వయో వృద్ధులు గమనించాలని తెలిపారు.

### వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో

## రైతులకు సబ్సిడీ కింద ట్రాక్టర్ పనిముట్ల పంపిణీ

- ప్రజా ప్రభుత్వంలోనే రైతులకు మేలు జరుగుతుంది
- పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణా రావు

**పెద్దపల్లి,మార్చి 11(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ యాంత్రికరణ పనిముట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి నియోజకవర్గంలోని రైతులకు మొత్తం 103 యూనిట్లకు గాను 1 కోటి 11 లక్షల రూపాయల విలువ గల సబ్సిడీతో 63 మంది లబ్ధిదారులైన రైతులకు రోటోవేటర్లు, గడ్డి కట్టలు కట్టే యంత్రాలను పంపిణి చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.కోటి 11 లక్షల రూపాయల సబ్సిడీతో రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. రాబోవు రోజుల్లో రైతులకు ఇబ్బంది రాకుండా అనుభవాన్ని రంగరించి కార్యక్రమాలు నడిపిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమాన్ని బందు పెట్టి పోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రైతులకు వ్యవసాయ యాంత్రికరణ పనిముట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. రైతులు నానో యూరియా, నానో డిఏపి, నానో పొటాష్ వాడాలని సూచించారు. అలాగే కేజీ వీల్స్ ట్రాక్టర్లతో రోడ్లు నాశనం అవుతున్నాయని అన్నారు. కేజీ వీల్స్ కు పట్టీలు పెట్టుకోవాలని సూచించారు. రోడ్డుపై కేజీ వీల్స్ తో నడిచే ట్రాక్టర్లకు మొదటిసారి 5 వేల రూపాయలు, రెండవసారి పదివేల రూపాయలు జరిమాన, మూడవసారి కేసు నమోదు చేయడం, బండిని సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్. శ్రీనాథ్, మార్కెట్ చైర్మన్లు,పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచ్ లు, ఏ ఓ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## కంకర తేలిన రోడ్డుతో అవస్థలు

- ముదిమాణిక్యం నుండి గునుకులపల్లె వరకు నరకంగా మారిన రోడ్డు..
- నిధులు మంజూరు చేసి తారు రోడ్డు వేయించాలని మంత్రికి విజ్ఞప్తి

**చిగురుమామిడి మార్చి 11(జనంసాక్షి):** మండలంలోని ముదిమాణిక్యం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి అరకాలపల్లె మీదిగా గునుకులపల్లె గ్రామ ప్రధాన రహదారికి వెళ్లే రెండు కిలోమీటర్ల దూరం తారురోడ్డుపై కంకర తేలి పెద్ద పెద్ద గుంతలు పడటంతో ప్రయాణికు లు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు.కంకర తేలిన రోడ్డుపై ప్రయాణం సాగించాలంటే నరకయాతన పడాల్సివస్తుందని పలుగ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కంకర, గుంతలరోడ్డపై ప్రయాణం సాగిస్తుండటంతో ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కిందపడి పోవడంతోపాటు వాహనాలు చెడిపోతున్నట్లు సామాజిక సేవకుడు జేరిపోతుల రాజు (జెపిఆర్), ముంజ వెంకన్న, బోయిని బిక్షపతిలు తెలిపారు.ఎన్నో ఏండ్ల కింద నిర్మించిన తారు రోడ్డు పూర్తిగా ప్రమాదకరంగా మారిందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ వెంటనే నిధులు మంజూరు చేసి తారు రోడ్డు నిర్మాణానికి కృషి చేయాలని జేరుపోతుల రాజు విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా రాత్రి వేళల్లో కంకర రాళ్లు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనాలు వెళ్ళినప్పుడు కంకర రోడ్లపై నుండి దుమ్ము ధూళి లేచి ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రయాణికులు ఈ రోడ్డుగుంట వాహనదారులు నెమ్మదిగా వెళ్లాలని రాజు విజ్ఞప్తి చేశారు.

## 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- ప్రజా ప్రతినిధులు పారదర్శకంగా బాధ్యతతో పని చేయాలి




**పెద్దపల్లి,మార్చి 11(జనంసాక్షి) :** 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని మనమంతా విజయవంతం చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.బుధవారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రంగాపూర్ లోని రాధాకృష్ణ ఏసీ కన్వెన్షన్ హాల్‌లో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికపై స్థానిక సంస్థ ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ 99 రోజుల కార్యక్రమం మార్చి 6 నుంచి జూన్ 12 వరకు కొనసాగుతుందని, సర్పంచ్ నుంచి మంత్రి వరకు ప్రతి ఒక్కరూ స్థానికంగా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకుంటూ క్షేత్రస్థాయి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించుకోవాలని మంత్రి సూచించారు.రాబోయే వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడ త్రాగు నీటి ఎద్దడి రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. 99 రోజుల కార్యాచరణలో వివిధ శాఖల ద్వారా చేపట్టే కార్యక్రమాలలో భాగంగా సంబంధిత సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి ప్రజా ప్రతినిధులకు సూచించారులిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సర్పంచ్, మున్సిపల్ ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలు, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గురించి అవసరమైన అవగాహన అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ శిక్షణ కార్యక్రమం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ మహంకాళి స్వామి, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ లు, సర్పంచులు, సంబంధిత జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ప్రతినిధులకు ఎలాంటి లోటు రాకుండా చూడాలి : జాయింట్ కలెక్టర్లు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనం సాక్షి) :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 12వ తేదీన కళాభారతిలో సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, చైర్మన్లు, మేయర్లకు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమానికి సంబంధించి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశాల మేరకు బుధవారం అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్ ఏర్పాట్లను పరిశీలించారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు, అలాగే 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేందుకు గురువారం (ఈ నెల 12వ తేదీన) కొత్తగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నారని ఈ శిక్షణ కార్యక్రమం ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సంబంధించిన అంశాలపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు అదనపు కలెక్టర్లు మదన్ మోహన్, విక్టర్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వీణ, డీపీఓ మురళీ అధికారులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులకూ ప్రభుత్వ ఉద్యోగుల హెల్త్ స్కీం

- సీఎంతో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటాం
- టిడబ్ల్యూజెఎఫ్ నాయకులతో వైద్య ఆరోగ్యశాఖమంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, మార్చి11 :** ప్రభుత్వ ఉద్యోగులకు అమలుచేస్తున్న ఆరోగ్య పథకాన్ని జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకూ వర్తింపజేసే అంశంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత అంశం ప్రభుత్వం దృష్టిలో ఉందన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం అమలు చేస్తున్న హెల్త్ స్కీం ను జర్నలిస్టులు, వారి కుటుంబాలకు అమలు చేయాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) బృందం బుదవారం మినిస్టర్స్ క్వార్టర్స్ లో మంత్రి దామోదర్ రాజనర్సింహ ను కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ, జర్నలిస్టుల అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రితో చర్చించి హెల్త్ పాలసీపై నిర్ణయం తీసుకుంటామన్నారు. మంత్రిని కలిసినవారిలో టి డబ్ల్యూ జె ఎఫ్ ఉపాధ్యక్షులు బి.రాజశేఖర్, గుడిగ రఘు, కార్యదర్శులు ఈ.చంద్ర శేఖర్, బి జగదీశ్వర్ ఉన్నారు.

## సానిటరీ ప్యాడ్స్ డిస్పోజబుల్ మిషన్స్ డొనేషన్





**కరీంనగర్ :** ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తేదీ. 11.03.2026 ప్రభుత్వ ఉన్నత పాఠశాల కుమ్మరి వాడి మరియు కోతి రాంపూర్ పాఠశాలల్లో సానిటరీ ప్యాడ్స్ డిస్పోజబుల్ మిషన్ వినియోగం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రతిమ ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ బోయినపల్లి హరిణి గారు హాజరై సానిటరీ ప్యాడ్స్ డిస్పోజల్ మిషన్ డొనేషన్ చేయడం జరిగింది. అనంతరం తాను మాట్లాడుతూ నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిమ ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ బోయినపల్లి హరిణి విద్యార్థినుల సౌకర్యార్థం ఉచిత శానిటరీ ప్యాడ్ డిస్పోజల్ మెషిన్‌ను డొనేట్ చేశారు.బాలికల ఆరోగ్యం, పరిశుభ్రత,ఆత్మవిశ్వాసం పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తు న్నామని తెలిపారు.నెలసరి సహజ ప్రక్రియ అని, దీనిపై భయపడాల్సిన అవసరం లేదని,ధైర్యంగా మాట్లాడాలని సూచించారు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. డాక్టర్ మనస్విని నెలసరి సమయంలో పాటించాల్సిన పరిశుభ్రత, ఆరోగ్య జాగ్రత్తలు, పోషకాహారం ప్రాముఖ్యతపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమ్మరి వాడి సిహెచ్ లక్ష్మణ చారి సతీష్ కోతి రాంపూర్ ఉపాధ్యాయులు విద్యార్థినులు,ప్రతిమ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

JANAMSAKSHI DAILY
జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
12 మార్చి 2026



# జాతీయ స్థాయి షూటింగ్ పోటీల్లో తెలంగాణ కానిస్టేబుల్‌కు పతకం

## అభినందించిన డీజీపీ బి.శివధర్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 11 (జనంసాక్షి) :** జాతీయ స్థాయి షూటింగ్ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ కు చెందిన కానిస్టేబుల్ ఎ.రాజ్‌కుమార్ (పిసి–3111)ప్రతిభ కనబరిచి ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 24 నుండి మార్చి 1 వరకు జరిగిన '19వ ఆల్ ఇండియా పోలీస్ షూటింగ్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ (2025–26)'లో ఆయన ఈ ఘనత సాధించారు. కొండాపూర్‌లోని 8వ బెటాలియన్‌లో విధులు నిర్వహిస్తూ, ప్రస్తుతం స్పోర్ట్స్ ఐజీ కార్యాలయానికి అటాచ్‌మెంట్‌లో ఉండి శిక్షణ పొందుతున్న రాజ్‌కుమార్, 300 మీటర్ల రైఫిల్ ప్రోన్ వ్యక్తిగత విభాగంలో రజత పతకాన్ని, 300 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్ విభాగంలో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో డిజిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర డిజిపి బి. శివధర్ రెడ్డి ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమం లో ఐజిపి (స్పోర్ట్స్) డాక్టర్ గజరావు భూపాల్, షూటింగ్ కోచ్ పి.శ్రీరామ మూర్తి, స్పోర్ట్స్ ఆఫీసర్ డా. ఆర్.వి. రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఫిరాయింపులపై స్పీకర్ నిర్ణయం దారుణం

- లోక్‌సభలో లేవనెత్తుతాం : సురేశ్ రెడ్డి



**న్యూఢిల్లీ, మార్చి11 (జనంసాక్షి) :** తెలంగాణలో పార్టీ ఫిరాయింపులపై పార్లమెంట్‌లో లేవనెత్తుతామని ఎంపీ కేఆర్ సురేష్ రెడ్డి వెల్లడించారు. పార్టీ ఫిరాయింపుల కేసులో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరికి స్పీకర్ క్లిన్ చిట్ ఇవ్వడం ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని అపహాస్యం చేసినట్టేనని పేర్కొన్నారు. రాజ్యాంగంలో మార్పులు కావాలని కాంగ్రెస్ కేంద్ర నాయకులు, రాహుల్ గాంధీ మాట్లాడుతున్నా, తెలంగాణలో దీనికి పూర్తి వ్యతిరేకంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఒక పార్టీ నుంచి గెలిచి, మళ్లీ ఇంకో పార్టీ నుంచి పోటీ చేసిన విషయం స్పష్టంగా రుజువులున్నా కూడా స్పీకర్ ఇచ్చిన తీర్పు నవ్వుల పాలవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తీర్పులు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని సూచించారు. కేసీఆర్ తమకు ఇచ్చిన ఆదేశాలన్నింటినీ పార్లమెంట్‌లో ప్రస్తావిస్తున్నామని, పార్టీ ఫిరాయింపులపై కూడా పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. స్పీకర్ తీర్పుపై అన్ని అవకాశాలను ఉపయోగించి, జ్యుడిషియల్ రివ్యూకు వెళ్తామని స్పష్టం చేశారు.




# హాస్టళ్లపై గ్యాస్ సరఫరా ఎఫెక్ట్

- తగ్గిన ఫుడ్ ఐటమ్స్ సరఫరా

**హైదరాబాద్, మార్చి11 (జనంసాక్షి) :** మిడిల్ ఈస్ట్‌లో యుద్ధ ప్రభావం హైదరాబాద్‌లోని హాస్టల్స్‌పై పడింది. ఇరాన్– ఇజ్రాయెల్ ఉద్రిక్తతల మధ్య గ్యాస్ సంక్షోభం వాటిల్లిన విషయం తెలిసిందే. దీంతో ప్రస్తుత హాస్టల్స్‌కు గ్యాస్ సరఫరా తగ్గింది. ఐటీ కారిడార్‌లో గ్యాస్ సరఫరా తగ్గడంతో ఫుడ్ ఐటమ్స్ తగ్గించారు. కమర్షియల్ గ్యాస్ సరఫరా నిలవడంతో హాస్టల్ యాజమాన్యాలు ఆందోళనలో ఉన్నాయి.. ఈ అంశంపై హాస్టల్ అసోసియేషన్ ప్రతినిధులు స్పందించారు. కమర్షియల్ గ్యాస్ సరఫరా నిలిచిందని.. కావల్సినంత గ్యాస్ సరఫరా లేదన్నారు.. ప్రస్తుతం నగరంలో పదకొండు వేల హాస్టల్స్ ఉన్నాయని.. లక్షల మంది హాస్టల్స్‌లో ఉన్నారన్నారు.. ఎడ్యుకేషన్.. హాస్పిటల్‌కు సంబంధించిన హాస్టల్స్‌కు గ్యాస్ సరఫరా చేస్తున్నారని చెప్పారు.. 'కమర్షియల్ గ్యాస్ ఇవ్వకుంటే.. డొమెస్టిక్ గ్యాస్ రోజుకి ఒకటైన ఇవ్వాలని కోరారు.. అధికారులతో మాట్లాడాం.. రెస్పాన్స్ లేదు.. గ్యాస్ ఎక్కువగా కన్సంప్షన్ అయ్యే ఫుడ్ ఐటమ్స్ తగ్గిస్తున్నాం.. చపాతి దోశ వంటి ఐటమ్స్ తగ్గిస్తామని చెప్పాం.. హాస్టల్స్ మూసేసే పరిస్థితి రాదని అనుకుంటున్నాం..' అని హాస్టల్ యాజమాన్యాలు వెల్లడించాయి.

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం

- ఇద్దరు పంచాయతీ కార్యదర్శుల సస్పెన్షన్

**రంగారెడ్డి, మార్చి11 (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' అమలులో అలసత్వం వహించిన అధికారులపై జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టింది. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘనను తీవ్రంగా పరిగణించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, సంబంధిత సిబ్బందిపై వేటు వేశారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతం చేయడంలో విఫలమైన ఇద్దరు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఫరూక్ నగర్ మండల పరిధిలోని బూర్గుల గ్రామ పంచాయ తీ కార్యదర్శి ఎం. సరోజపై ఈ చర్యలు తీసుకున్నారు. పై అధికారుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండానే విధులకు గైర్హాజరు కావడం, కార్యాలయ రికార్డుల నిర్వహణలో అస్తవ్యస్తంగా వ్యవహరించడం ఆమె సస్పెన్షన్‌కు ప్రధాన కారణాలుగా నిలిచాయి. ఇదే మండలంలోని కాశిరెడ్డి గూడ పంచాయతీ కార్యదర్శి కె. వాసవాచారి కూడా విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించారు. ప్రజా పాలన లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమవ్వడం, రోజువారీ కార్యక్రమాలను నిర్లక్ష్యం చేయడంతో ఆయనపై కూడా వేటు పడింది. ఈ నెల 9వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి (డిపివో) సురేష్ మోహన్ ఫరూక్ నగర్ మండలంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామాల్లో పనుల తీరును పరిశీలించిన ఆయన పలు లోపాలను గుర్తించి కలెక్టర్‌కు నివేదిక సమర్పిం చారు. ఈ నివేదిక ఆధారంగానే క్రమశిక్షణా చర్యలు అమలయ్యాయి. కేవలం కార్యదర్శులనే కాకుండా.. పర్యవేక్షణలో విఫలమైన ఉన్నతాధికారులను కూడా కలెక్టర్ వదలలేదు. మండలంలోని కార్యదర్శులకు సరైన దిశానిర్దేశం చేయడంలో విఫలమైన ఫరూక్ నగర్ మండల పంచాయతీ అధికారి (ఎంపీవో) ఎం. జయంత్ రెడ్డికి ఛార్జ్ మెమో జారీ చేశారు. కందుకూరు మండలంలోని కందుకూరు, ముచ్చర్ల, కొత్తగూడ గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా ఉన్నట్లు గుర్తించారు. ముఖ్యంగా తడి చెత్త, పొడి చెత్త సేకరణలో నిర్లక్ష్యం వహించినందుకు గాను కార్యదర్శులు ఇంద్రసేన రెడ్డి, శ్రీహరి, నరేందర్ గౌడ్లకు డీపీఓ షోకాజ్ నోటీసులు అందజేశారు.

# కేంద్ర మాజీ మంత్రి కావూరి మృతి

- అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణం
- కావూరి మృతిపై చంద్రబాబు తదితరుల సంతాపం



**హైదరాబాద్, మార్చి11 (జనంసాక్షి) :** తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో సుదీర్ఘ కాలం పాటు తనదైన ముద్ర వేసిన సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు (82) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. కావూరి సాంబశివరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అత్యంత ప్రభావవంతమైన నేతల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. ఎంపిగా, కేంద్రమంత్రిగా పనిచేశారు. మన్మోహన్ కేబినేట్‌లో మంత్రిగా పనిచేశారు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కావూరి మరణం రాజకీయ రంగానికి తీరని లోటుగా పలువురు నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఏపీ మంత్రి నారా లోకేశ్, పలువురు నేతలు కావూరి సాంబశివరావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. కావూరి సాంబశివరావు మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి అత్యంత బాధాకరమని తెలిపారు. మచిలీపట్నం, ఏలూరు పార్ల మెంట్ నియోజకవర్గాల నుంచి ఐదుసార్లు ఎంపీగా గెలిచి, కేంద్రమంత్రిగా పని చేసిన కావూరి సాంబశివరావు మరణం తీరని లోటని పేర్కొన్నారు. రాజకీయ, వ్యాపార రంగంలో కావూరిది ప్రత్యేక ముద్ర అని కొనియాడారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నానని సీఎం చంద్రబాబు తెలిపారు. కావూరి సాంబశివరావు మృతి పట్ల కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. మాజీ కేంద్రమంత్రి, బీజేపీ నేత కావూరి సాంబశివరావు అనారోగ్యంతో కన్నుమూశారని తెలిసి విచారం వ్యక్తం చేస్తున్నానని అన్నారు. ఐదుసార్లు ఎంపీగా, కేంద్రమంత్రిగా వారు ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. రాజకీయంలో వారికున్న సుదీర్ఘ అనుభవంతో.. ప్రజాసమస్యలపై పార్లమెంటు లోపలా, బయటా తన గళాన్ని వినిపించారని ప్రశంసించారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. కావూరి సాంబశివరావు మృతిపట్ల మంత్రి నారా లోకేశ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కావూరి సాంబశివరావు మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఐదుసార్లు ఎంపీగా గెలిచి, కేంద్రమంత్రిగా పనిచేసి రాష్ట్ర ప్రగతి కోసం ఎనలేని కృషి చేశారని కొనియాడారు. తన నియోజకవర్గ అభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని ప్రశంసించారు. కావూరి సేవలు చిరస్మరణీయమని అన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని దేవుడిని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నానని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

కావూరి సాంబశివరావు మరణం పట్ల కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ప్రజాసేవ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ధీశాలి కావూరి అని కొనియాడారు. పార్లమెంటులో ప్రజా సమస్యలపై నిరంతరం గళం వినిపించిన గొప్ప నాయకుడు కావూరి అని ప్రశంసించారు. ఆయన మరణం తెలుగు రాష్ట్రాల రాజకీయాలకు, ముఖ్యంగా బీజేపీ కుటుంబానికి తీరని లోటని భూపతిరాజు శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. కావూరి సాంబశివరావు మృతికి మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి సంతాపం వ్యక్తం చేశారు. కావూరి మరణం అత్యంత బాధాకరమని అన్నారు. కావూరి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని పనబాక లక్ష్మి పేర్కొన్నారు. కావూరి సాంబశివరావు మృతి పట్ల మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటని అన్నారు. రాజకీయ, వ్యాపార రంగాల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకుడు కావూరి అని కొనియాడారు. మచిలీపట్నం, ఏలూరు నుంచి 5 సార్లు ఎంపీగా గెలిచిన నిబద్ధత గల నేతను కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని లగడపాటి రాజగోపాల్ తెలిపారు.

# త్వరలో జర్నలిస్టులకూ తీపికబురు

## ఇండ్ల స్థలాల కలను నెరవేరుస్తా

- టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ విజ్ఞప్తిపై మంత్రులు భట్టి, పొంగులేటి, తుమ్మల



**ఖమ్మం టౌన్(జనంసాక్షి) :** త్వరలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలపై తీపి కబురు ఇస్తామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమల నాగేశ్వరరావు అన్నారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాలపై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ విజ్ఞప్తి మేరకు మంత్రులు స్పందించారు. ఖమ్మం కలెక్టరేట్ లో బుధవారం వెలుగుమట్ల భూ నిర్వాసితులకు ఇండ్ల పట్టాల పంపిణీ అనంతరం టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు మంత్రులకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రులు 'నెక్ట్స్ మీకే ముఖ్యమంత్రి ఇప్పటికే చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు త్వరలో తీపి కబురు అందిస్తాం. కల నెరవేర్చుతాం..' అన్నారు.

**హామీ ఇచ్చారు... న్యాయం చేయండి: టీడబ్ల్యూజేఎఫ్**

జర్నలిస్టుల ఇండ్ల స్థలాల అంశం సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉందని, న్యాయపరమైన చిక్కులు లేకుండా రాష్ట్రవ్యాప్తంగా ఓ పాలసీ తీసుకు వస్తామని, జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య పరిష్కరిస్తామని ప్రజా ప్రభుత్వం హామీ ఇచ్చిందని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు గుర్తు చేశారు. అనేకమంది జర్నలిస్టులు పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన వారు కావడంతో వారి ఆర్థిక స్థితిగతులు ఏమాత్రం ఆశాజనకంగా లేవన్నారు. ఒక్కొక్కరూ పది, పదిహేను ఏళ్లుగా జర్నలిస్టులుగా పనిచేస్తున్నా ఇప్పటి వరకూ గజం జాగాకు కూడా నోచుకోలేదని, చాలా దుర్భరంగా జీవితాలను వెళ్లదీస్తున్నారని తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు సైతం స్థలాలు ఇవ్వాలని, అలాగే అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద గృహనిర్మాణ లబ్ధి చేకూర్చాలని వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రం సమర్పించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, నాయకులు కూరాకుల గోపీ, ఆవుల శ్రీనివాస్, మానుకొండ రవికిరణ్, మధుశ్రీ, రాంపుడి నాగేశ్వరరావు, జానీపాష, యాకేష్, తురగ రాజేంద్రమూర్తి, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, పత్తి శ్రీనివాస్, గణేష్, అర్షద్, శరత్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# విరిగిన విమాన ల్యాండింగ్ గేర్

- రన్‌వేపై థాయి విమానానికి తప్పిన ముప్పు

**హైదరాబాద్, మార్చి11 (జనంసాక్షి) :** సాంకేతిక సమస్య, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా తరచూ విమాన ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల మహారాష్ట్రలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ తో సహా ఐదుగురు మృతి చెందిన సంగతి తెలిసిందే. ఇది ఇలా ఉంటే.. తాజాగా హైదరాబాద్ నుంచి బయలుదేరిన విమానంకి పెను ప్రమాదం తప్పింది. హైదరాబాద్ నుంచి థాయిలాండ్ బయల్దేరిన ఎయిరిండియా విమానానికి (బోయింగ్ 737) ప్రమాదం తప్పింది. బుధవారం ఫుకెట్ ఎయిర్ ఫోర్టులో ల్యాండ్ అయిన వెంటనే నోస్ వీల్ (ఫ్రంట్ ల్యాండింగ్ గేర్) ఊడిపోయింది. దీంతో విమానం రన్ వే నుంచి పక్కకు జారింది. వెనుక టైర్ కూడా పేలిపోయింది. ఈ ఘటన జరిగిన సమయంలో విమానం తక్కువ వేగంతో ఉండటంతో భారీ ప్రమాదం తప్పింది. ఈ విమానంలో ఉన్న 133 మంది ప్రయాణికులు క్షేమంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

# ఎంజీయూలో బీటెక్ విద్యార్థుల ఆందోళన

**రామగిరి, మార్చి 11 (జనంసాక్షి) :** నల్లగొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో బీటెక్ విద్యార్థులు బుధవారం ఆందోళనకు దిగారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కంటే అధిక మొత్తాన్ని వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ విద్యార్థులు రిజిస్ట్రార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఫీజులు అదనంగా రూ.5 వేలు ఎందుకు తీసుకుంటున్నారో స్పష్టమైన సమాధానం ఇవ్వాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. అయితే ఈ విషయంపై అధికారులను ప్రశ్నించగా సరైన సమాధానం ఇవ్వకుండా పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కవిత వెంట తనయుడు ఆదిత్య







**హైదరాబాద్ (జనంసాక్షి) :** వెలుగుమట్ల బాధితులకు ఇండ్ల స్థలాల కోసం నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తనయుడు ఆదిత్య ఆమె వెంటే ఉంటున్నాడు. బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో కవితతోపాటు ఆమె మూడో రోజు దీక్షలో మద్దతుగా ఆదిత్య కూర్చున్నారు. అమెరికాలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకొని తిరిగి వచ్చిన తర్వాత నుంచి తల్లి కవిత వెన్నంటే ఉంటున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం కవిత గారు చేపట్టిన నిరాహార దీక్ష, బీసీ బిల్లుల ఆమోదం కోసం చేపట్టిన బంద్‌లోనూ తల్లి వెంట ఆదిత్య పాల్గొన్నారు. జాగృతి జనంబాట కార్యక్రమంలో నుయాక్టివ్‌గా పాల్గొన్నారు. దీంతో త్వరలో ఆయన రాజకీయ అరంగ్రేటం ఉంటుందని కార్యకర్తలు భావిస్తున్నారు.

# ఆస్కార్ వేడుకకు రంగం సిద్ధం

- 15న సాయంత్రం ప్రత్యక్ష ప్రసారం




**లాస్ ఏంజిల్స్, మార్చి11 (జనంసాక్షి) :** ప్రపంచ సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే అతి పెద్ద వేడుక 'ఆస్కార్స్ 2026' 98వ అకాడమీ అవార్డ్స్ కు సర్వం సిద్ధమైంది. 2025లో విడుదలైన ఉత్తమ చిత్రాలు, నటీనటులు, సాంకేతిక నిపుణులకు పురస్కారాలు అందించేందుకు లాస్ ఏంజెల్స్ లోని డాల్బీ థియేటర్ సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. అగ్రశ్రేణి హాలీవుడ్ తారలు, ప్రతిభావంతులైన దర్శకులు, నిర్మాతలు ఒకే వేదికపై సందడి చేయనున్నారు. ఈ ఏడాది ఆస్కార్ వేదికపై భారతీయ నటి ప్రియాంక చోప్రా కూడా ప్రెజెంటర్‌గా వ్యవహరించనున్నారు. రాబర్ట్ డౌనీ జూనియర్, అన్నే హాత్‌వే, గ్వినేత్ పాల్ట్రో, పాల్ మెస్కల్ వంటి ప్రముఖ స్టార్స్‌తో కలసి ఆమె వేదికపై అవార్డులను ప్రదానం చేయనున్నారు. 98వ అకాడమీ అవార్డ్స్ ఈనెల 15న ఆదివారం అమెరికా కాలమానం ప్రకారం సాయంత్రం 7 గంటలకు లాస్ ఏంజెల్స్‌లోని ప్రఖ్యాత డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా జరగనున్నాయి. కాల వ్యత్యాసం కారణంగా భారతదేశంలో ఈ వేడుకలను మార్చి 16 సోమవారం వేకువ ఝామున 4:30 గంటల నుంచి వీక్షించవచ్చు. తారల తళుకులతో రెడ్ కార్పెట్ ఈవెంట్ ప్రారంభమవుతుంది. ఆ తర్వాత అవార్డుల ప్రదానోత్సవం మొదలవుతుంది. ప్రముఖ హాస్యనటుడు, టెలివిజన్ వ్యాఖ్యాత కోనన్ ఓబ్రియన్ వరుసగా రెండో ఏడాది కూడా ఈ వేడుకలకు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. భారతీయ ప్రేక్షకులు ఆస్కార్స్ వేడుకలను డిజిటల్, టెలివిజన్ ప్లాట్‌ఫామ్‌లలో వీక్షించవచ్చు. స్టార్ మూవీస్‌లో ఉదయం 4:30 గంటల నుంచి ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. ఉదయం చూడలేని వారి కోసం అదే రోజు రాత్రి ఈ వేడుకను పునః ప్రసారం చేయనున్నారు. అలాగే జియో హాట్‌స్టార్ యాప్‌లోనూ ప్రత్యక్ష ప్రసారం అవుతుంది.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at Flat No. 301, 8-2-273, 276 & 277, 3rd Floor,Pavani Estate, Indradhanush Complex,Road No. 2, Banjara Hills,Hyderabad – 500034, Telangana, Editor : M.M.RAHMAN RNI No. APTEL/2013/50370